Regd. No. H. 18

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 18-9-70

షా ఫీ స్టోర్సు

బోణీ: 748.

నెల్లూరు.

బ్రాంచి: పార్కుకోర్టు - గూడూరు

మా ఖాతాదారులు గమనింది బృందావనములో యున్న అంగడియున్ను, బ్రుందకోర్టులోయున్న అంగడి వద్దకు వచ్చి మమ్మలను గమనింది మాకు తగిన ప్రోత్సాహమునిస్తారని మేము మిమ్మలను కోరుతున్నాము.

జనోద్ధరణ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 37

అప్సర

స్వీట్ సెంటర్

పెద్దబజారు - నెల్లూరు

ప్రొప్రయిటరు:

Md. దస్తగిరిసాహెబ్ & సన్సు.

సమష్టి రాష్ట్రం ప్రయోజనమంటే ఏమిటి?

(మా హైదరాబాదు విలేఖరి)

విద్యార్థుల్లో యువకుల్లో అశాంతి పేర్కొనితే, ఎలా తట్టుకోవాలో మన ప్రభుత్వానికి అధికారులకు బొత్తిగా తెలియదంటే అతిశయోక్తికాదు. అసంతృప్తి బాగా పెరిగిపోయి అల్లరి ఆలజడి జరిగినప్పుడు మేల్కొనడం, అప్పటికప్పుడు విద్యార్థి నాయకులను సంతృప్తి పరచేటందుకు వీలో చర్యలు తీసుకొనడం - పరిపాటిపోయింది.

తెలంగాణాలో యస్. యస్. సి. పరీక్ష ఫలితాలువచ్చి రెండు వారాలైంది. ఈ ఫలితాలు పరీక్షల్లో కూర్చున్న విద్యార్థులకే కాక వారి తలిదండ్రులకుకూడా తీరని ఆశాభంగాన్ని కలిగించాయి. ఈ విషయమై అందోళన ఇంకా ప్రారంభంకాలేదు. ఇంకా విజ్ఞాపనలు పత్రికా ప్రకటనల దశలోనే వుంది. తగు చర్యలు తీసుకొనకపోతే విస్తృతాన్నైనా అందోళన జరగడం సంభవమే.

ఇందుకు కారణం లేకపోలేదు. క్రితం సారి జరిగిన పరీక్షలో 64 శాతం ఉత్తీర్ణులయారు. ఈసారి 17 శాతం మాత్రమే పాసయారని అధికారపూర్వకంగా తెలియ జేశారు. క్రితం పరీక్షకు ముందు తెలంగాణా అంతా అశాంతికి నిలయమై స్కూళ్లన్నీ మూతబడ్డాయి. అందుకే వీలో అరుమాసాలు తరగతులు నిర్వహించి పరీక్షలు జరిపించారు. బోధన సక్రమంగా జరగలేదనేమో ఉదారంగా మార్కులువేసి అత్యధిక సంఖ్యాకులు ఉత్తీర్ణులయారని వ్యాకరించారని సరిపెట్టుకున్నా, ఈసారి మరీ 17 శాతం మాత్రమే ప్యాసు కావడం అందరికి ఆశ్చర్యాన్నికలిగించింది. కోసం మరో వుద్యమం లాంటివి జరగడం ఇందుకు అధికార పూర్వకంగా తెలియ జేయకున్న దేమిటంటే, పరీక్షలకు ముందు ప్రశ్నాపత్రాలు బాలాబయటపడిపోయాయి. చివరినినయాన ప్రశ్నాపత్రాలను మార్చు చేయడమే కాకుండా, సమాధానపత్రాలను కట్టుదిట్టంగా దిద్దడం జరిగిందంటున్నారు. ఐనా 17 శాతం మాత్రమే పాసుకావడం, తప్పిన విద్యార్థులో సాధారణంగా బాగా చదివే విద్యార్థులు చలువురు వుండడం నిరాశకు కారణమైంది. జాగ్రత్తగా చూచినంత మాత్రాన ఇంతమంది తప్పేట్టయితే, ఇంతకాలం పరీక్ష పేపర్లు దిద్దేవారిలోను లేక మన విద్యావిధానంలోను తీవ్రమైన లోపం ఏదైనా వుందనుకోవాలి.

ఏమైనా ఇంతమంది తప్పడం తీవ్ర సంభవమని ఇప్పటి వాతావరణంబట్టి తెలుస్తున్నది.

* * *

- తెలంగాణా ఎస్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు-అందరి ఆందోళన
- వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆంధ్ర విద్యార్థులపై దౌర్జన్యం
- ఉస్మానియాలో కట్టుదిట్టాలు-సామరస్యానికి శూన్యప్రయత్నాలు

వ్యవసాయ విశ్వవిద్యాలయానికిచెందిన కళాశాల విద్యార్థులు- ఆంధ్ర, తెలంగాణా ఇరువురిలోకూడా అసంతృప్తి పేర్కొంది. తిరుపతి కళాశాలలో విద్యాభ్యాసంచేస్తున్న ఒక తెలంగాణా విద్యార్థిని సోదరాంధ్ర విద్యార్థులు అవమానంచేశారని, నానావిధాలుగా బాధించారని, అతను హైదరాబాదు పారిపోయి రావలసివచ్చిందని ఇక్కడికి వార్తవచ్చింది. దానితో ఇక్కడికి ఆరుమైళ్ళ దూరంలోనున్న కర్షక విశ్వవిద్యాలయపు రాజేంద్రనగర్ హాస్టల్లో అలజడి బయలు దేరింది- ఈ హాస్టళ్లలో అంధ్ర ప్రాంతానికి చెందిన 70 మంది విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు చేస్తున్నవారున్నారు. వారిపైన స్థానిక విద్యార్థులు పది వారి దుస్తులు, పుస్తకాలు మొదలైన వస్తువులను దగ్ధంచేయడమేకాక, అందులో ఒకవిద్యార్థి కష్టపడి తయారుచేసుకున్న థీసిసునుకూడా నాశనంచేశారట. వీరంతా తమ స్వస్థలాలకు వెళ్ళిపోయారు. పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు ఒక్క రాజేంద్రనగర్ లోనే వున్నాయి. వాటిని అంధ్ర ప్రాంతంలో కూడా ప్రవేశపెట్టాలని, అప్పుడే తాము తిరిగి విద్యాభ్యాసం చేస్తామని వీరు పట్టు పడుతున్నారు. వీరికి మద్దతుగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిన్నో ప్రారంభించారు.

ఉస్మానియా కళాశాలల్లో మళ్ళీ అల్లరి జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనడం ముదావహం. కాని వ్యవసాయ విశ్వవిద్యాలయం హాస్టల్లో, కళాశాలల్లో సామరస్యంకోసం మాత్రం ప్రయత్నం జరగడంలేదు. వార్తలను బైటికి పొక్కకుండామాస్తే, అలజడి వ్యాపించకుండా వుంటుందనే తప్పుడు నమ్మకంతో ప్రభుత్వం అసలువివరాలను బైటికిరానీయలేదు. అందువల్ల రకరకాల పుకార్లు దిలువులు పలువలతో వ్యాప్తిబెంది ఇంకా దుష్పరిణామాలకు దోహదం జరుగుతుంది.

ఇప్పటికైనా విద్యార్థులు, వారే ప్రాంతం వారైనా దేశం ఏ భాగంలోనైనా ప్రశాంతమైన వాతావరణంలో తమ అధ్యయనాన్ని కొనసాగించుకునే అవకాశం ఉండేట్టుగా పెద్దలంతా కృషిచేయడం అవసరం.

అసలు విషయాలను ప్రభుత్వం దర్యాప్తుచేసి బయటపెట్టాలి. నేరంచేసిన వారిని శిక్షించాలి. అలా జరగకపోతే, ప్రాంతీయ వేదాలు ఇంకా హెచ్చుతాయే కాని తగ్గవు. పత్రికల్లో వార్తలు రానంత మాత్రాన అలజడి జరగక ప్రశాంతత నెలకొంటుందనుకోవడం పొరపాటు.

మనరాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు కూడా గూళ్లు కట్టుకొని వేర్వేరుగా వున్నాయి. అంధ్రప్రాంత విద్యార్థికి ఉస్మానియాలో, తెలంగాణా విద్యార్థికి అంధ్ర శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం దొరకడం చాలా కష్టం. ఒకొకప్పుడు అసంభవంకూడా. యువకుల్లో నమరన భావాన్ని పరస్పర సహజీవనాన్ని కలిగించడం ఇందువల్ల అసంభవమైపోతున్నది. విద్యార్థులు, అధ్యాపకులు ఒకప్రాంతం వారు మరో ప్రాంతంలోకి విద్యాభ్యాసం కోసం ఉద్యోగంకోసం స్వేచ్ఛగా రాకపోకలు చేయగలిగినప్పుడే సమష్టిరాష్ట్ర ప్రయోజనముంటుంది.

——



శ్రీ లేది గవర్నరు డాక్టరు పెదవాడ గోపాలరెడ్డికి నెల్లూరు స్టేషన్లో స్వాగతం.
ఎడమనుండి: మంత్రి అనం సంజీవరెడ్డి, గోపాలరెడ్డి, ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డి, ఎం. ఎల్. ఎ. వేమారెడ్డి రామచంద్రారెడ్డి.



మి. మ. అపాయ్యర్ సెకండరీ స్కూళ్లలో అత్యధిక మార్కులతో (800లకు 647) పాసైన గూడూరు విద్యార్థి ఎం. శ్రీధరరెడ్డికి పతకాన్ని బహూకరిస్తున్న డాక్టరు గోపాలరెడ్డి.

JAYALAKSHMI AUTOMOBILES

Dandayudhapuram — Nellore.

Proprietor: RAMU

Proudly announces to its Customers and other Car owners of Nellore that a

NEW SERVICING STATION

(Within its own Premises)

has been opened on 18-9-70 which will be always at their Service and request their continued patronage.

SELL or BUY

Immovable properties like buildings, landed house sites etc., Sell or Buy agents. Movable properties like Buses, Lorrys, Cars, Tractors, Cycles etc., Sell or Buy.

Recognised Agent:

A. MadhusudanaReddy

Banker & Financier,
W. 16. Door No 559,
Nagulamitta Road,
NELLORE-1. (A P.)

Telephone: 330.

ప్రగతి బుక్ సెంటర్

'పూర్ణా బ్యాంకిం' ఎదురువీధిలో
14/402 బ్రాంకురోడ్డు - నెల్లూరు.

మీకు కావలసిన ఇంగ్లీషు, తెలుగు, నవలలు, ఆర్థిక, సాంఘిక రాజకీయ, అభ్యుదయ సాహిత్య గ్రంథములు, పిల్లలకు రంగు రంగు బొమ్మలతోకూడిన పుస్తకములు మావద్ద దొరకును.

నంద్యాల ప్రి.డి.ము. కోర్టులో

O. S. 17/69 E P. 20/70

తియ్యగూర రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి పాళెం —వాది

గుడిబండి కస్తూరమ్మ, గోవిందురెడ్డి, వుదయలహ్మి —ప్రతివాదులు

ప్రతివాదులు స్వాధీనంలోని లేటు నారాయణరెడ్డిశాలాకు వూడుమాల్వారు పొలంలోని సర్వే 401 ప్లైకి యు 2-15 నేరేళ్ల గడ్డి అనుభవానిని ప్లైకోర్టువారివల్ల ప్లైకోర్టు ఎదుట 21-10-70 తేది వుదయం 11 గంటలనుంది యాలం చేయబడును. సవాలు దార్లు హాజరయి సవాలు చేయవచ్చును. వివరములు ముందుగా చాది అడ్వకేటు గారివద్ద తెలుసుకొనవచ్చును.

—ఇస్కపల్లె గురుమూర్తయ్య, అడ్వకేటు.

Iu the Court of the District Munsiff CUDDAPAH

E. P. 204/70 O. S. 138/63

ముమ్మడి సుబ్బారెడ్డి —పిటిషనరు (డి. హెచ్.)

గాజులపల్లి దిన్నరామయ్య రెస్పాండెంటు (జె. డి.)

వేలం ప్రకటన

పై నెంబరులోని ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారి యెదుట 16-11-70 తేదిన పబ్లిక్కు వేలం వేయబడును. సవాలుదార్లు వచ్చి సవాలు చేయవచ్చునని యిందుమూలమున తెలియ వేయడమైనది.

షెడ్యూలు

కడప తాలూకా వుప్పరపల్లె పొలంలో

1. డి.నెం. సి 338/1 Wet యు 1-40 out of యు 2-59 ట్లు కు హద్దులు:

తూర్పు: యెర్రసాని దిన్న మునెప్ప రెడ్డి భూమి. పడమర: కె. సి. కెనాలు. దక్షిణం: యెర్రసాని రామారెడ్డి భూమి. ఉత్తరం: వుండేల బయారెడ్డి భూమి.

2. డి. నెం. సి 338/2 యు 1-34 ట్లు out of యు 2-68 ట్లు కు హద్దులు:

తూర్పు: పుప్పగిరి రోడ్డు. పడమర: యెర్రసాని పెద్దనరసారెడ్డి భూమి. దక్షిణం: రస్తావంక. ఉత్తరం: గాజులపల్లె అబ్బాయిగారి సుబ్బయ్యభూమి.

—ఏ. నరసింహారావు, పిటిషనర్ల అడ్వకేటు.

ఉదయభారతి

శ్రీ సాధారణ భాద్రపద బహుళ తదియ 18-9-70

ఆందోళనలో ముందు!

అందులది కేవలం ఆందోళన, అలజడి అధ్యాయమే; కార్యశూరత్వం శూన్యం అని మనమే వాపక్కోక తప్పదు. లేకుంటే, ఐదవ ఉక్కుఫ్యాక్టరీ విశాఖపట్నంలో పెట్టాలని ఆందోళన చేసింది, ప్రాయోపవేశాలు అరిపింది, రైళ్ళను ధ్వంసం చేసింది, ప్రాణాలను బలియిచ్చింది మనం. ఎట్లనో, ఎంతకాలానికో ఐదవ ఫ్యాక్టరీ పూర్తిగా కాకపోయినా, మూడు ముక్కలైన ఐదవ ఫ్యాక్టరీ విశాఖపట్నంలో నెలకొల్పుతామనే హామీవచ్చింది. ఆ ప్రకటనతో వుద్విగ్నభరితులై మనం వొట్టమరచిపోగా, మనతోబాటే హామీ పొందిన సేలం ఉక్కు ఫ్యాక్టరీ 16 తేది ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చేత శంకుస్థాపనకూడా జరిపించుకున్నది. అందుకే ఆంధ్రులు ఆందోళనలో ముందేకాని, అనుభవంలో ఆఖరువారని చెప్పవలసివస్తున్నది.

ప్రభుత్వ పారపాటుకు ప్రజల్నందర్నీ దూషించడం కావ్యం కాదు. సేలం వుక్కుఫ్యాక్టరీకి అప్పుడే శంకుస్థాపన జరిగిపోయిందంటే, ఫ్యాక్టరీ ప్రాథమిక కార్యకలాపాలన్నిటిని తమిళనాడు ప్రభుత్వం కేంద్రప్రభుత్వ హామీకిముందే పూర్తిచేసి వుంచినందువల్ల అది సాధ్యమైంది. ఆంధ్రప్రభుత్వం ఢిల్లీ ప్రకటనకోసం నోరు తెరచుకొని చూస్తూ వూరుకుండి పోయింది కాబట్టి, ఫ్యాక్టరీ స్థల నిర్ణయమే జరగలేదు. వాళ్లకు, మనకు వుండే తేడా అది. ఇప్పుడేకాదు, ఈ విషయంలోనేకాదు; ఎప్పుడూ ఏ విషయంలోనైనా ఇంతే.

మొదటినుంది మద్యాసు ప్రభుత్వానికి ఒక మంచిపేరుంది. పరిశ్రమలకు సంబంధించికాని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించికాని పథకాలు,సౌకర్యాలు అన్ని తయారుగా పెట్టుకొని; ఢిల్లీలో గుట్టు చప్పుడుగా ప్రయత్నంచేసి; వీలవ్వడంక్రింద నైనా ఇతరరాష్ట్రాల్లో ఖర్చుకాకుండ మిగిలివున్న మొత్తాలను దివరిక్షణంలో తీసుకొని ఖర్చుపెట్టుకోగలుగుతుందని; ఈ ముందుచూపు, ముందు ప్రయత్నం వల్లనే అన్నిరంగాలలో మద్యాసు అంత అభివృద్ధి చెందగలిగిందని అంటారు. కేంద్రప్రభుత్వంమీద వత్తిడులుతెచ్చి నాయకులుండడం మద్యాసు సర్వతో ముఖాభివృద్ధికి ఒక కారణం కావచ్చు; కాని రాష్ట్రప్రభుత్వ నిర్మాణ కార్య కుశలతకూడా ఒక ప్రధాన కారణమని చెప్పకతప్పదు.

ఉక్కుఫ్యాక్టరీ విషయమే తీసుకోండి. ఐదవ ఉక్కుఫ్యాక్టరీ విషయం అమితమితి తేలకపోయేసరికి, కేంద్రంతో నిమిత్తం లేకుండానే, తామే స్వశక్తితో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించుకోగలమనే ఆత్మవిశ్వాసంతో మద్రాసు ప్రభుత్వం పూనుకున్నది. పథకం సిద్ధం చేసికొన్నది; స్థలం గిలం నిర్ణయించుకున్నది; ఇతర దేశాల సహాయానికి ప్రయత్నాలుకూడా జరిపింది. ఇంతలోనే కేంద్రప్రభుత్వ ప్రకటనవచ్చింది. ప్రాథమికమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా వుండినవి కాబట్టి, అందరికంటే ముందుగా శంకుస్థాపన జరువుకోగలిగారు. విశాఖపట్టణం, హోస్పేటలలో శంకుస్థాపనలు జరిగే సరికి, సేలం ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయ్యి, ఉత్పత్తి ప్రారంభమైనా ఆశ్చర్యంలేదు. విశాఖ ఫ్యాక్టరీకి సంబంధించి ఆంధ్రప్రభుత్వము, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కృషిచేయలేదని చెప్పలేము. కేంద్రంలో తనకున్న పలుకుబడిని అయన వుపయోగించాడు. లేకుంటే విశాఖకు అసలు ఉక్కుఫ్యాక్టరీ రాకుండానే పోయేదేమో! ఫ్యాక్టరీకోసం ఇంత కృషిచేసిన రాష్ట్రప్రభుత్వం, స్థలము వగైరా విషయాలలో పరిశీలనలు పూర్తిచేసి, నిర్మాణానికి సిద్ధమైవుంటే బాగుండేది. ఇప్పటైనా ఆలస్యం లేకుండా ఆ పనులన్నీ పూర్తయ్యి, శంకుస్థాపన పూర్తిచేయించుకో గలిగారనిపించుకోవడం మంచిది.

ఉక్కుఫ్యాక్టరీ విషయమేకాదు; ఇతర పరిశ్రమల విషయంలోకూడా రాష్ట్రం ఎంతో వెనుకబడివుంది. మద్రాసుతో పోలికకుకూడా మనం తగమేమోనని పిస్తుంది. అంధ్రప్రదేశ్‌లో వున్న పరిశ్రమలైనా హైదరాబాదు చుట్టూ వున్నాయికాని, రాష్ట్రవ్యాప్తంగా లేవు. రాష్ట్రంలోని అన్నిప్రాంతాలు సమానంగా అభివృద్ధిచెందాలంటే, పరిశ్రమలు వికేంద్రీకృతం కావడం అవసరం. ఇండస్ట్రియల్ ఎస్టేట్లని ప్రారంభించారుకాని అవి ఆశించినంతగా వికాసం చెందలేదు. ప్రయివేటు రంగంలోని పరిశ్రమలు చావలేక బ్రతికివున్నాయి. భూమిమీద వొత్తిడి తగ్గాలన్నా, నిరుద్యోగ సమస్య ప్రమాదకరం కాకుండా వుండాలన్నా పరిశ్రమల అభివృద్ధి అవసరం. అవి చిన్నవికాని, పెద్దవికాని; ప్రయివేటు రంగాలుకాని, ప్రభుత్వ రంగాలుకాని రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల స్థాపన అవసరం. పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తవుతూ, లక్షలాదిఎకరాలు సాగుకు వస్తూ, అహారధాన్యాలు మిగులు వీర్పడే పరిస్థితిలో, పరిశ్రమలవైపుకు దృష్టిని మరల్చడం రాష్ట్రాభున్నతికి అత్యంత అవసరం. ఆంధ్రప్రభుత్వం ఈ అవసరాన్ని ఎప్పుడో గుర్తించింది; అగుర్తింపు కార్యరూపంలో కనపడాలనే దే మా ఆకాంక్ష.

లబోదిబోలు

పదేళ్లయినా జి. ప. నుండి పి. ఎఫ్. రాలేదు!

గతవారం జి. వ. రిజైర్డ్ తెలుగు పండితుడు కేసరి సుందరరామశర్మ జిల్లా వారినుండి రావల్సిన ప్రావిడెంట్ ఫండ్ కోసం పద్ధ ఇర్కట్లు, కడకు చేతికొచ్చిన చెల్లని చెక్కువిషయమై గోడుగోడుమంటూ దిన్నించిన లబోదిబో దిన్నతర్వాత అంతరంగం హృదయవిదారకమైన కొన్ని 'గోళ్లను' విన్పించ సాహసం కల్గింది.

సుందరరామశర్మగారేంది, అష్టదశాల్ రెండు సంవత్సరాలివతల్నే రిజైరయ్యారు. దశాబ్దాలనాటి గాథలున్నాయి, బాధలున్నాయి. హెడ్మాస్టరు వై. కోదండరామయ్యగారు 1955 లో రిజైరయ్యారు. అప్పటికింకా ఈ ఘనతవహించి జి. వ. విర్పడలేదు; జి. బో. యే (అంటే, జిల్లాబోర్డన్న మాట).

—కారవ 7 వ పేజీలో

ఈవారం విశేషాలు

కేరళ నుదుటిబ్రాలు

కేరళ ఎన్నికలు నిన్న బాలామటుకు 'వ్యశాంతం'గానే ఐరిగిపోయాయి. ఫలితాలు యీ పత్రిక పాఠకుల చేతికందేలోగా దాదాపుగా తెల్సిపోతాయి. కేరళ నుదుటిబ్రాత ఎట్టుందోమరి? మళ్లీ రాష్ట్రపతిపాలనే గతవుతుందో, లేక, ఏదో అతుకులబొంత ప్రభుత్వం కొంతకాలం పొజైనా వూరేగుతుందో చూడాలి.

అ— సత్యం

రాష్ట్రపతి ఎన్నిక

సందర్భంగా శ్రీ నీలం సంజీవరెడ్డికి వ్యతిరేకంగా శ్రీ వి. వి. గిరి పక్షంగా పందిపెట్టబడిందనే కరపత్రం వల్ల ఎన్నిక ఫలితం తారుమారు అయినట్లు రుజువుకాలేదంటూ రిట్ పిటిషన్‌పై లోగడ సుప్రీంకోర్టు చేసిన నిర్ణయాలను వివరించే సమగ్రతీర్పు మొన్న వెలువడైంది. న్యాయమూర్తులు చెప్పిన తీర్పులో వొక గమనార్హమైన వాక్యముంది-. ఈ రిట్ పిటిషన్‌కు సంబంధించి పెక్కుమంది సాక్షులు 'పూర్తి నిజం చెప్పలేద'ని, ఈ సాక్షులు రాజకీయ ప్రయోజనాలకోసంగా సత్యాన్ని చాలామటుకు దాటవేయడం విచారకరమని తీర్పులో పేర్కొనడం జరిగింది. ఇక మనం మాత్రం వీమనగలం?

ప్రివీపర్సులు

మాజీ సంస్థానాధీశుల గుర్తింపును, ప్రివీపర్సుల చెల్లింపులను రద్దుచెస్తూ రాష్ట్రపతి జారీచేసిన వుత్తర్వు చెల్లనేరదని సవాలుచేస్తూ 8 మంది మాజీ మహారాజులు అనుకొన్నట్లే విడివిడిగా సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలుచేసుకున్నారు. పల్కీవాలా, సెతల్వాడ్, దవ్తారీ, ఎం. సి. దాగ్లా వంటి పెద్దపెద్ద వకీళ్ళు వాదిస్తున్నారు.

ఒరిస్సా వ్యవహారాలు

ఒరిస్సా ముఖ్యమంత్రి సింగ్‌దేవ్ పై ప్రవేశపెట్టబడిన అవిశ్వాసతీర్మానం అన్నిటిలాగే బిగిపోయింది. అయితే విశేష మేమిటయ్యా అంటే ఈ కలకలం సందర్భంగా అసెంబ్లీలో కొన్ని నర్దుబాట్లు- తారుమార్లు జరిగాయి. స్వతంత్ర- జనకాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపర్చేవారి సంఖ్య 71 కి పడిపోయింది- (అసెంబ్లీ సభ్యుల సంఖ్య 140) ఇంతకాలం ప్రధాన ప్రతిపక్షంగా వుంటూ వచ్చిన ఇందిరాకాంగ్రెస్ పక్షంలో పిక్కమ్మున 17 మంది బిజూ పట్నాయక్ కాంగ్రెస్ పక్షంలో చేరిపోయి అయినపక్షం బలం 22కు పెరిగి ప్రధాన ప్రతిపక్షమైంది. ఇందిరా కాంగ్రెస్ బలం 8 మందికి దిగజారింది. పి. ఎస్. పి. 21, కమ్యూనిస్టులు 8, ఇండిపెండెంట్ కాంగ్రెస్ 3, బిల్లర సభ్యులు 6.

బిజూపట్నాయక్ కొత్త పక్షంకూడా అవిశ్వాసాన్ని బలపర్చింది. సిండికేట్లు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటుచేసారు. మొత్తానికి ఒరిస్సా పరిస్థితికూడా కటకట మంటూనే వుంది.

—కారవ 7 వ పేజీలో



ఉమ్మడాకి

ఔరా! ఏమిటీచర్లు!— మూకపుమ్మడి జవాబు!

గతవారం పత్రికలో ఇదేశీర్షికలో ఇదే హెడ్డింగుక్రింద గూడూరు జి. వ. హైస్కూలు వుపాధ్యాయులనూ, జి. వ. హైస్కూలు వుపాధ్యాయులనూ- ఒక బాధిత టీచరు, వింజమూరు-అనేపేర వొక ప్రకటన వెలువడ్డది.

దాన్ని చూచిన వెంటనే మా వింజమూరు జి. వ. హైస్కూలు స్టాఫ్ సమావేశమై సదరు ప్రకటనను ఏకగ్రీవంగా ఖండించాము. మాతరపున అజ్ఞాతవ్యక్తులు అల్లాంటి ప్రకటనలు ఇవ్వడం అనుచితమని, మాకు తెల్సినంతవరకు వుపాధ్యాయుల సమస్యలనన్నింటిని జి. వ. అధీనవుద్యోగులు సానుభూతితో పరిశీలిస్తున్నారని మనవి చేసుకుంటున్నాము. ఇకపిదట అసందర్భమైన ఇట్లాంటి ప్రకటనలుచేసి మాకు కళంకం ఆపాదించకుందురని అజ్ఞాత పీరులకు మా మనవి.

—వింజమూరు జి. ప. హైస్కూల్ స్టాఫ్

(హెడ్‌మాస్టర్ ఆర్. సత్యనారాయణరావుగారితో కల్సి మొత్తం 14 మంది వింజమూరుహైస్కూలు టీచర్లు సంతకం చేసిన లేఖ ఇది. బాగుందిగదూ వరస- జి. వ. పరిపాలనవచ్చి వుపాధ్యాయులమూకవుమ్మడి 'విశ్వాసప్రకటన' వొకవైపు; మరొకవైపు 'లబోదిబో'లో రిజైర్డ్ టీచర్ల గోడు! ఇందులో ఏది నిజమో పాఠకులే ఎరుగుదురు. ఇదిగాకుండా ఈ సదరు హెడ్మాస్టరు శ్రీ ఆర్. సత్యనారాయణరావు జి. వ. సెకండరీ స్కూల్స్ టీచర్సు అసోసియేషన్ కార్యదర్శిగా పంపిన మరో ప్రకటన చూడండి. —సం.)

▲

ఇటీవలివారాల్లో మొదట గూడూరు, తర్వాత వింజమూరులనుండి బాధిత వుపాధ్యాయులనే పేర్లతో జిల్లాపరిషత్‌ను గూర్చిన ఆకాశరామన్న లేఖలు వెలువడ్డాయి. ఇట్లా అసుమానానికి అవకాశాలిచ్చే లేఖలు మన నైతికస్థాయిని గౌరవాన్ని కించపర్చగలవు.

జి. వ. లోనేగాక ఇతర అనేకసంస్థల్లో పనిచేసే టీచర్లకుసైతం మనవలెనే సమస్యలున్నాయి. ఆ సమస్యల్ను వ్రాతకల రెక్కించినంతమాత్రాన పరిష్కారం కావు. మన ఉన్నతాధికారుల దృష్టికి గైకొనిపోయి సత్వర పరిష్కారానికి తగురీతిన ప్రయత్నించుట వుచిత మైనసంప్రదాయము కాగలదు. అట్టి వద్ధతుల్లో నమ్మకము నన్నగిల్లి, వ్యతిరిక్తాభిప్రాయానికి మరలించుటకన్న గత్యంతరంలేదని కావించినపుడు తమ సమస్యల్ని పత్రికలకు పంపవచ్చినవారు తమపేరు, చిరునామాలను ప్రకటనలకు పంపుట రాచబాట యగును.

వింజమూరు. —ఆర్. సత్యనారాయణ

(పేర్లెందుకయ్యా, పేర్లంటారు?

—కారవ 7 వ పేజీలో

సర్వోదయ పథకాలు— కరియప్ప సూచనలు

కేరళ పరిస్థితులనుబట్టి దేశ భవిష్యత్తును వూహించి, ఇక్కండ వారియర్ ఒక సర్వోదయ ఎన్నికల పథకాన్ని సూచించిన వైనం చదువరులు తెలుసుకుంటారు. మహారాష్ట్ర సర్వోదయ కార్యకర్తలలో గ్రామసీమలందు ప్రముఖంగా సేవచేసి నర్గోల్కర్ దంపతులలో ఒకడైన వసంత్ నర్గోల్కర్ అటువంటి పథకాన్నే సూచిస్తున్నాడు.

రాజకీయాలకు దూరంగా వున్నందువల్ల ఎంత అపకారం దేశానికి జరుగుతున్నదో సర్వోదయ కార్యకర్తలు, నాయకులు గమనించడం ముదావహం. మన రాష్ట్రంలో గోరా, సాధు సుబ్రహ్మణ్యంగారలు సర్వోదయ రంగాన ఈ విషయమై కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నారు. అఖరుకు వినోబా, ఒకరు శాసనసభకు ఒకపార్టీ పద్ధతిని పోటీజేసి నెగ్గినారు. మరొకరు ఇతర అభ్యర్థులను ఒక కార్యక్రమ విధానంపై బలపరచినారు. ఇప్పటికైనా భారత సర్వోదయ ప్రపంచాన వీరిమాటకు ప్రాముఖ్యం రావడం సంతోషదాయకం.

ఇంతకూ నర్గోల్కర్ ఏమంటాడు?

వినండి: "గ్రామసభతో ఆరంభమై, పార్లమెంట్‌వరకు ఒక కొత్త ఆచారం అమలుకు వస్తుంది. అభిప్రాయ భేదాలను అధికంగా ప్రచారం చేయడంకంటే ఎక్కువగా అభిప్రాయాలు కలిసిన అంశాలను ప్రధానంగా చర్చిస్తారు. స్వేచ్ఛగల సమాజంలో, ప్రపంచదృష్టిపై భేదాలు- ఆదర్శాలలో భేదాలు - ప్రక్రియలలో మార్పులు- పథకాలలో, లక్ష్యాలలో, ముందు వెనకల ఆలోచనలలో భిన్నత్వాలు సహజంగా వస్తూవుంటవి. వాటికి స్వాగతం పలుకుదాం. ఇతే ఇప్పటి పార్టీ పద్ధతిలో- మెజారిటీ పాలనలో వాటికిచ్చే ప్రాముఖ్యం వుండరాదు. అధికార వికేంద్రీకరణం అత్యధికం కావలెను. అట్టడుగునవున్న గ్రామాల గ్రామసభలలో పల్లెప్రజలు విశేషంగా పాల్గొంటారు. పరిపాలనకు సంబంధించిన అంశాలనుగూర్చి వారు చర్చించి, కొన్నింటికి వారిలో కొందరు బాధ్యులవుతారు. వీటిలోనుంచి పరోక్షంగా (indirect) ఎన్నుకోబడేవారు పై స్థాయిలో సంస్థలను ఏర్పాటు చేస్తారు."

మరి, పార్టీలేమౌతవి?

నర్గోల్కర్: "పార్టీలను, పార్టీ అభ్యర్థులను ఎన్నికలు గుర్తించవు; ఓటర్ల కౌన్సిల్స్, గ్రామసభలు అభ్యర్థులను సెలెక్టు చేస్తవి. ఈ విధంగా ప్రత్యక్షమైన ప్రజాస్వామ్యం, (Direct democracy) ప్రజలచేత పాలన వస్తుందని ఆచార్య వినోబాభావే తెల్పినారు."

పార్టీ విధానమే విఫలమైనపుడు ఈ విధానం సఫలమవుతుందా? కాదని మా ఉద్దేశ్యం; కాని- ఇది కాలముఖ్యం- వివిధాభిప్రాయాన్నయినా సవ్యంగా నడవడలచిన కార్యకర్తల కూటమి ఒకటి విస్పష్టితే, అటువంటి కూటమి ఇక్కండ వారియర్, వసంత్ నర్గోల్కర్ వంటి వారు సూచించే పథకాన్ని ప్రేమిస్తే, ఈ విధానం సఫలమవుతుంది.

పార్టీ పద్ధతి ఎందుకు విఫలమైనది? పార్టీ పద్ధతిలోనే దోషం వున్నదిగనకనా? ఇతరదేశాల అనుభవం ఆ విధంగా లేదే? మనదేశంలో పార్టీలే ఒక స్వరూపానికి రాక, వచ్చినా అవి దిలువలు వలువలై, పరిస్థితి పాడైపోయింది.

అందువలననే, ఒక వికేంద్రీకరణ రాజకీయ వ్యవస్థని నిర్మించవలెనని కీ. శే. లోహియా వూహించినాడు. గాంధీజీ అధ్యాత్మిక చింతనలో అగ్రగణ్యుడు; ఐనా రాజకీయాలే తన జీవనంగా చేసుకున్నాడు. అంతకంటే militant గా అనగా మరింత తీక్షణంగా నడుస్తూ ప్రజలను ఉత్తేజపరచే పథ్యాన్ని సృష్టించవలెనని ఆయన సంకల్పించాడు. పార్టీ సభ్యత్వాలు, నియమాలు, కార్యక్రమాలు ఒకరొకరివి పరిశీలించాం రమ్మని అన్నిపార్టీలను ఆయన ఆహ్వానించాడు.

ఆయన ధోరణి ఎందుచేతనో అతి కటువనిపించి ఆయన హితబోధ ఎవరికీ చెవిసోకలేదు. ఆయన మాత్రం శక్తి వున్నంతవరకు ఆ విధంగా ఒక పథ్యాన్ని తయారుచేశాడు. ఇప్పుడెవరైనా మళ్ళీ ఆ మాట చెప్పినా, అరణ్యరోదనం అవుతుంది. ఇట్టి పరిణామానికి సర్వోదయోద్యమం కారకురాలు- చాలవరకు. బుద్ధిపూర్వకంగా కాదు, తమ ధోరణి ఫలితం ఏమవుతుందనే ముందాలోచన లేకుండా ఒంటెత్తు పోకడ పోయినందువల్ల, నరిష్టమైన పార్టీల నిర్మాణం కాకపోవడానికి ఈఉద్యమం ఒకకారణమైందని తాత్పర్యం.

ఇదే ప్రయోగం- ఉపసంహారం, రెంటికీ దమ్ములు సర్వోదయ నాయకులు. నిర్భయంగా తమ దోషాలను అంగీకరించి, దేశాన్ని నడిపించగలశక్తి వీరిలో నశించలేదు. వీరు తలచుకుంటే దేశాన్ని ఒక రేవుకు తేగలరు.

అందువలన, పార్టీ పద్ధతిపై విచారింపదగిన అంశాలలో మనకు అభిప్రాయభేదం వున్నా, ఇప్పటి పరిస్థితులలో- అనగా పార్టీలంటే ప్రజలు విసుగుచెందివున్న ఈ సమయంలో- గ్రామసభలద్వారా, ఓటర్ల కౌన్సిళ్ళ మూలాన అభ్యర్థులను వీడుకునే ప్రయోగాన్ని అమలులోకి తేవడానికి మనం సాయపడడం ఉత్తమం.

అట్లా మనం చేయదలచుకున్నా, ఈ ప్రయోగ ప్రాశస్త్యంలో నమ్మకంగల వీరు పరులను సిద్ధంజేసేందుకు సర్వోదయ నాయకులు పూనుకోవలెను. గాంధీజీ తన మనుష్యులను వీడుకుని, అ ఉత్తమ సాధనాల ద్వారా కార్యసాధన చేశాడు. అటువంటి బలాన్ని సర్వోదయోద్యమం సాధించవలెను.

క్షణం జయప్రకాశ్‌వంటి నాయకులు దేశం పర్యటించి, ఉత్సాహంగల యువతీయువకులను బృందాలుగా పోగుజేసి వారి ద్వారా ఈ ప్రయోగ ప్రచారం గావించవలెను.

మరొక ప్రయోగాన్ని జనరల్ కరియప్ప సూచించాడు. ఇతడేదో ఒక హితకరమైన మార్గాన్ని-తనకు మంచిదని తోచిన దానిని- మనకు చెబుతూనే వుంటున్నాడు. వాటిమీద తర్జనభర్జనలింకా సాగుతూనే వున్నవి. జనరల్ కుమారమంగళం మాత్రం ధైర్యంగా ఒకటికి రెండుసార్లు మనదేశాన్ని ఆధోగతికి తెస్తున్న రాజకీయ రాయుళ్లను మలిపి, కరియప్ప అంతరంగాన్ని తెలియజేసినాడు. ఇతే మిలిటరీపాలన అయన వద్దన్నాడు. ఆ మాటకువస్తే కరియప్పమాత్రం మిలిటరీపాలన కావాలనలేదే? ప్రెసిడెంట్ పాలన- విజ్ఞులసాయంతో - రావాలన్నాడు. సరే, ఇక ఆగొడవ వదిలేశాం.

సరికొత్తగా కరియప్ప చెప్పిందేమంటే: 'దేశాన్ని రక్షించడానికి కంకణధారులైన వారిలో వీవైనా కొన్ని దోషాలుంటే వాటిని సవరించడానికి అందరం తోడ్పడవలెగాని, అటువంటివారిమీద దండయాత్ర చేయడం ధర్మంకాదు.'

ముస్లిములను, క్రయిస్తవులను తదితరులను ఎక్కువగా చేర్చుకుని రాష్ట్రీయ స్వయంసేవకసంఘం తర్వీదు ఇస్తే, అది సంపూర్ణ భారతీయమవుతుంది. సరిహద్దున ఈ శక్తిని విని యో గిస్తే ఫలితాలు అద్భుతం. ఇదీ కరియప్ప ధోరణి.

ఈయనకంటె పూర్వం, చాలకాలం క్రితం మనదేశంలోని కమ్యూనిస్ట్ పార్టీని సంస్కరించవలెనని ఒక మహానుభావుడు పూనుకున్నాడు. అయనపేరే జయప్రకాశ్ నారాయణ. అఖరుకు అయన కమ్యూనిస్ట్

—కొరవ 11 వ పేజీలో

ఒరిస్సాలో పావురాళ్లు!

ఒరిస్సాలో టెలికమ్యూనికేషన్లులేని వెనుకబడ్డ ప్రాంతాలకు పోలీస్ సందేశాలు పంపడానికిగాను యీ నాగరిక రోజుల్లోకూడా 1428 పావురాళ్లు పనిచేస్తున్నాయట! గత మూడేళ్లలో ఈ పావురాళ్ళు ద్వారా దాదాపు 38 వేల సందేశాలు పంపబడ్డాయట. ఈ పక్షుల పద్దుక్రింద సంవత్సరానికి 29 వేల రూపాయలు ఖర్చవుతున్నదట ఒరిస్సా ప్రభుత్వానికి!

వారం వారీ

లోకవృత్తం

లోక సంచారి

అలీన రాజ్యాల సభలో

- చైనాకు ప్రపంచసంస్థలో ప్రవేశం ఇవ్వాలని నేపాళ్ రాజు ప్రతిపాదన!
- ద. వీత్‌నాం గెరిల్లా ప్రభుత్వానికి స్థానం కావలెనని ప్రధాని ఇందిరమ్మ!

అలీన రాజ్యాలసభ ఆరంభమవుతుందా అనుకున్నాము. దాని అది ఆరంభమై ముగియడంకూడా జరిగింది. అందలి చర్చలసారం, తీర్మానాల సారాంశం చదువరులు తెలుసుకుంటారు.

అక్కడి మనుషులు రెండుమాత్రం ప్రత్యేకంగా గమనించదగినవిగా మాకుతోచింది. ఒకటి: చైనాకు ప్రపంచ సంస్థలో ప్రవేశమిప్పించవలెనని నేపాళరాజు ప్రతిపాదించడం. రెండు: దక్షిణ వీత్‌నాంలోని గెరిల్లా దళాలకు చెందిన ప్రత్యామ్నాయ ప్రభుత్వ ప్రతినిధులను ప్రత్యేకంగా సమావేశానికి రప్పించడానికి మన ప్రధాని ప్రతిపాదించడం.

రెండు ప్రతిపాదనలు నెగ్గినవి.

నేపాళంతో ఇన్నాళ్లుగా మనం సంప్రదించుకుంటూవస్తున్నా, ఎప్పటికప్పుడు వీటో గొడవలు వైమనస్యాలు వస్తూనే వున్నవి. త్రిభువన మహారాజుగారికి (ఇప్పటి రాజు తండ్రికి) మన సీమలో లభించిన అశ్రయంమూలంగానే నేపాళంలో రాణాల నిరంకుశరాజ్యంపోయి, ఒకవిధమైన లిబరల్ రాజ్యం మహేంద్రునికి దక్కింది. అట్టి రాజ్యంలో మన సంబంధాలు దివ్యంగా వుండవలసినవి. కాని, మరొకవిధంగా పరిస్థితి వరణమించింది. సంపూర్ణంగా మనతో మహేంద్రునికి సామరస్యం కుదిరివుంటే ఆ సభలో అతడాపని చేస్తాడా? జనరల్ కుమారమంగళం ఇటీవలి ఒక ప్రకటనలో చెల్పినట్లు పిగ్మీల (అల్పశాలతర్కువైన వారు) చేతిలో పడి మన రాజ్యాంగ విధానం పాడైపోయింది. విధానం చక్కబడి, పిగ్మీల ప్రతాపం ఇదంతా! నేపాళంతో సంబంధం అందులో భాగమే. శాస్త్రి (అమరజీవి) హైకాకు పిగ్మీ అయినా బుద్ధిలో అఖండ ప్రజ్ఞాశాలి గనక అయన హయాంలో నేపాళంతో మన బాంధవ్యం చక్కదిద్దబడినది. తదుపరి మళ్లీగొడవలు.

ఇక, సమావేశంలో మనంజేసిన ప్రతిపాదన విషయం ఆలోచింతాం. వీత్‌నాంలో ఉత్తరాది ఎర్రబిర్యాం. దక్షిణాదీ అగీ కలిసిపోయివుంటే— తిసివా నిర్ణయాల ప్రకారం— ఆ రాజ్యపు రూపు ఎట్లా వుండేదో? కాని, రెండు రాజ్యాలేర్పడగానే దక్షిణాది రాజ్యాన్ని పాశ్చాత్యులు, అమెరికన్లు తమ రాజ్యంగా భావించుకున్నారు. ఉత్తరాదిరాజ్యం తమదని చైనా, రష్యాలు గుణించుకున్నవి. ఆ విధంగానే రెండురాజ్యాలు బలపడుతూ, పూర్ణంకూడా అప్పుడప్పుడూ పడుతూ వచ్చినవి.

మనం చాలకాలం తటస్థంగా వుండి, పిమ్మట ఉత్తరవీత్‌నాం రాజ్యాన్ని ఇందిరాగాంధి ప్రభుత్వం అభిమానించింది. దేశంలో దీనిని మెచ్చలేదు. అంతట

—కొరవ 11 వ పేజీలో

Andhra Pradesh State Electricity Board-Operation Circle-NELLORE

TENDER NOTICE

Sealed tenders in triplicate for construction of residential building at the following places will be received by the undersigned up to 12-00 Noon on 14—10—70 and will be opened at 3—00 p m. on the same day in the presence of such tenderers or their authorised representatives that may be present.

Specification No. 1	Type of quarter to be constructed 2	Place of construction. 3	Approximate Value of work 4	Time of completion. 5
TT. 1/70-71	2-F type 1 No. 2-G ,,	Nellore Nellore	Rs. 46,000	3 months
TT. 2/70-71	2-F ,, 2-G ,,	Kothur (Nellore Dt) ,,	Rs. 53,000	,,
TT. 3/70 71	2-F ,, 2-G ,,	Chendodu (Nellore Dt.) ,,	Rs 53,000	,,
TT. 4/70-71	2-F ,, 2-G ,,	Nagari (Chittoor Dt) ,,	Rs. 53,000	,,

Copies of tender specifications can be had from the office of Superintending Engineer, Operation, Nellore on any working day from 18—9—70 to 13—10—70 on payment of Rs. 5—15 per specification either by MONEY ORDER in favour of Chief Accountant, Expenditure, Operation, Nellore or by payment of cash. Any other mode of payment is not accepted. Remittance towards the cost of tender specification will not be refunded under any circumstances. The department is not responsible for any kind of postal delay.

Y. S. K. MURTY,
Superintending Engineer, (Operation), NELLORE.
Station: NELLORE, Telegrams: 'Operation', Phone: 398.

రైతులోకం

పొటాష్ ఎరువుల ప్రాధాన్యత



మంచి పంటలను పండించటంలో వ్యవసాయదారునికి ఎరువు అత్యంత ప్రధానమైనది. అధునిక వ్యవసాయ రంగములో ఎరువులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ, ఒక్క నత్రజని ఎరువునుమాత్రమే వాడుటవలన తక్కిన పోషకపదార్థములను ఇవి సేకరించి సరఫరా చేయలేక పోతుంది.

దాలాకాలముగా రైతులు ఎరువులను వాడుతున్నా, నత్రజని ఎరువులనుమాత్రమే ఎక్కువగా ఉపయోగించుచున్నారు. ఫాస్పేటు, పొటాష్ ఎరువులకు అంత ప్రాధాన్యత ఇచ్చేవారుకారు. కొన్ని పరిశోధనా కేంద్రములలో జరిపిన ఫలితములను ఆధారముగా తీసుకొని ఫాస్పేటు, పొటాష్ ఎరువులు మన నేలలకు అంత ఉపయోగకరము కావని నిర్ణయించబడింది. కాని తరువాత రైతుల పొలము లలో జరిపిన పరిశోధనల ననుసరించి నేలలో ఫాస్పేట్, పొటాష్ ఎరువుల లోపము చాలా ఎక్కువగా వున్నట్లు కనుగొనబడింది. నత్రజని, ఫాస్పేట్, పొటాష్ ఎరువులను కలిపి ఉపయోగించినప్పటి కంటె మంచి ఫలితములు లభించాయి. దీనివలన ఫాస్పేట్, పొటాష్‌ను రైతులు ఎక్కువగా వుపయోగించినప్పటికి నత్రజని ఎరువుకు ఇచ్చినంత ప్రాధాన్యత నివ్వటం లేదు. 1968-69 సంవత్సరంలో నత్రజని, ఫాస్పేట్, పొటాష్ ఎరువులు 1:0.24:0.13 నిష్పత్తిలో ఉపయోగించబడ్డాయి. బాగా అభివృద్ధి చెందిన జపాన్, హాలెండ్ వంటి దేశములలో ఈనిష్పత్తిలో తేడా 1:1:1 నుండి 1:1:2 వరకు వుంది. దీనినిబట్టి చూడగా మనదేశములో నత్రజని వాడకముతో పోల్చిచూస్తే, పొటాష్, ఫాస్పేట్‌ల వాడకము చాలా తక్కువగావున్నట్లు తేలుతుంది.

—కొరవ 10 వ పేటిలో



2 తేది ఐచ్చిలో నెల్లూరు జి. వ. ఛేర్మెన్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డికి ఘన సన్మానం జరిగింది. సన్మానసభకు విచ్చేస్తున్న (ఎడమనుండి) సన్మాన సంరంభ ప్రధానకర్త ఇప్పగుంట సుందరరామరెడ్డి, మంత్రి అనం సంజీవరెడ్డి, ఛేర్మెన్ గోపాలకృష్ణారెడ్డి; మేనక ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డి.

వరిపైరుకు ఏయే ఎరువులు?

—కటక్ కేంద్రం ప్రయోగాలు

హెక్టారుకు ఒకటన్నుర చొప్పున వరి ధాన్యం పండించడం మనుపైతే కలలోని మాటగా వుండేది కాని 'జయా', 'ఐ.ఆర్. 8' అన్న రెండు వంగడాల ధర్మమా అంటూ ఇప్పుడు మన రైతులు హెక్టారుమేర నుండి ఇంతకంటే హెచ్చు దిగుబడులను సాధిస్తున్నారు.

ఈ రెండు వంగడాలు స్థానిక వంగడాలకంటే హెచ్చు నత్రజనిని తీసుకుని అత్యధికమైన దిగుబడులను ఈయగలవు. ఒక హెక్టారు వరిపైరు, నేలనుండి 180 కిలోలవరకు నత్రజనిని తీసుకుంటుంది. సారవంతమైన భూమి అయితే హెక్టారుకు 100 కిలోల వరకు నత్రజనిసియగలదు. మిగతా లోటును ఎరువులుచేసి ఈర్చాలి.

కటక్‌లోని వరి పరిశోధనా సంస్థ వారు ప్రయోగాలు జరిపి నత్రజనిగల వివిధరకాల ఎరువులు ఎంతవరకు భూమికి నత్రజనిని అందించగలవో తెలుసుకున్నారు. అమ్మోనియమ్ సల్ఫేట్‌తో పోల్చిచూస్తే, అమ్మోనియమ్ నల్ఫేట్ నైట్రెట్‌కు 93.81 శాతము, యూరియాకు 92.18 శాతము, అమ్మోనియమ్ క్లోరైడ్‌కు 94.96 శాతము నేలకు నత్రజని అందించే శక్తి వుందని తెలిసింది.

ఎరువులను ఎప్పిబ్లా చేయాలోకూడా ఈ పరిశోధనా సంస్థవారు పరిశీలించారు. నేలపైన వేసేకంటె, దమ్ము చేసేటప్పుడూ, వూడ్చిన తర్వాతనూ, నేలలోపల రసాయనిక ఎరువులువేస్తే, మొక్కలకు లాభదాయకమని తెలిసింది.

బరువైన నేల్లో, నత్రజనికల ఎరువులను రెండు మోతాదులలో, అనగా నాలుగింట మూడుపంతులు దమ్ము చేసేటప్పుడు, మిగతా నాలుగవ పంతు పైరు పూతకు వచ్చినప్పుడు వేయాలి. తేలికైన నేల్లో నైతే, మూడు మోతాదులలో అనగా సగానికిసగం దమ్ము చేసేటప్పుడూ, నాలుగవ పంతు వూడ్చిన రెండువారాల తర్వాతనూ, మిగతా నాలుగవపంతు పైరు 'పొట్టతగు' లాకిగేటప్పుడూ వేయాలి, కటక్‌లోని వరి పరిశోధనా కేంద్రంలో 80 నుండి 100 కిలోల నత్రజని అందించడంవల్ల మంది ఫలితాలు వచ్చాయి.

వరిపైరుమీద యూరియా చల్లడంవల్ల వచ్చే ఫలితాలనుకూడా ఈ పరిశోధనా కేంద్రంవారు పరిశీలించారు. ఊడ్చిన నాలుగువారాల తర్వాత 25 కిలోల నత్రజని అందేటట్టుగా, రెండు లేక మూడు మోతాదులలో 2 శాతం యూరియా ద్రావణం చల్లితే నేలలో వేసిన నత్రజని కంటె 30 శాతం హెచ్చు దిగుబడినిచ్చింది. ఐతే ఈ నత్రజనిలో కొంత భాగాన్ని దమ్ముచేసేటప్పుడు అందించి, మిగతా దాన్ని పైరుమీద చల్లినాకూడా ఈ విధంగానే మంది ఫలితాలు వచ్చాయి.

హెచ్చుదిగుబడునిచ్చే వరివంగడాలను మినహాయిస్తే, మిగతా వరి వంగడాలు

—కొరవ 10 వ పేటిలో

మొలగొలుకు తెగుళ్లు: నివారణ

జిల్లా సస్య రక్షణాధికారి శ్రీ. ఎం. మాలకొండయ్య మొలగొలుకు తెగుళ్ళకు క్రింది నివారణలు సూచిస్తున్నారు. ఈ సంవత్సరం మొలగొలుకు బొత్తుగా బాగు లేదు. ఏ కయ్య చూచినా వెలవెల పోయినట్టు కన్పిస్తున్నది. వేరు పురుగువల్ల ఈ విధంగా వున్నట్లు కొందరు రైతులు భావిస్తున్నారు. కాని మాలకొండయ్యగారు తాను చూచినంతలో వేరుపురుగు కనపడలేదని చెప్తున్నారు. అందువల్ల పొలాన్ని ఆరకట్టడం అనవసరమని, పైగా ఈ ఎండల్లో మంచిదికాదనికూడా అభిప్రాయ పడుతున్నారు. పైరుకు తెగుళ్లు విశేషంగా వున్నప్పుడు కూడా వ్యవసాయ విస్తరణాధికారుల దర్శనాలు లేకుండడం శోచనీయమే మరి!

మాలకొండయ్యగారు సూచిస్తున్న నివారణ చర్యలు ఇవి—

నెల్లూరు, కోవూరు, గూడూరు, అత్మకూరు తాలూకాలలో నాటిన మొలగొలుకులు వరిపై తెల్లతెగులు (Leaf roller) మొవుపిప్పి (Stem borer) కొడుపు (Gall fly) సంబంధించిన పురుగులు అప్పుడప్పుడు కన్పించుచున్నది.

ఇటీవల నాటినపైరులో ఆకుల కొనల నుండి మూరు 3, 4, సెంటిమీటర్లు దిగువన ఆకులపై తెల్లటి మచ్చ విర్పడి వాలిన ఆకులు

—కొరవ 10 వ పేటిలో

మొదటినుండి ఎరువులు వాడటానికి యిష్టపడని రంపయ్య, ఒకసారి గ్రోమోర్ వాడి అదనపు దొళ్ళం సంపాదించి, ప్రతి పైరుకు గ్రోమోర్ వాడటం మొదలు పెట్టాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయక పోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే ధాన్యరాశులం, సమానంగా ఎక్కువగా కలిగి వుండంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెరకు, తొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.



గ్రోమోర్ ఎరువులు గుప్పగుప్పలుగా వుంటం వల్ల, చల్లడానికి, మొక్కమొక్కకు వేయడానికి, గొబ్బితో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22_22_11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది.


ఇకనుంచీ ఎరువు అని అడక్కండి, గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28_28_0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20_20_0
గ్రోమోర్ యన్.పి.కె. 22_22_11
గ్రోమోర్ యూరియా 46_0_0

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

చేనుకు చేవ, రైతుకు రొక్కం చేకూర్చుటలో పెట్టింది పేరు—

గ్రోమోర్



గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:

ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

4IYARS-CF-36 Tel

పల్లెల వార్తావళి

రోటరీదత్తత వగైరా...

నెల్లూరు రోటరీక్లబ్బు ఒక సార్థకమైన పనినే జేపట్టింది. అన్నివిధాల మెరుకలిగిన ఒక గ్రామాన్నితీసుకొని, దాని అభివృద్ధికి కృషిచేయ నంకల్పించింది. ఆ కార్యక్రమ ప్రారంభోత్సవం 13 తేది వుదయం శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారిచే ఆ గ్రామంలోనే జరపబడింది.

రోటరీక్లబ్బు దత్తతతీసుకున్న ఆ గ్రామం పేరు కొత్తూరు. పొదలకూరు రోడ్డులో, నెల్లూరుకు నాలుగుమైళ్ళ దూరంలోవుంది. నవనాగరికము, సుసంపన్నమైన నెల్లూరుకు నాలుగుమైళ్ళ దూరంలోనే వున్నా, అచ్చం పల్లెటూరి వాతావరణంవున్న చిన్న గ్రామం ఇది. జనాభా 600 లకు. ఒకచిన్న మిద్దెలేదు, కనీసం పెంకుటిల్లుకూడా లేదు. గుట్టూ రాతితో చాంపాంచు గోడకట్టుపని పచ్చగావున్న ఇల్లు ఒక్కటీ కనపడదు. వ్యవసాయానికే కాదు, క్రాగదానికికూడా సిమికరవు. విద్యుచ్ఛక్తిలేదు. స్కూలుంది; బడికిపోతున్న చిన్నపిల్లలున్నారు కాని, పెద్దవాళ్లలో అక్షరాస్యులే లేరని చెప్పారు. ఆరోగ్యంపట్లకూడా అంతశ్రద్ధ వున్నట్లు లేదు. శ్రద్ధ లేపనడంకంటే, వైద్యానికి చికిత్స కు శక్తివున్నవారు లేరనడం బాగుంటుంది. పిల్లలందరూ కండ్లకలకలతో బాధ పడుతున్నట్లున్నారు. ఒక చెరువు నిర్మాణంలో వుందట; కాని కోర్టు దావాలవల్ల అది పూర్తికాలేదు. వర్షాధారంగానై సాగు జరుగునుందో లేదో తెలియిదు. వీమి లేక పోయినా పంచాయతీబోర్డు మాత్రంవుంది; పి. శేషయ్య అధ్యక్షుడు. ఆయన ఇంటిని బట్టి, అది అదాయంలేని పంచాయతీ అని అర్థమవుతుంది. నేను ప్రత్యేకంగా విచారించలేదు కాని, పార్టీలున్నట్లు వినబడ లేదు. గ్రామోద్ధరణకు అన్నివిధాల అర్హమైన గ్రామం. దత్తతకు కొత్తూరును ఎన్నుకున్న నెల్లూరు రోటరీక్లబ్బు వారి వుదితజ్ఞతను ప్రశంసిస్తున్నాము, వారిని అభినందిస్తున్నాము.

దత్తస్వీకార సభకు వూళ్ళో చిన్న వందిల్ల వేశారు. తోరణాలు గీరణాలవంటి అడంబరాలు, దుబారాలు మచ్చుకైనా కనపడలేదు. సభకు అడమగ, పిల్ల జెల్ల గ్రామం జనాభాలో సగంమంద్రైనా వచ్చి వుంటారు. రోటరీ సభ్యులతా 30 మందికి పైగా వచ్చారు; ఇంతటి అసెంబ్లెన్సు అంచనా అశ్చర్యాన్నే కల్గించింది. జిల్లా రైతు శ్రీరామమూర్తి, అడ్వొకేటు బి. రామమూర్తి రావడం ప్రపంచ బింతలలో ఒక బింతని వ్యాఖ్యానించారు. ఇంకోవిశేషం- ఆర్. ఎల్. రెడ్డిగారు చెప్పినట్లు, మూడు లక్షల రూపాయల విలువచేసే కార్లుకూడా వచ్చాయి. క్లబ్ అధ్యక్షుడు డాక్టరు కె. నారాయణయ్య, కార్యదర్శి శ్రీ వి. సి. రుక్మాంగధర్, శ్రీ కేపాల సుబ్బరామరెడ్డి ప్రభృతులు అహూతులకు రోజ్లోనే అద్వాన్నుగా స్వాగతం పలికారు. డాక్టరు నారాయణయ్యగారు దత్తత లక్ష్యాలను వివరించారు. తర్వాత పిల్లలకు బాల్లెట్లు, (నేనూ తల్లి తండ్రి లేని అనాథ బాలుణ్ణనిచెప్పి ఆర్. ఎల్. రెడ్డి గారూ ఒక బాల్లెట్ ఇప్పించుకున్నారు!) వలకాలపాలు, పుస్తకాలు పెన్సిళ్లు పంపకం చేయించారు; ఇస్తున్నట్టు ఫోటోలు కూడా తీయించారు! తర్వాత డాక్టరు నారాయణయ్యగారు, కండ్లకలగిన పిల్లలకు మందులిచ్చారు.

లక్ష్మీనరసారెడ్డిగారు వచ్చిన ఆహూతులను కార్లవిలువతో అంచనావేస్తూ-దత్తత తీసుకున్నామని గ్రామాభ్యుదయ కార్యక్రమాలన్ని ఒకేసారి చేసేస్తామనికాదు; అన్నీ చేయడం ప్రభుత్వానికికూడా సాధ్యమయ్యేపనికాదు; ఒక్క విషయం మాత్రం మీరు గుర్తించవలసి వుంటుంది- మేము ఎలక్షన్లలో ఓర్యం పెట్టుకునేవాళ్లంకాదు, ఓట్లు అడిగేవాళ్లంకాము, అవకాశమున్నంత వరకు మీరు సేవచేయడమే మా ధ్యేయం అని ఆర్. ఎల్. రెడ్డిగారు కొత్తూరు గ్రామస్థులకు నెమ్మదిగా చెప్పారు.

ఆ. వ. చేర్మెన్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి గారు ఇంతమంది పెద్దవాళ్లతో కూడిన రోటరీక్లబ్బును ఆకర్షించిన, రప్పించుకున్న కొత్తూరు గ్రామస్థుల అదృష్టాన్ని అభినందించారు. చిన్నదైనా చక్కగా వుట్టింది అయన వుపన్యాసం. ఇన్నిమాటలు చెప్పాడుకాని,

—కొరవ 12 వ పేజీలో

ఆర్. ఎల్. రెడ్డిగారి కొత్త దానాలు

శ్రీ కేపాల లక్ష్మినరసారెడ్డిగారి దానాల జాబితాకు ఈవారంలో రెండు కొత్తఅంశాలు చేరాయి.

అమెరికాహాస్పిటల్‌లో రోగులతో వచ్చేవారు వుండడంకోసం ప్రస్తుతం ఒకచిన్నగది వుంది. అడ, మగ అందులో వుండవలసిందే; అది అందరూ కూర్చోడానికికూడా సరిపోదు. స్త్రీలకు పురుషులకు వేర్వేరుగా, బాత్‌రూములతోటి రెండు పెద్దహాల్లు నిర్మించుటకు హాస్పిటల్‌వారు సంకల్పించారు; ఆర్. ఎల్. రెడ్డిగారు వానికి దాతలయ్యారు; 16 వేల రూపాయలు ఇచ్చారు. ఆగేజ్‌ఖానా'కు మొన్న శంకుస్థాపనకూడా జరిగింది. ఈ భవనం మిద్దెమీద పెయిడ్‌రూమ్స్ కట్టినా సౌకర్యంగా వుంటుంది.

లక్ష్మినరసారెడ్డిగారు భద్రాచలంలో కాఫీవి నిర్మాణానికికూడా రూ 15,000 లు ఇచ్చారు.

వీరి దానధర్మాలు ఈవిధంగానే చకచకా జరగాలని మా అభిలాష.

ఒంగోలు వార్తలు

30 వేల రూపాయలతో రాపినూతల గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పరారీ!

ఒంగోలుజిల్లా అద్దంకితాలూకా రావినూతల గ్రూపు ఎగ్జిక్యూటివ్ అఫీసరు శ్రీ వి. రాజగోపాలరావు అనేఅయన పంచాయతీపనులం చేయడానికని బ్యాంకునుండి 30 వేలరూపాయల డబ్బు తీసుకుని ఐవులేకుండా పరారీ అయిపోయాడట.

ఇంతవరకూ అతను పోలీసుకు దొరికినట్లులేదు. జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. దొరస్వామి వొక వుత్తర్వునుమాత్రం జారీచేశారు-గ్రూపు ఎగ్జిక్యూటివ్ అఫీసర్లు పంచాయతీ ధనం తీసుకునేటప్పుడు 5000 రూపాయలలోపు పైకప్రైతే ఆపంచాయతీ సర్‌పంచ్ సంతకంకూడా తీసుకోవాలని, అంతకుమించిన పైకం విత్‌డ్రా చేసేటప్పుడు పంచాయతీ ఎక్స్‌టెన్షన్ అఫీసరు కౌంటర్ సంతకంకూడా వుండాలని వొక వుత్తర్వు జారీచేశారు.

రైల్వే ప్రయాణీకుల సంఘం తీర్మానాలు

ఒంగోలు రైల్వే ప్రయాణీకుల సంఘం శ్రీ ఆర్. ఎల్. నరసింహారావు అధ్యక్ష తన సమావేశమై చేసిన తీర్మానాల్లో ముఖ్యమైనది-రైల్వే క్యాంటీన్లలో ఇడ్లీరేటు సెంట్రల్ రైల్వేలోకూడా అదేధర అమలులోకి తేవల్సిందిగా కోరారు. ఆంధ్రరు 'ప్రత్యేకంగా' వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వేను తెచ్చుకున్నందుకు అమాత్రం ఫలితం లేకుంటే ఎట్లా?

హోటల్ ధరలు తగ్గించారు!

ఒంగోలు హోటళ్ళలో ధరలు పెంచినందుకు నిరసనగా విద్యార్థులు సమ్మెలు, సత్యాగ్రహాలకుదిగి, ఉద్యమాన్ని ఉధృతంచేసి అరెస్టులు కూడా జరగడంతో 12 తేది నుండి హోటల్ యజమానులు ధరలుతగ్గించి పూర్వపు రేట్లప్రకారమే అమ్మేదానికి నిర్ణయించుకున్నారు! -అదీ సంగతి!

అరెస్టులు

హోటల్ ధరలకు సంబంధించిన సంఘర్షణలో గత 11 తేది జరిగిన అరెస్టులో విద్యార్థులతోబాటు 'విశాలాంధ్ర' విలేఖరి ఎ. వెంకటేశ్వర్లుకూడావున్నారు. అంతేగాక కాలేజి ఎన్నికల్లో గెలుపొందిన పెద్దరెడ్డి గ్రూపు విద్యార్థులుకూడా వున్నారు. తర్వాత విరంతా బెయిల్‌మీద విడుదలయ్యారనుకోండి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్

ఒంగోలు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ నుంకర దశరథరామరెడ్డి నియమించబడినారు.

—కొరవ 12 వ పేజీలో

బుధవారం

నిజం!

మేక్స్ తో

ఇంటర్వ్యూ

"Words come to me like prostitutes from a burning brothel".

—అన్నాడు స్పానిష్‌కవి లోర్కా. ఎంత భయంకరమైన, జుగుప్సాకరమైన వుపమానం!

కలం చేత పిసుకుని కవిత్వం వ్రాయబోతే లోర్కాకు పదాలు వస్తాయట- ఎక్కిన యమ్మా అంటే- తగలబడిపోతున్న సానికొంపనుండి పరుగెత్తే పడుపుకత్తెలవెవస్తాయట. అతని కవితావేశం అట్లాంటిది.

నిజంగా అట్లాంటి పరిస్థితే నాకూ ఎదురైంది మొన్న - నేరుగా పని ఆఫీసులో నా సీటువద్దకొచ్చిన వొక మేక్స్‌తో రెండు నిముషాలసేపు ఇంటర్వ్యూ చేయవల్సి వచ్చింది. ఆ మేక్స్‌తోబాటు - ఇట్లాంటి మేక్స్‌ల మకాలను బాడ్డింగ్ హవుస్‌లకు తెచ్చి తార్చి వ్యాపారంసాగించే బ్రోకర్ మహోదయుడొకడుకూడా వచ్చాడు.

ఇంతకూ ఆ మేక్స్‌ను ఆ బ్రోకర్ నా వద్దకెందుకు తీసుకొచ్చాడయ్యా అంటే - ఆమెకు జరిగిన అన్యాయాన్ని విప్పిచెప్పడానికట! ఏమిటీ ఆమెకు జరిగినఅన్యాయం? ఆమెబొట్టును వొక నెల్లూరు పోలీస్ ఇజాస్పెక్టరు నిలువునా కోసివేశాడట. ఆమె జుట్టే కాదు, ఆమెతోబాటు తాను ఫలానాఆడ్డిలో దించివుండగా పట్టుబడిన మరో ఇద్దరు మేక్స్‌లబట్టనుకూడా ఇట్లనేకోసివేసి విశృతం చేసినాడట.

ఈ సంఘటనగూర్చి చెప్తూ ఆ బ్రోకర్ ధైర్యంగా దర్జాగా చెప్పినమాటలు చూడండి: నిజమేసార్, మా విజినెస్ అదే గావచ్చు, ఈ అమ్మాయిలు అట్లాంటివాళ్లే కావచ్చు. పోలీస్ ఇజాస్పెక్టరైనవాడు పట్టుకున్న తర్వాత కేసుపెట్టాలిగాని; జడ్డివేత బల్మానానో, లేక హైలుశిక్షనో విధించవచేయాలగాని ఈ బొర్జన్య మేమిటి? ఈ అన్యాయమేమిటి? ఎంత పోలీస్ ఇజాస్పెక్టరైతేమాత్రం అంత కండకావరమా? అడదానిబొట్టు కోయడమా? ఎంత మేక్స్‌లైనా ఇంత చులకనా చెప్పండిసార్?-అన్నాడు.

వీసిగ్గూ యెగ్గూలేకుండా ఇంతదర్జాగా తమ వృత్తి ఇదీ అని బరితెగించి చెప్పుకుంటూ పాపపురొంపిలోదిగి లాడ్జిలచుట్టూ తిరుగుతూ విటుల్ని బుట్టలోవేసుకుంటూ సానెరిరంచేసే బిళ్లను బుట్టుకోయడమే కాదు, గొంతుకోసినా పాపమేముంది?-

మేడిపండువంటి మనసమాజ జీవితంలోని చీకటికోణాలు

కార దుర్వ్యయం, హత్యలు, చుద్దాలు, డొంగనోట్ల వ్యాపారాలు, స్మగ్లింగులు- ఎన్నిలేవు యీ లోకంలో? బిజినెంతా మనం ద్వేషింది, అసహ్యించుకుని ఈసడించుకుంటున్నామా? పైగా అవినితితో భాగ్యవంతులైనవారిపట్ల హర్షం వెలిబుచ్చడమేగాకుండా ఆదర్శంగా స్తుతిస్తూ అవినీతి పూలమాలలంవేయడంలేదా? ఈఅనంత విశ్వంలో, ఈ క్షణిక జీవితంలో, ఎవడెలెగని సృష్టిసమరంలో ఏదో పరాకుగా కాలుజారి ఈ వృత్తిలోకిదిగి బొట్టుపోగొట్టుకోవడమొక్కటేనా దుర్నీతి?-అని అనుకోక తప్పలేదు.

కీ. శే. గురజాడ, ఒంగోలు మున్సిపాల్యంగారికి వ్రాసిన లేఖలో వేసిన వొక ప్రశ్న జ్ఞాపకానికొచ్చింది-

వేశ్యలోవున్న మానవత్వాన్ని మర్చిపోకండి, ఆమె సుఖదుఃఖాలు మిగిలిన నా విగావి సుఖదుఃఖాలకున్న ప్రాముఖ్యతలో తీసిపోవు. అవినితిపరురాలైన వొక భార్యా, లేక వ్యభిచారి అయిన వొక వర్తా, లేదా దరిద్రరేఖలోనూ నుంచిన సమాజమూ, ఏరీక్యా వొక పాపిపిల్లరంచెదిన్ను? వ్యభిచారమే తనవృత్తిగా 'లేబిల్'

—కొరవ 7 వ పేజీలో

కొత్తరకం డోరియారేకులు

తేలిక, ధర చౌక, కట్టుబడిఖర్చు తక్కువ, రవాణాఖర్చు తక్కువ, నిప్పు సోకదు, అగ్నిభయంలేదు, ద. అమెరికా సహకారముతో తయారయింది.

నెల్లూరులో: పద్మావతి రైస్‌మిల్లు, నవలాక్‌తోట: విజయ పాల్వ్ ఫారము. కొండాయపాళెం; శాంతికేఫ్ (టూరిస్టు హోటలు) గూడూరులో: మునిసిపాలిటీవారు నిర్మించిన అసోసియేషన్ హాలు. కృష్ణామైనింగ్‌కంపెని (గొగినేనిపురం). వింజమూరులో టూరింగ్ టాకిస్‌వారున్నూ వేలకొలది చదరపు అడుగులు వాడినారు.

—: నమ్మకం దొరుకుదొట్లు :—

పి. యతిరాజులుశెట్టి, సంతపేట, నెల్లూరు.

పి. యతిరాజులుశెట్టి, మసీదు ఎదురు, గూడూరు.

— ఏజన్సీహోల్డర్లు —

పి. యతిరాజులుశెట్టి

హార్డువేర్ మార్కెటు - విజయవాడ-1.

నెల్లూరు ముచ్చట్లు

విదూషకుడు

పి. సి. వర్ధంతి– సంజీవయ్య

ప్రజానాయకుడు పి. సి. మూడవ వర్ధంతి 20 తేది. తెనుగు తిథుల ప్రకారం 17 తేది జరిగిపోయింది. కాని ఇంగ్లీషు తేదుల ప్రకారం 20 తేది. 17 తేది శాస్త్రోక్తంగా, పరిమితంగా జరిగింది. మామూలు ప్రకారం 20 తేది భారీ ఎత్తున జరగబోతున్నది.

ఆనాటి సాయంకాలం 6 గంటలకు పి. సి. విగ్రహ స్థలిలో జరిగే బహిరంగ సభలో కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పాల్గొంటారు. పి. సి. కార్యక్రమానికి సంబంధించి సంజీవయ్య రాకకు ప్రాధాన్యమున్నది. పి. సి.- సంజీవయ్యగారల స్నేహసౌశీల్యాలు శిఖరాల నందుకున్నవి. కాని ఇరువురి హృదయాలు అమృతతుల్యాలు. అందువల్ల వారి శత్రుత్వాలు క్షణికాలు. పాత భేదాలు మరచి, రాజకీయవర్గ పేర్పాటులు విస్మరించి పీరు సంజీవయ్యగారిని పిలవడం, సంజీవయ్యగారు వీరి పిలుపును అందుకొని రావడం సముచితంగా వున్నాయి. వర్ధంతిసభలో రాష్ట్ర చేనేతమంత్రి శ్రీ అనగాని భగవంతరావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డిగారలుకూడా పాల్గొని వుపన్యసిస్తారు. సంస్మరణసభలో సంగీతకచ్చేరి ఔచిత్యమేమిటో మాకు తెలియదుకాని; అరోజు సభానంతరం పిఠాపురం నాగేశ్వరరావు, శ్రీమతి విజయలక్ష్మి జన్నారావుల పాటకచ్చేరి వుంటుందట.

విగ్రహ ప్రతిష్ఠాపనా నంతరం రెండు వర్ధంతులొచ్చాయి; పి. సి. రూపం కండ్లలో మెదలేమమ్ములను, పోలికలేని ఆ బొమ్మను ఇంకెంతకాలం చూడమంటారు?

ఇతర కార్యక్రమాలు

సంజీవయ్యగారు ఆ సాయంత్రం 4 గంటలకు స్పిన్నింగ్‌మిల్లు కార్మికుల హౌసింగుకాలనీకి దర్గామిట్టలో శంకుస్థాపన చేస్తారు; అప్పుడే ఆ ప్రక్కనే పాత్రికేయుల కాలనీకి నామఫలకాన్ని ప్రతిష్ఠిస్తారు; జర్నలిస్టులకు స్థలదాన పత్రాలు బహూకరిస్తారు.

అదావునే అల్లాడి అన్నపూర్ణమ్మగారి గాంధీశతవత్సర హరిజన సహకార కాలనీలో త్రవ్వబడిన రెండు బావులకు సంజీవయ్యగారు ప్రారంభోత్సవం జరుపుతారట. ఆనం వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారట. సభ్యులందరూ పాల్గొనాలని ఆమె పిలుపు.

ఈ కార్యక్రమాలన్నిటిలో మనమంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, చేనేత మంత్రి భగవంతరావుగారలుకూడా పాల్గొంటారట.

సంజీవయ్యగారు 20 తేది 12 గంటలకు మద్రాసునుండి కారులో నెల్లూరుచేరుతారు. కార్యక్రమాలన్నీ చూచుకొని రాత్రి 9 గంటలకు బయలుదేరి మద్రాసుకు పోతారు.

. . .

మంత్రి ఆనం సంజీవరెడ్డి 16 తేది గూడూరులో దిగారు; మద్రాసుకుపోయి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పి అరాత్రే నెల్లూరువచ్చారు; 17 తేది పి. సి. తిథిలో పాల్గొని మళ్లీ మద్రాసుపోయారు. అక్కడనుండి హైదరాబాదు, 19 తేది హైదరాబాదునుండి ఆకాశమార్గాన మద్రాసు; 20 తేది సంజీవయ్యగారితోటి నెల్లూరు రాక; 21 వుదయం కారులో హైదరాబాదు ప్రయాణం. ఏమి ఓపికండీ!

మద్రాసు స్వాగతాలు

రాజకీయాలకు దూరంగా కడు దూరంగా వుండిన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి, ఇప్పుడు దాదాపు హోల్‌టైం రాజకీయవాది అయిపోయినట్లున్నారు. ఇదివరకు రాజకీయాలలోకి వచ్చేదానికి అయనకు వ్యవధి వుండేదికాదు; ఇప్పుడు రాజకీయాలను వదలిపోవడానికి తీరుక వుంటున్నట్లులేదు. మంత్రి సంజీవరెడ్డిగారితోటి తిరగాలి; ఛేర్మెన్ మేగోరెకు తోడుండాలి; ఇతర కార్యక్రమాలకు హాజరుకావలి; రాజకీయ జీవితం కొత్తకాబట్టి వుక్కిరిబిక్కిరై పోతున్నట్లున్నాడు అయిన.తిరగలేకకాదు; కొత్త తిప్పట కావడమే కారణం!

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు సతీసమేతంగా జపానుయాత్ర ముగించుకొని 16 తేది మద్రాసులో దిగినప్పుడు, ఆ దంపతులకు అంధ్రదేశం అర్ధదేశం స్వాగతం చెప్పిందా అనిపించింది. రాష్ట్రంలోని భక్త శిష్య అనుచరకోటి అంతా ఆ మహదవకాశంకోసం మద్రాసు చేరుకున్నట్లుంది. ఇందులో దగ్గరకాబట్టి నెల్లూరువారి అధిక్యత స్పష్టంగా కన్పించింది. బ్రహ్మావరప్రసాదిత వ్యగ్రోశ్చాహి జి. వ. ఛేర్మెన్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి రెండురోజులముందే ప్రెస్‌కు సమాచారం అందజేసినట్లున్నాడు; నూరుకార్లు, ఆ కార్లనిండా జనంతో ముఖ్యమంత్రి స్వాగితానికి పోతున్నామని. సోషలిస్టులంగదా–కార్లకు కొరతలేదు, మనుషులకు కరువులేదు కాబట్టి ఆ మాత్రం పోవడం ఎక్కువేమీకాదు. సమితి ప్రెసిడెంట్లు, ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, ఇంకా మెడమీద తలగలిగిన వాడంతా మద్రాసుకు ప్రయాణమై పోయినట్లే వున్నాడు; నెల్లూరులో ఎవరూ వున్నట్లులేదు; ఎవరూ అంటే జనాబాఅంతా అనికాదు, కాంగ్రెస్‌అర్లన్నీ అని అర్ధం. మరదాను, మాజీ ఛేర్మెన్ ఎ. సి. కూడా పోయాడట; అందరూ కలసి సరదాకు ఎన్. సి.- మేగోరెలను కలిపి బొమ్మకూడా తీయించారట! మరదిన మరోసంగతి- నిన్నటివరకు కాంగ్రెస్ 'ఓ' లో వుండి, నెల్లూరులో నీలం సంజీవరెడ్డిగారి వేదికవెక్కి, మార్కాపురం- తిరుపతి యాత్రలుకూడా చేసిన శ్రీమతి రేబాల దమయంతీదేవి గారుకూడా, ఈ సమయంలోనే మద్రాసుకు పోయినట్లున్నారు. ఆ యమ్మకు నెల్లూరు సిండికేట్ నాయకులంటే ఏదో విముఖత కలిగినట్లుంది. ఆ విముఖత తెలిసి 'ఆర్' నుండి ఆహ్వానం కూడా వచ్చినట్లుంది; జి. కాం. అగ్రనాయకత్రయం ఆమెఇంటికికూడా పోయినట్లుంది; అదికారయుతంగా ఆమె 'ఆర్' లో చేరిందో లేదో మాకు తెలియదుకాని, 'ఓ'కు మాత్రం రాజీనామా ఇచ్చిందట. దీనికి పెద్ద ప్రాధాన్యమున్నదని చెప్పడంకాదు; ఇదీ ఒక వార్తేకదా, ప్రస్తావన వచ్చింది కాబట్టి చెప్తున్నాము.

అసలు సంగతి వదలేశాను- బ్రహ్మానందరెడ్డి - రాఘవమ్మగారల గౌరవార్ధం శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు నిన్న సాయంత్రం హోటల్ అశోక్ లాన్స్ లో అల్పాహారవిందు చేశారు. చాల 'గ్రాండ్'గా వుణ్ణిందట ఫంక్షన్. ఆ దర్బాదర్పాలను గూర్చిన వివరాలు ఇంకా అందలేదు. బ్రాయాల్సినాయన ఆ తన్మయత్వంలో మరచిపోయినట్లున్నాడు! వెంకటగిరిరాజాగారలు విందు చేశారట. మొత్తానికి గునుపాటి తన రంగాన్ని హైదరాబాదు నుండి మద్రాసుకు విస్తరింపజేసుకున్నాడు. ఇవన్నీ చూచేవీమో నెల్లూరులో ఒక నిరాధారమైన వుకారు – రామచంద్రారెడ్డి మంత్రి అవుతాడటనే నిజమా అని! అయన మంత్రి అవుతాడో లేదో మాకు తెలియదు కాని, అయినవాళ్ళకంటే అర్హతలు లేనివాడేమీకాదు!

సంస్మరణ

త్యాగమయి, సేవామయి స్వర్గీయ శ్రీమతి పొణకా కనకమ్మగారి వర్ధంతి 14 తేది పారిశ్రామిక విద్యాలయంలో పూజ ఆరాధనలతో భక్తిగా జరిగింది.

అమ్మా! మీ దేశభక్తిని, మీ త్యాగాన్ని, మీ సేవలను కండ్లారాచూచి, మురిసి, గర్వించిన నెల్లూరీయులమైన మేము మిమ్ములను మరచిపోయాం. కృతఘ్నులం. క్షమించుతల్లీ, క్షమించు!

సహకార సెంట్రల్ బ్యాంకు రిట్రెంచి మెంట్లు–సమ్మె

నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో అవాంతరపరిస్థితే ఎదురుకాబోతున్నది. బ్యాంకువారు 37 మంది వుద్యోగులకు రిట్రెంచిమెంట్ నోటీసులిచ్చివున్నారు. ఉద్యోగస్తులు సమ్మె నోటీసు ఇచ్చివున్నారు. కొత్త 'అవార్డు' ఫలితంగా బ్యాంకువారు వుద్యోగస్తుల కివ్వాల్సిన 2 లక్షల రూపాయల అరియర్స్, కొత్త వేతనాల స్కేళ్ళవిషయమై నిఖరపరిస్థితేమిటో బహుశా వచ్చేవారం తెలవచ్చు. ఏమవుతుందో చూద్దాం.

సానుభూతి

వెన్నెలకంటి రాఘవయ్యగారి మామ, 85 ఏళ్ళ వృద్ధుడు, చౌకచర్ల శివరామయ్య 13 తేది కాలధర్మం చెందారు. రాఘవయ్యగారికి సానుభూతి తెల్పితే, ముసలివాళ్లు చనిపోకుండా వుంటారా అనబోతాడు అయన!

చావులు

ఆర్. డి. ఓ. జీప్ డ్రైవరు గొల్ల నరసింహులు 11 ఏండ్ల కుమారుడు 14 తేది మూలపేట- రాజాగారివీధి- పొదలకూరు రోడ్డు కూడలిలో టవున్‌బస్ (ఎ. పి. ఎన్. 3853) క్రిందపడి దుర్మరణం పాలయ్యాడట. పిల్లవాడుపడింది తెలిసికూడా డ్రైవర్ నిలపకుండా వెళ్ళాడట.

టవున్ బస్సులు అబంధరగానే వున్నాయి. స్టాపింగ్సులో నిలువవు; రోడ్డు కడ్డంగా ఎక్కడంటే అక్కడ ఆగుతాయి; లోడ్‌కు పరిమితిలేదు; కొన్ని బస్సుల కండిషన్ అధ్వాన్నం. అధికార్లకు ఇవన్నీ కనపడవు, ఏమిచేస్తాం!

. . .

వి. కృష్ణయ్య అనే వి. ఆర్. కాలేజి పి. యు. సి. విద్యార్థి తనగదిలో ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్యచేసుకున్నాడట.

ఆర్. ఎస్. ఆర్. సీనియర్ ఇంటర్ విద్యార్థి కె. జయరామరెడ్డి (పాతవంగల్లు) రైలుక్రిందపడి ప్రాణత్యాగం చేసుకున్నాడట. కారణమేమిటోమరి!

ఎలక్షన్ పిటిషన్

ఇటీవల జరిగిన పట్టభద్రుల స్థానంనుండి ఎమ్మెల్సీగా శ్రీ వై. సి. రంగారెడ్డిగారి ఎన్నిక చెల్లనేరదంటూ– శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వాక రిట్ వేసివున్నారు. ప్రాథమిక విచారణ వచ్చేనెల మొదటి వారంనుండి ప్రారంభమవుతుందట. ఓటర్లను చేర్పించడంలోను, లిస్టు ప్రకటనలోను చాలా అవకతవకలు జరిగాయనే ఆరోపణ ప్రధానమైందిగా కనపడుతుంది. ఆసక్తికరమైన విషయాలే బయటపడేటట్లున్నాయి.

బి. డి. వో. మీద దౌర్జన్యం- శిక్షలు

వెంకటగిరి బి.డి.ఓ. శ్రీ కె.వి. రంగయ్య మీద యాసిడ్‌పోసి ఆయనకు ప్రాణహాని కల్గించుటకు ప్రయత్నించారని సమితి గుమాస్తా సి. దశరథరామయ్య, జవాను బోలిగల వెంగయ్య, దినకూలి వడ్డిముక్కల వెంకటసుబ్బయ్యలపై మోపబడిన నేరాన్ని జిల్లా సెషన్సుజడ్జి శ్రీ కె. వెంకటరంగయ్యగారు విచారించి, ముద్దాయిలు ముగ్గురికి 3 సంవత్సరాలవంతున శిక్షలు విధిస్తూ 14 తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్‌కు శ్రీ కొండా రామచంద్రారెడ్డి; 1, 2, 3 ముద్దాయిలకు వరుసగా బి. రామమూర్తి, వి. రామదాస్, ఎం. వి. కృష్ణారెడ్డిగారలు వాదించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	630-00
దొంగసంబర్లు	,,	500-00
ఐ. ఆర్. 8 (క్రొత్తవి)	,,	420-00
ఎర్రశేనర్లు	,,	400-00
సజ్జలు హైబ్రిడ్	,,	500-00
జొన్నలు (దేశ)	,,	640-00
,, హైబ్రిడ్	,,	580-00
రాగులు	,,	470-00
ఉలవలు	తూము 1 కి	84-00
పచ్చపెసలు	,,	50-00
నల్లపెసలు	,,	60-00
మినుములు	,,	68-00
నువ్వులు	,,	83-00
మిరపకాయలు	మణుగు	52-00
వేరుశనగకాయలు	10 కి.	17-00

(అంటే పుట్టి షుమారు రూ. 750)

పాత–కొత్త ఛేర్మెన్లతో సరదా!



16 తేది మద్రాసు మీనంబాకం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి స్వాగతానికి చేరిన నెల్లూరువారిలో ముఖ్యులవిభాగం. పాత-కొత్త జి. వ. ఛేర్మెన్లు ఎ. సి., మేగోరెలను ప్రక్కప్రక్క నిలబెట్టి వారు సరసాలాడుకుంటుంటే ఆ అపూర్వ సన్నివేశానికి ఆనందిస్తున్నట్లున్నారు మంత్రి ఆనం సంజీవరెడ్డి ప్రభృతులు. చిత్రంలో ఎడమనుండి వరుసగా: వెంకటాచలం రాజా రామిరెడ్డి దశరథరామరెడ్డి, గునుపాటి రామచంద్రారెడ్డి, దొడ్ల శేషారెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

15 రోజులు, రామేశ్వరముతోసహా, సిలోను, కొలంబో, జాఫ్నా మొదలగు ప్రదేశములతో, విదేశపర్యటన.

సిలోను యాత్ర

24-10-70 తేది నెల్లూరునుండి బయలుదేరును.

3-వ తరగతి టిక్కెట్టు భోజనముతో సిలోనుయాత్రలో, అన్నిప్రదేశములు చూచుటకుఅయ్యేఖర్చులు రైలు, బస్సు, స్టీమరు వసతి మొదలగుచార్జీలతోసహా

టిక్కెట్టు 1-కి రూ 525 00 లు.

సీటు 1-కి రూ 50 లు అడ్వాన్సున్ను, పాస్‌పోర్టుసైజులో 4 ఫోటోలున్ను పంపిన పాస్‌పోర్టున్ను, వీసా, మొదలగు ఏర్పాట్లు చేయించెదము.

ముఖ్యగమనిక: మీరుపంపే అడ్వాన్సులు 30-9-70 తేదిలోగా మాకు చేరవలెను. ఆపైన పంపే అడ్వాన్సులు తీసుకొనబడవు.

వివరములకు: కె. కన్నయ్య,
(శ్రీ రంగనాథయాత్రా స్పెషల్ సర్వీసు)
దాడివారివీధి – నెల్లూరు.

వేశ్యతో ఇంటర్వ్యూ

(5 వ పేజీకొరవ)

వేయించ్డ సానిపిల్లకంటే మున్సిపాల్టీ కుక్క నయం! పైగా సానిపిల్ల ఏ వివాహ ప్రమాణాన్నీ భగ్నం చెయ్యటంలేదుగదా పిల్లవాడో!—అని ప్రశ్నిస్తూ పడుపుల చరిత్ర గూర్చి సుదీర్ఘంగా చర్చిస్తూ గురజాడ ఆరోజుల్లో మరోమాటకూడా అన్నాడు-అదు గిక మహిళలు మానవచరిత్రను మార్చి తిరగ రాస్తారు... ఏనాడు బౌద్ధమతం భారతదేశంలో తుడిచిపెట్టుకుపోయిందో అనాడే భారతదేశం మతవిషయంలో ఆత్మహత్య చేసుకుంది!— అనికూడా అంటాడు.

ఈ ధోరణిలో మనసు పరిపరివిధాల పోయి అసలు విషయం దగ్గరకొచ్చి ఆగక తప్పలేదు.

—మీరమ్మా నిజమేనా? ఇంతకూ ఏ కారణంలేకుండా మీ ముగ్గురి జుట్టెందుకు కోసారు, ఎంత పోలీసు ఇన్‌స్పెక్టరైనామాత్రం? మీ రేమైనా రాగివుంటే దుర్భాషలాడారా?- అంటూ ఆ అమ్మాయి వైపు తిరిగాను. ఎర్రగా, బుర్రగా మిస మిసలాడుతూవుంది, మంచి కళైనముఖమే. మంచి కుటుంబాన్నుండి వచ్చిన అమ్మాయిలా, ఎక్కడో కాలుజారిన సత్పురుషుల పిల్లవలె గోచరించింది. పాపం, ఎందుకీ పాపవృత్తి వూబిలోకి దిగిందో - అను కుంటూ జాలిపడ్డాను.

బరువుగా వాలివుండిన కనురెప్పలనెత్తి-బానంది, మా మీద వెంటి మాజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టి 20 రూపాయల జుల్మానా వేయించి, దాంతో తృప్తిపడకుండా, వృత్తి వున్నానికి మా జుట్టు కోయించాడు. కోయించి, కోపూరపతలకు వాన్లో తీసు కెళ్ళి రోడ్లో వదిలేయించాడు— అంది. పెద వులవెనుక వర్ణవరస నిత్యతాంబూల సేవ నంతో కాటోలు గారపట్టి డోకొచ్చేట్టుగా వుండింది.

"కడుపు దహించుకపోయే
పడుపుకత్తె రాక్షసరతిలో
అర్థనిమీలిత నేత్రాల
భయంకరబాధల పాటలవల్లది"

—అనే మహాప్రస్థానంలోని గేయపర బంలో దృశ్యమానమయ్యే పదచిత్రం చటు క్కున సాక్షాత్కరించింది.

తలమీద ముసుగుతీసి చూపించవే- అన్నాడు ప్రక్కనున్న బ్రోకర్. ఆ సంబో ధన ఎందుకో కర్కశంగా ధ్వనించింది. మారుమాటాడకుండా ఏ వుద్రేకమూ లేకుండా నిరామయంగా ముసుగు తొల గించి బోడిగావున్న తలను చూపించింది. జడపూర్తిగా కోసేసివుంది, తలవెనుక రేవులురేవులుగావుంది.

ఇన్‌స్పెక్టరేమన్నా డబ్బడిగితే, మీరివ్వ నందువల్ల యీ గొడవకు దిగాడా? —అనడి గాను.

బ్రోకర్ అందుకున్నాడు—సార్ మీరడి గారు గనుక చెప్తున్నాను. అదంతా ఏమీ లేదుసార్. దప్పెంత అడిగినా మేమిచ్చు కునేవాళ్లమే. మేమెందుకనవసరంగా స్టేష న్లలో మ్రగ్గుతాం? ఆ లాడ్జిఆయనకూ ఆ ఇన్‌స్పెక్టరుకూ పడదు. ఐనంతా మామూళ్ల దగ్గర పేచీలేమో. ఆ లాడ్జిలో పట్టుబడిన వాళ్లను ఈ విధంగా అవమానిస్తే లాడ్జికి చెడ్డపేరొచ్చి బిజినెస పడిపోతుందనే వుక్రోషంకొద్దీ మమ్మల్నిట్లా అవమానిం చాడు. బెజవాడ, గుంటూరు ఎన్నోపూట్ల మాదాంగాని మాకెప్పుడూ ఇట్లాంటి పేచీలు రాలేదు. ఈ అమ్మాయిది బెజవాడ, ఇంకో మ్మాయిది ఉయ్యూరు, ఇంకొక పిల్లది నంద్యాల. వీటో నెల్లూర్లో నాలుగు పూట లుంది, నలుగురు మారాజులదగ్గర నాలుగు డబ్బులు దేసుకపోదామన్నా మమ్మ ల్నిలా అవమానించాడు సార్. ఇదిగోండి, ఎస్. పి. గారికొండా అర్జీ పెట్టుకొన్నాం. కాపీ మీకిస్తున్నాం. విచారించి, నాలుగు ముష్కులున్నాసు న్యాయం చేకూర్చండి- అన్నాడు బ్రోకర్.

అర్జీకాపీ చేతికితీసుకొని ఏదీ సంతకం చేయలేదే—అన్నాను. ఏమనాల్నో తోచక. సంతకంచేసి, ఆ డ్రసు వ్రాసివ్వపో— అన్నాను.

ఆ అమ్మాయి సంతకం చేయడానికి పెనతీసుకొని బ్రోకర్‌వైపు చూచింది. వ్రాయి—అన్నాడు, పి.లక్ష్మి అనివ్రాసింది. అడ్రసువ్రాయి, విజయవాడ, కొత్తపేట- అన్నాడు. అవిధంగానే వ్రాసింది. తనపేరు పూరు, ప్రాణాన్ని మా నా న్ని అతని గుప్పిట్లో పెట్టివున్న నిస్సహాయురాలుగా కనపడ్డది. సర్కస్‌లోపిసుగ్గన్నుల్ని ఆడించి నట్టుగా ఈ బ్రోకర్ మహాశయుడు పిల్లను పూటూరు త్రిప్పుతున్నాడు, బిజినెస్ సాగి పోతున్నది! ఔరా? ఏమి నాగరికసమాజ మిది.

ఏది సత్యం, ఏదసత్యం

ఏ ది న్యా య ం, ఏదన్యాయం— అనే మీమాంస పొయింది. పుచ్చిపోయి పుగు గులుపట్టి మేడిపండువలె గోచరిస్తున్న నేటి మన స్వాతంత్ర్యానంతర భారతీయ సమాజ జీవితంలోని చీకటికోణాలు గోచ రించి మనస్సును కల్లోలపరిచాయి.

వేశ్యలు, లాడ్జిలు, బ్రోకర్లు, పానులీలు- ఇదంతా వొక చీకటి పరిశ్రమలా వెలిగి పోతూ పర్చుకుని పోతున్నది మన నగ రాల్లో, పట్టణాల్లో! రష్యాలో 70-80 ఏళ్ల నాటి వేశ్యాలోలత్వాన్నిగూర్చి, అలెగ్జాండర్ కుప్రిన్ అనే ఆయన వ్రాసిన భయంకర మైననవల 'యమా ది పిట్'(యమకూపం) లోవలె నేడు భారతదేశం తయారైందా- అన్పిస్తున్నది. ఇప్పుడాసోషలిస్టు సమా జాల్లో వే శ్య ల్ను చాలామటుకు లేకుండా చేశారనేమాట వినబడ్తుంటుంది.

మనమూ సోషలిస్టులమే- నేటి మన నగరాల్లో వినబడే కనబడే దృశ్యాలా? హైద్రాబాదులో పెద్దలుదిగే వొకానొక హోటల్లోకి రాత్రి పొక్కింటికి ఎట్లలేదన్నా ఐదారుడజన్లకు తక్కువలేకుండా వళ్లమ్ము కునే అమ్మాయిల్ను తెస్తుంటారట. ఆ సదరు హోటల్ గదుల్లో మొత్తం నెల పొక్కిం టికి ఖాళీ అయిపోయే పదివేల బ్రాందీ సీసాలను పి రు క పో యి అమ్ముకునే వ్యాపారంకూడా వుందట!

పెన్నదాటి నెల్లూరుకు ప్రవేశిస్తుంటే జాతీయ రహదారిగట్టున భా రు లు తీ రి న గుడిసెల్లో నుండి స్వాగతమిచ్చే-

'అదిగో ఆ వీధియందే
బాధవంటి ఆడవాళ్లు
కడుపుకొరకు వ్యాధులమ్మి
బ్రతుకుచున్న అంగళ్లు'

వీళ్లను పోషిస్తూవున్న మనసమాజం!- ఏమనాలి దీన్నంతా? —నిహిలిస్ట్.

లబో దిబోలు

(2వ పేజీ కొరవ)

అంటే 15 ఏళ్ళనాటి సంగతన్నమాట! అతనికి రావల్సిన ప్రావిడెంట్ ఫండ్‌లో నుండి- ఆడిట్ ఆబ్జెక్షన్స్ ఏ వైనా వ స్తే ముందు జాగ్రత్తకోసంగానట- రూ 200 లు విగబట్టినారు. ఆ విగబట్టిన మొత్తాన్ని ఇప్పటివరకూ ఇవ్వలేదు. 1968 సంవత్స రంలో లాయర్ నోటీస్ ఇవ్వగా, ఆడిట్ ఇంకా కాలేదనో, ఆబ్జెక్షన్సేవో వున్నాయనే జవాబు కొంతకాలం తర్వాత వచ్చింది. అది తే లే దె ప్పు డు? డబ్బు వచ్చేదెప్పుడు? అయినా ఆడిట్ ఆబ్జెక్షన్సూ, పి. ఎఫ్. డబ్బుకూ సంబంధమేమిటో మరి!

అది ఒకటి-ఇంకొటి వినండి: జి. రామ చంద్రయ్య అనే తెలుగుపండిట్ రిటైర్ అయ్యి 10 సంవత్సరాలు,అవును-అక్షరాల పదిసంవత్సరాలైంది. ప్రావిడెంట్ ఫండ్ వడ్డీక్రింద దాదాపు 1500 రూపాయలుం టుందని వొక కసిన అంచనా. పాపం, జి. ప. ఆఫీసుచుట్టూ ప్రతినెలంతకాలం కాళ్లకు బలపం కట్టుకుని తిరిగితిరిగి వేసారి పోయాడు. ఐనంతా ఆవేసటతోనేమో- ఆయన చనిపోయికూడా నేటికి సంవత్స రంన్నర కావస్తున్నది. ఈనాటికికూడా వారికి చెందవల్సిన పైకం అందులేదు. ఈ సోషలిస్టు పరిపాలనలో ఇట్లాంటివి జరుగు తున్నాయంటే మీరొంట్లు నమ్మరేమో. ఇవదేళ్లకాలానికి బ్యాంకురేటు వడ్డీ $7\frac{1}{2}$ శాతం లెక్కవేసిచూచినా ఆ 1500 లకు ఇంకెంత చేరుతుంది.

జి. నరసింహాశర్మ అనే మరో తెలుగు పండితుడు రిటైర్అయి సంవత్సరన్నర అయింది. జి. ప. వారికి ఎన్నిఅర్జీలు పెట్టు కున్నా ప్రావిడెంట్‌ఫండ్ డబ్బు దమ్మిడీ రాలేదు. కట్టిన లెక్క కూ డా చెప్పిన పాపానపోలేదు. పి వదిసార్లో సెక్రటరీ వద్దకువెళ్లి త న గో డు చెప్పుకున్నాడు. పోయినప్పుడల్లా ఇదిగో వ ది ది నా ల్లో పంపుతామంటారు. కానీ పంపలేదు. ఇది ప్రావిడెంట్‌ఫండ్ సంగతిమాత్రమే. ఇక పెన్షన్ కాగితాల కదలికసంగతి చెప్పలేం.

ఇంతటి దౌర్భాగ్యమైన పరిపాలన మరో దేశంలో జరిగివుండడానికి ఆస్కారంలేదు. నేనూ వొక రిటైర్డు టీచరు కొడుకుగా పడ్డ యాతన చెప్పుకోవాలంటే బోలెడంత వుంది! కాని వీళ్లగోడు ముందర నాదెంత అనిపిస్తుంది! అయినా లబోదిబో మంటూ నెత్తినోరూ బాదుకోవడమేనేమో మా తల వ్రాత! మా లబోదిబోలు బాపే నాధుడే కనపడ్డంలేదు. అయ్యా! కొత్త జి. ప. ఛే. గారూ! సీవైనా ఈ దౌర్భాగ్యపు పరిస్థితిని కాస్తయినా చ క్క ది ద్ది పుణ్యంగట్టుకో వయ్యా గోపాలకృష్ణా!

—ఒక బాధితుడు

జనవాణి

(2 వ పేజీకొరవ)

పేర్కొన్నసమస్యల మాసెత్తరేమి? నిజమే, పత్రికల కెక్కించినంత మాత్రాన పరి ష్కారంకావు సరే; మరి యీ 'అసోసియే షన్లు' నడిపే 'పిరోచిత పుద్యమాల' వల్ల నైనా అయితే చాలు. ఆ మాత్రానికి సమ స్యల్ను వదిలేసి, పేర్ల ప్రస్తావనెందుకు? పై లేఖలో వెలిబుచ్చినట్లు వుపాధ్యాయుల సమస్యల నన్నింటినీ జి. ప. ఉద్యోగులు సానుభూతితో పరిశీలిస్తున్నా రన్నారుగా! ఇక్కడ మళ్లీ సమస్యలున్నా యంటున్నారు. ఏదినిజము? —సం॥)

▲

డిపాజిట్ ఫీజు తిరిగి ఇవ్వలేదు!

కావలి జి. ప. హైస్కూలులో మేము 12 తరగతి పుత్తీర్ణులయ్యాము. 9 తర గతిలో వున్నపుడు ప్రాక్టికల్స్ ఫీజుక్రింద కాషన్ డిపాజిట్ 15 రూపాయలు మా నుండి వసూలునేశారు. 12 త ర గ తి పాసైనపిమ్మట తి రి గి ఇచ్చేయడం ప్రతి సంవత్సరం జరుగుతున్నదే. ఈ సంవ త్సరం మా కట్టా ఇవ్వలేదు. హెడ్మాస్టరు దగ్గరకు పన్నిసార్లో పోయాము. జి. ప. నుండి ఇంకా రాలేదని చెప్తున్నారు. కొం దరు ఈ డబ్బుకు జి. ప. కు సంబంధం లేదని చెప్తున్నారు. జాప్యానికి కారణం ఏమిటి? మా డిపాజిట్ వాపసు కాకుండ దానికి కారణమేమిటి?

—ఒక విద్యార్థి.

▲

ఏడు నెల్లయినా ప్రయిజులు లేవు!

ఈ సంవత్సరం ఫి బ్ర వ రి లో మైకా మైన్స్ వెల్‌ఫేర్‌ఫండ్‌వారు మైకా కార్మికు లకు స్పోర్ట్స్‌గేమ్స్ పోటీలు జరిపినారు. ప్రతిఏటా జరిపిన నెలా రెణ్ణెళ్లకల్లా గెల్చిన వారికి ప్రయిజులిచ్చేవారు. ఈ సంవత్సరం ఇంతదాకా ప్రయిజులిచ్చిన పాపానపోలేదు. తొమ్మిదోనెలకూడా అంతం కావొస్తున్నది. వెల్‌ఫేర్‌ఫండ్‌లో బోలెడంత డబ్బు ఖర్చు గాకుండా మూలుగుతుంటే ప్రయిజులివ్వ చేందుకు ఏమి ఇబ్బంది?

కలిచేడు —భాషా.

▲

ఆహా! ఏమి పరీక్షలు

ఢిల్లీలోని 'యునైటెడ్ స్కూల్స్ ఆర్గ నైజేషన్'వారి యాజమాన్యాన ఏటా 'జన రల్ నాలెడ్జి' శీర్షిక క్రింద ప్రతి జిల్లా స్థాయిలో స్కూలు పిల్లలకు పరీక్షలు పెట్టి, అందులో కృతార్థులైనవారికి 'యోగ్యతా పత్రాలు' పంపే తతంగమొకటి జరుగు తున్నది.

పరీక్షతేది ప క్షం రో జు ల ముందు మాత్రమే తెలిపారు, చదువుకోడానికి వ్యవధిలేదని లబోదిబోమన్నా ఆయా స్కూళ్ళ వుపాధ్యాయులు-తాము జవా బులు హాలులో చెప్తామని ధైర్యంచెప్పి, పొక్కొక్కరివద్ద బలవంతంగా రు.1-50లు రుసుంకింద వసూలు చేసారు.

ఇక పరీక్ష సమయంలో ఉపాధ్యా యులు కూడబలుక్కుని వాళ్ల వాళ్ల విద్యా ర్థుల్ని కాపీ కొట్టించడం, చిట్టాలను, గైడ్లను అనుమతించడంవంటి అసందర్భాలు జరి గాయి. పబ్లిక్ పరీక్షలకన్నా అధ్వాన్నం. ఛీ! ఛీ! ఎందుకీ పరీక్షలు! పోయిన ఏడు నెల్లూరు విశోదయ మీడియం స్కూల్లోను, ఈఏడు మూలపేట ప్రభుత్వ ట్రయినింగ్ స్కూల్లోను ఈ అసందర్భాలు సంభవించ డం శోచనీయం. ఈ పరీక్షల ప్రహసనం ఆకఆపితే మంచిది.

నెల్లూరు —ప్రత్యక్షసాక్షి.

ఈవారం విశేషాలు

(2వ పేజీకొరవ)

ఉత్తరప్రదేశ్—బీహార్

అక్టోబరు 6 తేదిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. చరణ్‌సింగ్ విశ్వాసానికి ఇందిరాకాంగ్రెస్ త్రిపాఠీయులు తిలోదకా లిచ్చేట్లున్నారని వుందంటున్నారు విషయజ్ఞులు. ఒకరుపోతే ఇంకొకరు కలవకూడదా ఏం? ఈ మూడువారాల్లో ఎన్నిమార్పులైనా జర గొచ్చుగదా. చరణ్‌సింగ్ చి క్కు లు గట్టెక్కవచ్చుగదా!

బీహార్ మిశ్ర మ మంత్రివర్గంనుండి జార్ఖండ్, హుల్ జార్ఖండ్ మంత్రులిద్దరు వైదొలగిపోతామని ముఖ్యమంత్రి దరోగా ప్రసాద్‌రాయ్‌ను బెదిరిస్తున్నారు. ఈ నెల 6 తేదిన్నే కొత్త బీహార్ మంత్రిగా నియ మితుడైన జుగల్ కిశోర్ అనేఆయన కారు ప్రమాదంలో మరణించారు పాపం.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

Lions Cycle Meet

on Oct. 18th '70

There will be a CYCLE RACE on Sunday Oct. 18th on the Nellore - Podalakur Road. Total Distance to be covered : 18 Miles

I Prize: Raleigh Cycle.
II Prize: Philips Bahadur Transistor.
III Prize: Brite Picnic Set.

All men above 18 years are eligible For entry forms and details contact:

Secretary,
Dr. A.V.S. RAMAMURTHY
Stonehousepet, Nellore-2.
Phone: 822.

దున్నపోతు వేలం

ఆత్మకూరు తాలూకా కరటంపాడు గ్రామపంచాయతీ బందిలదొడ్డిలో 1-9-70 తేదిన తోలబడిన చక్కని కొమ్ములు, నల్ల దున్నపోతును, ఇప్పటివరకు విడిపించు కొనుటకు ఎవ్వరును రానందువలన సదరు దున్నపోతును 30-9-70 తేది ఉదయము 9 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ మునందు బహిరంగముగా వేలంవేయబడు నని ఇందుమూలముగా తెలియచేయడ మైనది.

పి. రామమూర్తి,
గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కరటంపాడు, ఆత్మకూరు తాలూకా,
నెల్లూరుజిల్లా.

గుంటూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

T. A. 4 of 68 I. A. 543 of 70

వెంపోటి వెంకటరత్నం —పిటీషనరు, (అపిలెంటు).

1. శిరికొండ దశరథరామశాస్త్రి, సాకిన్ ఆత్మకూరు 4. యీదూరు కుమారదేవు సా॥ తాడికొండ 8. శిరికొండ గంగాభవా నమ్మ సా॥ నాగార్జున సాగర్ కెనాల్స్ —రెస్పాండెంట్లు.

ఈ నెంబరు పిటీషనరు 3-వ రెస్పాం డెంటు చనిపోయినందున వా ర సు లు గా చేర్పించవలసిందిగా పి టీ ష న్ దాఖలు చేయగా కోర్టువారు మీ ఆక్షేపణలు నిమి త్తము 28-9-70 తేది వా యి దా వేసి యున్నారు. గనుక మీకు ఆ క్షే ప ణ లు వున్నయెడల సదరు వాయిదానాడు హాజరై తెలియపర్చుకోవలెను.

—కె. కృష్ణకిషోర్, అడ్వకేటు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 70 of 70 Sc. 236 of 69

మునసామి —డిక్రీహోల్డరు.
లక్ష్మయ్య —జెడ్జిమెంటు డెట్టరు.

పై దావా డిక్రీబాకీకిగాను జె. డి. కి బాధ్యమైన భూములను వేలం వేయుదురు. వేలము షరత్తులు నిర్ణయించుటకుగాను 13-10-70 తేదికి వా యి దా వు న్న ది. లక్ష్మయ్యకు ఆక్షేపణలున్నయెడల కోర్టులో తెలుపుకోవచ్చును. లే ని యె డ ల ఎక్సు పార్టీగా తీర్మానించబడును,

—వి. రఘునాథరెడ్డి, అడ్వకేటు.

షాపులు, సంస్థల యజమానులకు హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్ షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు ఆక్టు 1966 మరియు రూలు 1968

పై చట్టములోని సెక్షను 3, 3A ప్రకారం ప్రతి దుకాణము, ప్రతిసంస్థ యజ మానులు రిజిస్ట్రేషనుఫీజు, లేక రిన్యూవల్ ఫీజు చెల్లించి ఆప్లికేషన్‌ఫారం A లేక AA తోసహా నెల్లూరు లేబర్ ఇన్‌స్పెక్టరువారి కార్యాలయానికి యీ నెల 30 తేదిలోగా చేర్చవలెను. అట్లుచేర్చని యజమానులు రూ. 1 కట్టవల సినవారు రూ. 5 లున్ను, రూ. 3 లు కట్టవలసినవారు రూ. 10 లు పెనాల్టీగా చెల్లించవలెను. అప్పటికి కట్టనివారు సెక్షను 54 (2) ప్రకారం శిక్షార్హులగుదు రని తెలియచేయుచున్నాము.

లేబర్ ఇన్‌స్పెక్టర్ - నెల్లూరు.

జనరల్ నోటీసు

★

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా:

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా తరుణవాయి గ్రామ కావురస్తులమన్ను మా కక్షిదారుడు అయిన మర్రి రమణయ్య కుమారులు (1) రవీంద్రయ్య, (2) శ్రీనివాసులు మైనర్లు అయినందువల్ల గార్డియన్ తల్లి మర్రి వజ్రమ్మ మాకు సంజాయిషీ ఇవ్వడంలో,

మా కక్షిదారులు 1, 2 ఆసామీలమన్ను, వారల తండ్రి అయిన మర్రి వెంకయ్య కుమార్తె రమణయ్య కాయింటు కుటుంబ సిబ్బెర్, సదరు మర్రి రమణయ్య తన సోదరులతో వారం కాయింటు కుటుంబ ఆస్తులను వందుకొనగా, తన భాగమునకు రాండి నటువంటి కుటుంబఆస్తి అవగా తనవాయి గ్రామంలోని మాగాణి, మెట్ట భూములు, యిల్లు వాకిళ్లంగం వశువుల కొట్టాం వగైరాలు, మా కక్షిదారులతో సహా మర్రి రమణయ్య సమీస్తిన అనుభవించుకొనుచున్నారనిన్ని. సదరు ఆస్తులలో మా కక్షిదారులకు సమీస్తిన 2/3 వ భాగం కల్గివుండివున్నదనిన్ని, మా కక్షిదారుడు తండ్రి అయిన మర్రి రమణయ్య చనిపోవుటకి 3 సంవత్సరములముండి క్రాగుడుకు అలవాటై కుటుంబ పెత్తనం సరిగా చేయక, తమ కుటుంబ ఆస్తులను దక్కగా కాపాడుకొనక, తన క్రాగుడుకుగాను, యితరులవద్ద అప్పుతిసుకొనుమరి దస్తావేజులు వ్రాయించియిస్తున్నట్లు తెలియవచ్చుచున్నదనిన్ని, మా కక్షిదారుల కుటుంబ అవసరములకు యితరులవద్ద అప్పుచేయవలసిన అగత్యంలేదనిన్ని.

ఇనుక పై సందర్భములలో, మా కక్షిదారుల తండ్రి మర్రి రమణయ్య క్రాగుడుకుగాను, మరి యితర వ్యసనములకుగాని ఎవ్వరుగాని, అప్పు యివ్వడంగాని చేయరాదనిన్ని, యివ్వబోతే తను అప్పుచేసినవుండినను అది మా కక్షిదారులను బద్దగించదనిన్ని, సదరు మర్రి రమణయ్య మా కక్షిదారుల గార్డియన్‌కు తెలియకుండా ఎవరి వైనా కుటుంబఆస్తిని తాకట్టుపెట్టుటగాని, విక్రయించుటగాని, అన్యాక్రాంతములుచేసినను, దస్తావేజులు వ్రాయించి యిచ్చినను, అట్టివి మా కక్షిదారులను బద్దగించదని యిందుమూలకముగా తెలియజేయడమైనది.

ఉడాలి సుబ్రహ్మణ్యం
అడ్వకేటు,
కోవూరు - 15-9-70.

కోవూరు డి. ము. కోర్టులో

I. A. 473/70 O S. 210/69

District Collector, Nellore Represented by The D. C. T. O. Kovur —పిటిషనరు (వాది)

రెసాది పాండురంగారావు వగైరాలు —రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

జనరల్ నోటీసు

పిటిషనరు యీ నెంబరు క్రెడిటార్సు అందరి తరపున రెవరెండెబిల్ రెసిడెన్సితో పిటిషన్ దాఖలుచేసి యున్నందుకు దామరమడుగు గ్రామకావురస్తులు యివరికైనా అక్షేపణలున్న యెడల వాయిదా అగు 26-9-70 తేది పగలు 11 గంటలకు తెల్పుకోవలెను లేనియెడల ఎక్సపార్టీగా తీర్మానించబడును.

-బి. వి. రమణారెడ్డి
పిటిషనరు అడ్వకేటు.

కథ

పాపభయం

ఇందుకూరు బాలకృష్ణారెడ్డి

సంధ్యాసమయపు చిరువెలుగులో అరుణకాంతి వులుముకొన్న ఆకాశపు అందమునుచూస్తూ ఉలిక్కిపడ్డారు రామనాథం మాస్టారు. ముందుగానే మాస్టారుకు రక్తవర్ణమంటే తగని భయం. ఇప్పుడా భయం అంతకంతయింది.

ఉన్నట్టుండి నిశ్శబ్దాన్ని ఎవరడం మొదలెట్టింది. ఉలిక్కిపడ్డారు మాస్టారు. గుండెలు గుబేలు మన్నాయి.

అంతదాకా ధైర్యంగా వుంటున్నాను—అనుకుంటున్న మాస్టారు గుండె గూటిలోకి ఒక్కసారిగా భయం దూరబడి, గిలిపెట్టడం మొదలెట్టింది. ఆప్రయత్నంగా మాస్టారి కాళ్ళు తడబడ్డాయి. నన్నగా వణుకు పుట్టుకొచ్చింది. గబగబా అంగవేయాలనుకొన్నకాట్టు, అంతకంతకూ తడబడ్తున్నయ్. గుండెలోని భయం కళ్ళగుండా చూడ్డం ప్రారంభించింది. పాపం చేసేముందుగాని, చేసేటప్పుడుగాని లేనిభయం రామనాథంగార్ని పిశాచిలా ఇప్పుడు పట్టుకొంది.

అడుగులు అప్రయత్నంగా పడుతున్నా, మాస్టారికి గాలిలో తేలిపోతున్నట్లుగావుంది.

మాస్టారు నడుస్తున్నాడు.

తన అడుగుల్లో మరెవరో అడుగులేసి నడుస్తున్నట్లు, వెనగ్గా తనపై ఎవరోపడి గబ్బిగా పట్టుకున్నట్లు—ఎన్నెన్నో ఊహించుకొని తల్లడిల్లిపోతున్నాడు. అయినా ఆ క్షణంలో వెనుదిరిగిచూచే ధైర్యంకూడా లేదు అతనికి.

మాస్టారు నడుస్తున్నాడు.

నడకనిండా తడబాటు, తడబాటువల్ల తూలుతున్నట్లుగా దేహం.

నిజానికి మాస్టారు తాగలేదు. ఇప్పుడేగాదు ఎప్పుడూ తాగరు. కాని ఇపుడతన్ని చూచినవాళ్లు తాగుబోతనుకొంటారు.

అంతటి పరిస్థితిలోను మాస్టారికి తనమీద తనకు అసహ్యం వేసింది ఓక్షణం పాటు.

ఏమైనా అది తను పాపపు పనిచేశానే అన్న భావనవల్లకావచ్చు లేదా తన పిరికి తనంవల్ల గావచ్చు.

అతను నడుస్తున్నాడు, పాపాల బరువును చేతులుమార్చుకుంటూ మోస్తున్నాడు.

ఇంతకంటే బరువుల్ని ఎంతో అవలీలగా మోసినగల మాస్టారికి ఇది ఎంతో బరువుగావుంది.

నిశ్శబ్దాన్ని భేదిస్తూ కర్కశంగా పోలీస్ కానిస్టేబుల్ హూదినదితిల్, దాని వెనుకనే 'ఆగు' అన్న బొంగురపోయిన గొంతుకతో గద్దించిన శబ్దం.

రామనాథంగారి గుండెలు ఒక్కసారిగా ఆగి, దడదడా కొట్టుకున్నాయి. కళ్ళు తిరిగిపోతున్నట్లుగావుంది. ఏదో చెప్పాలనుకొంటున్నాడు..... కాని గొంతు పెగిలి మాట రావడంలేదు. ఎక్కణ్ణో తనలోపల ఎవరో కీచుగొంతుతో అరిచినట్లు చిరుచెమటలు పోస్తున్నాయి. బలవంతాన వణుకును అణిచిపెట్టే ప్రయత్నం సఫలం కావడంలేదు.

మాస్టారు ఓక్షణం ఆగారు.

అయినా 'నన్నుకాదులే' అని సరిపెట్టుకొంటూ, ఠీపీరి విగబట్టి రెండడుగులు వేశాడు.

'ఏయ్... నిన్నే. ఆగు... ఆగు'

ఈసారి కేకతో అప్రయత్నంగా ఆగారు మాస్టారు.

దేవుడన్నా, దెయ్యాలన్నా మాస్టారుకు ప్రత్యేకించి ఏ అభిప్రాయమూలేదు. ఉన్నా యంటే, 'వున్నాయ్'; లేదంటే, 'లేదు', కాని యీ క్షణాన పూర్తిగా అస్తికుడు అతను. మనసులో కోటిదేవుళ్ళకు క్రొక్కాడు. తనకు తెలిసిన ప్రతిదేవుణ్ణి పేరుపేరునా పరామర్శించి, ముడుపు కడతానన్నాడు.

మాస్టార్ని రానుకొంటూ ఓ సైకిల్ దూసుకెళ్ళింది. కేరియర్‌మీద మాడ్చున్న కుర్రాడు విలాసంగా సిగరెట్‌పొగ పీల్చి వదులుతున్నాడు. వెనగ్గా వగర్చుకుంటూ పరిగెత్తికొచ్చిన రోడ్డురోలరులాంటి కానిస్టేబుల్ 'రాడివెధవలు', అంటూ నన్నగా తిట్టుకొంటున్నాడు.

పోలీస్ ఆగిపోయాడు...

మాస్టారు ముందుకడుగేశాడు 'దేవుడికి ధన్యవాదా లర్పిందుకొంటూ'... అయినా అతని మనస్సు పీకుతూనేవుంది.

'పాపం చెయ్యగూడదు' అని మాత్రమే తెలుసు మాస్టారికి. అందుకే తనకు తెలిసి ఏ పాపమూ చెయ్యలేదు.

నేడు పరిస్థితులు పాపాన్నిచెయ్యమని ప్రోత్సహించాయి.

అసలు పాపంలో ఇంత పిరికితనముంటుందని తెలియదు, బహుశా ముందుగా తెల్సుంటే చేసేవాడుగాదేమో?

అయినా అనుభవాని కొచ్చేసరికి, 'చేతులు కాలిననక...' అన్న పరిస్థితికి వచ్చేశాడు.

అతను నడుస్తున్నాడు.

నడకనిండా భయం. అసలు మనసంతా భయం.

వెనగ్గా ఎదో 'ఠీపో', 'కాకో' వస్తున్న శబ్దం. మాస్టారు భయంతో ఓక్షణంపాటు కళ్ళుమూసుకొన్నాడు. రకరకాల ఆలోచనలు మనిషినీ, మనస్సును పెరుక్కుతింటున్నాయి. పోలీసులు... పోలీసులు తన్ను పట్టుకొంటారు... పాపానికి శిక్ష... మాస్టారికి పిచ్చిపట్టినట్లయింది. వెర్రిగా చూచాడు.

వేగంగా దూసుకపోతున్న ఈపు రేపిన దుమ్ము...

కళ్ళనులుముకొని, కాలు ముందుకెయ్యబోయిన మాస్టారు ఆగారు. ఆ పీడి బివర్లో పోలీస్ స్టేషన్ ఒకటి వుందన్న విషయం మెరుపులా గుర్తుకొచ్చింది.

ప్రక్క సందులోకి నడిచాడు. మాస్టారికి ఎదురువస్తూన్న 'దింపిరిగడ్డంతో, దిరిగిన గుడ్లతో, లోతుకుపోయిన కళ్ళతో, దీన మైపచూపులతో, ఎండినదేహంతో, చేతిలో చిప్పతో ముష్టివాడు.'

అసలు వీడు ముష్టివాడేనా?... కొంప దీసి వీ సి. ఐ. డి యో కాదుగదా.

ఆ ఊహతో ఓ లిప్తకాలం తల్లడిల్లిపోయారు మాస్టారు.

కొందరు గూఢచారులు వేషాలువేస్తే, వాళ్ళని సృష్టించిన బ్రహ్మదేవుడి ముందు నిలిపినా ఎవరైందీ కనుక్కోలేక తికమక పడకాడంట—ఎవ్వడో చదివిన విషయం గుర్తుకువచ్చింది మాస్టారికి.

ఓక్షణం... తిరిగి వెళ్ళిపోదామా అనుకొన్నాడు. అయినా తన వాలకం చూచి మరింత అనుమానించవచ్చని ముందుకడుగేశాడు.

రకరకాల వూహలు తొలుస్తుంటే, దిగబారిన గుండెలతో, ఎగబారిన భయంతో నడుస్తున్న మాస్టారు; తనను దాటివెళ్ళిన విచ్చగాట్లిగాని, బేరువయిన ఇంబనిగాని గుర్తించేస్థితికి వచ్చేలోగా, తన యింటి గడపదగ్గరకు వచ్చేశాడు.

మాస్టారిలో అంతదాకా నిద్రాణమైన ధైర్యం మేల్కొందా అన్నట్లు, ఒక్క అంగలో గడపట్లు దాటేసి గుమ్మంలోకి వచ్చిపడి, వీధితలుపు ముందుకేసి, అలసిపోయిన తనువును తలుపుకానించి, గట్టిగా శ్వాసతీసుకోబోతున్న మాస్టారు స్థాణువులా అయిపోయారు... తనకెదురుగా...

అంతగా మాస్టార్ని భయపెట్టిన కాలం బహుశా ఇంతవరకూ అతని జీవితంలో లేదేమో!

తనకెదురుగా నిలబడి 'పాపీ! ఇంతటి తుచ్ఛమైనపని చెయ్యడానికి సిగ్గెలా చేతులాడాయిరా, నా కడుపున చెడబుట్టావా' అని నిలదీసి అడుగుతున్నట్లు గతించిన పోలీస్ ఆఫీసర్ దుస్తుల్లోవున్న తండ్రి నిలువెత్తు ఫోటో. అది కేవలం చిత్రమేనని, జీవంలేనిదని తెలిసినా; అయిన తన కెదురుగా నిలది నిలదీసి అడుగుతున్నట్లు తల్లడిల్లి పోయాడు మాస్టారు.

ఆ స్థితిలో మాస్టార్ని చూచిన తాయారమ్మగారు మొదట నిర్ఘాంతపోయి, అంతలోనే తెప్పరిల్లి అంతకంటే ఆశ్చర్యపోయింది.

తన ముప్పైఏళ్ళ సాంసారిక జీవితంలోను ఆమె ఏనాడూ తనభర్తని స్థితిలో చూచి ఎరగదు పాపం!

ఇద్దరిలోకి మాస్టారే ముందుగా తేరుకొన్నారు. మొదటిసారిగా ఎదుటనున్న అర్ధాంగిముందు సిగ్గుపడ్డాడు. ధోపిలా తలవంచుకొని మెల్లగా అడిగాడు: 'తాయారూ! నాకోసంఎవరన్నావచ్చారా?'

ఆశ్చర్యాన్నుండి పూర్తిగా తేరుకొని తాయారమ్మ అలవాటుగా 'ఎవరూ రాలేదండి!' అనబోయి, తడబడుతూ అంది:

'గో...పాలం వచ్చివెళ్ళాడండి'

'అడిగాడు పో...లీ...సు...లు... పో...లీసు లెవరన్నా వచ్చారా'—మాస్టారి గొంతు ఫీణంగావలికింది. మనిషిలోపాటు గొంతుకా తడబడింది.

'పోలీసులెందుకొస్తారండి' అందోళనతోను, ఆశ్చర్యంతోనూ నిండిపోయింది ఆవిడ మనస్సు.

మాస్టారికి బిరెత్తుకొచ్చింది.

'అడిగేదొకటి... చెప్పేదొకటి. పెద్దవయోడి అర్గ్యుమెంటులు...ఛీ! ఛీ!'

అర్థంకాని మాస్టారి చిరాకుకు తెల్లబోతూనే, మెల్లగాఅంది 'ఎవరూరాలేదండి.'

అంతే మాస్టారికి ఆనందసాగరంలో మునిగిపోతున్నానా అన్నట్టనిపించింది. 'ఎవరన్నావస్తే, ఉదయంనుండి బాగాలేక పడుకొనివున్నారు, రేపు రమ్మనిచెప్పు.' ఏదో చెప్పాలనుకొన్న ఆమె గొంతు పెగిలిరాకముందే, ప్రక్కగదిలో దూరి మాస్టారు తలుపేసుకున్నాడు.

అశాంతితో నిండిన మాస్టారి మనస్సు కుదుటపడేసరికి మరో అయిదు నిముషాలు దొర్లిపోయ్యాయి. తరువాత అయిన మనస్సు మొదటిసారిగా పీటీ వర్కుమీదకు వెళ్ళింది.

ఇరవై సంవత్సరాలక్రితం, ఇంతసేపు 'వర్క్' బోలికి వెళ్లకుండా రామనాథం కాలం గడిపాడంటే, అయన్ను ఎరుగున్న ఎవ్వరూ నమ్మరు.

వర్కుపాలుకు నవులుతుంటే సరిగ్గా ఇదే ఆలోచనవచ్చి ముసిముసిగా నవ్వుకున్నారు మాస్టారు. తరువాత తనుబడ్డ యమయాతనలాలాకు సంఘటనలు ఒక్కొక్కటే గుర్తుకురా నారంభించాయి.

'ఈ దేశంలో నిజాయితీగా బ్రతకాలంటే భయపడాలిగాని, అవినీతి కేంది భయపడేది' అన్న మాట రాగానే మాస్టారికి పెద్దగా నవ్వువొట్టుకొచ్చింది.

నవ్వులోపాటు నొట్లోని వర్కుముక్క గొంతుకలో పడటంతో పొరపొచ్చు కొచ్చింది. అతి ప్రయత్నంమీద ఆపుకొన్నారు...

మాస్టారి కళ్ళనిండా నీళ్ళు;

ఆ పొర మాటున పాతజ్ఞాపకాలలలు.

ఎదిగిన ఆడపిల్ల; పిల్లను పరాధీనం చెయ్యాలంటే కాసులు కుమ్మరించాలి. సమంగా తనవే కరువయ్యాయి. బాకీరిగిపోయేలా తిరిగినా గుంటెలమీద కుంపటి అణుమాత్రం తగ్గలేదు. 'దానికట్నం లేనుండా ఏ అవర్ణవాడో, అబ్బయయుడో వివాహం చేసుకొంటే ఎంత బాగుణ్ణు' అన్న వూహతో ఆశలంకురింపచేవి కాని అవర్ణవాడిని ఆకర్షించగల అందంతన కూతురికి లేదన్న విషయం బ్లడ్‌కి రాగానే, మాస్టారికి తనపైతనకే అసహ్యంవేసేది, అలాంటి కూతుర్ని కన్నందుకు అందునా కాసులులేని బడివంతులుగా బ్రతుకుతున్నందుకు తనమీద; అందంగా పుట్టనందుకు, చదువు వంటబట్టించుకోనందుకు కూతురి మీద; అలాంటి కూతుర్నిచ్చిన దేవుడిమీద; (ఇలాంటి సమయాల్లో మాస్టారి మనస్సు దేవుడనేవాడున్నాడు అన్న వైపే మొగ్గచూపుతుంది) కోపం వచ్చిన నన్నిపేశాలం లేకపోలేదు.

బి. వి. సెకండ్‌క్లాసులో పాసయినా, లైబ్రరీ సైన్సులో డిప్లొమా పొంది ఉద్యోగం చేసినకొడుకు. 'సిహార్సు' చెయ్యగలపెద్దలుతనకందుబాటులోలేరు; మిగిలిన అస్త్రంగా ఎవడికో ఒకడికి ఇంత 'తినిపిస్తే' సరి. కాని తనకే తనబాధకిలేని మాస్టారు పైవాళ్ళ అవసరాలు ఎలా తీర్చగలడు?

ఇలా బాధల బరువుతో క్రుంగిపోతున్న మాస్టారికి ఓనాడు దిక్తరం ఒకటి వచ్చింది. దాని సారాంశమేమంటే: 'మాస్టారూ! మీరు బాధల్లో వున్నారని తెలిసింది. మీ బాధల్ని బోగొట్టే అదృష్టం మిమ్మల్ని వెతుక్కొంటూవచ్చి అహ్వానిస్తూంది. ఆ అహ్వానాన్ని అందుకోవడం మీ చేతుల్లోనే వుంది.' అందులో వలానిరోజు, వలాని పోట మా స్టార్ని కల్సుకోమని కూడ సూచించివుంది.

మొదట యీ ఆకాశరామన్న ఉత్తరాన్ని మాస్టారు అనుమానించకపోలేదు, ఇందులో ఏదో మోసం వుంటుందని.

''అయినా నాదగ్గరేముంది మోసగించడానికి'' అని అనుకోవడంతో మాస్టారు తన అదృష్టం ఎలాంటిదో తేల్చుకోవాలను కొన్నారు.

అంతా విన్న మాస్టారు, ''నేనింత మోసానికి దిగజారలేను'' అన్నాడు.

అంతటితో ఆ వ్యక్తి వదలలేదు మాస్టార్ని. నీతిమీద, న్యాయంమీద విన్న ఉపన్యాసాన్నిచ్చిపడాడు. మున్సిపల్ చైర్మన్ నుండి ముఖ్యమంత్రిదాకా తూర్పార పట్టాడు, వాళ్ళవెనుకవున్న అవినీతిని విడమర్చిచూపాడు.

''అసలు దీన్ని మోసం అంటే నేనొప్పుకోను మాస్టారూ, మోసందాది, వ్యాపారం'' అన్నాడు దివరికి.

ఆశకొద్దీ మాస్టారు కొద్దిగా మెత్తకాగా 11 వ పేజీలో



ఉత్తర కార్తె

సెప్టెంబరు 27 తేది పగలు 3-54 గం. వరకు ఉత్తరకార్తె యుండును.

మహాలయపక్షం

సెప్టెంబరు 30 తేది వరకు మహాలయ పక్షములు యుండును.

సెప్టెంబరు తిథులు

19	శని	పంచమి	ఉ 8-33 గం వ. భరణీ మహాలయం
20	ఆది	పంచమి	ఉ 7-28 గం వ.
21	సోమ	షష్ఠి	ఉ 6-59 గం. వ.
22	మంగళ	సప్తమి	ఉ 6-51 గం. వ. మధ్యాష్టమి, వ్యతీపాన్యమహాలయం
23	బుధ	అష్టమి	ఉ 7-12 గం వ.
24	గురు	నవమి	ఉ 8-04 గం వ.
25	శుక్ర	దశమి	ఉ 8-18 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

బ్యాంకాక్‌లో 'జగజట్టీలు' అరెస్టు!

(కొలను బ్రహ్మానందరావు)

జగత్ కిలాడీలు, జగజ్జెట్టీలు చిత్రాలను నిర్మించిన విశ్వేశ్వరరావు, రాఘవ, కెమెరామెన్ కన్నప్ప ఎక్స్‌పో-70 చూచి అక్కడినుండి ప్రపంచ పర్యటనకు బయలుదేరారు క్రిందటినెల. వారు మొదటిసారిగా బ్యాంకాక్‌లో దిగి ఏదో కొనుక్కుందామని మిలిటరీ కౌంటర్ దగ్గరకు వెళ్ళి ఒక డాలర్ నోటును యిచ్చారట. అది దొంగకరెన్సీ అని అనుమానించి ఆ బృందాన్ని అక్కడ నిలిపేసి విచారణ సాగించారు.

తాము టూరిస్టులమని, మద్రాసులోనే ఈ డాలర్లను తెచ్చుకున్నామని చెప్పారట్లే వుంది. అక్కడి మిలిటరీ ప్రభుత్వం మన రాయబార కార్యాలయంవారికి ఈ విషయం చెప్పి విచారించవలసిందిగా అడిగారట్లే వుంది. వారు ఢిల్లీకి కంబురంపారు. ఢిల్లీ వారు సెంట్రల్ ఇంటెలిజెన్స్‌శాఖను కదిలించింది. వారు మద్రాసులోని జగజ్జెట్టీల ఆఫీసును చెక్‌చేసి అకౌంట్లన్నీ చూచారట! ఈ నిర్మాతల పూర్వాపరాలను విచారించి సంతృప్తి చెందారని తెలుస్తోంది. వీరి రిపోర్టునుబట్టి ఆ నిర్మాతల భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. అక్కడి చట్టాలెలా వుంటాయో ఏమో!

'Man with many faces'



ఇటీవల డాక్టర్ చంద్రశేఖరంగారి మేకప్ ఫోటోల ప్రదర్శన నెల్లూరులో వారంరోజులకు పైగా జరిగింది. ఆఖరు రోజున డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, ఎం. ఎల్. ఎ. శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి ప్రదర్శనను ఆసక్తితో తిలకిస్తున్న దృశ్యం.

మాలవ్యాగా, రామకృష్ణ పరమహంసగా, రమణమహర్షిగా, ఏసుక్రీస్తుగా, సాయిబాబాగా, ఐన్‌స్టీన్‌గా, బెర్నార్డ్‌షాగా, గాంధీగా, నెహ్రూగా, చెప్పులుకుట్టేవాడుగా, విల్లంబులతోనుగా, వాడుగా, వీడుగా మేకప్‌తో 'మిరకిల్స్' చేసిన 'కామరూపధారి' ఫసడాక్టర్ చంద్రశేఖరం చిత్రంలో ఎడమనుండి రెండవవారు—మేకప్ లేకుండా వున్నారు.

చిత్రాలు రిలీజైనాయికానీ, ఆర్థికంగా బాగా దెబ్బతిన్నాయి. 16 చిత్రాలు ఇంకా నిర్మాణ దశలోనేవున్నాయి- ఇందులోనే 1962 లో అప్పులుతీసుకున్న చిత్రాలుకూడావున్నాయి, పూర్తవుతాయనే ఆశ లేదు.

ఇప్పుడు తేలిన నిఖర పరిస్థితి ఇది:—

మొత్తం రావల్సిన అప్పులు- 86 లక్షలా 16 వేలు; ఇందులో మొన్న జులై ఆఖరు నాటికి తిరిగిరాదనే నమ్మకంలేని మొత్తం 29 లక్షలని తేల్చారు; ఇదిగాక రాదని తేల్చుకుని రైటాఫ్ చేసుకున్న మొత్తం 12 లక్షలా 66 వేల రూపాయలు! ఇదీ సంగతి!

చిత్రజగత్

ఉత్సాహవంతులు ఈ యువకులను దొంగకరెన్సీయిచ్చి మోసగించిందెవరో! ఈ విషయాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు! ఇది త్వరలోనే తేలుతుందని ఆ ముగ్గురూ మద్రాసుకే తిరిగివస్తారనీ తెలుస్తోంది.

అక్కినేని రష్యాయాత్ర

తాష్కెంట్‌లో ఫిలిం మహోత్సవాలు జరుగబోతున్నాయి. తెలుగు చిత్రాలేవీ ఆ ఉత్సవాల్లో పాల్గొనకపోయినా, తెలుగు హీరో నాగేశ్వరరావుకు ఆహ్వానం మాత్రం వచ్చింది. ఆయన వెళ్తున్నారు. తాష్కెంట్‌లో ఉత్సవాలు చూచుకుని, అక్కడినుంచి రష్యా పర్యటించి వస్తారాయన. దీనికి భారీయెత్తున ఏర్పాట్లు జరిగాయి. నాగేశ్వరరావు జీవితచరిత్రను రష్యన్ భాషలో కూడా ముద్రించారు- అక్కడివారికి తెలిసేందుకు!

ఎన్. టి. ఆర్ — ఎ. ఎన్. ఆర్. లు కలిశారు!

అనగానే యిద్దరు హీరోలు కలిశారనుకునేరు. అలాంటిదేం జరగలేదు. కాని ఎన్. టి. ఆర్. నిర్మాతలు నాగేశ్వరరావుతో కలిశారు. రామారావును వదిలేసి నాగేశ్వరరావుతో వారు చిత్రాలు తీయబోతున్నారు.

రామారావు ఎంతో అభిమానించిన విశలాదార్య తన 'పేదలపాట్లు' చిత్రంలో నాగేశ్వరరావును బుక్ చేసుకున్నారు. అలాగే 'విజయంమనదే' చిత్రాన్ని నిర్మించిన నందమూరి సాంబశివరావు కూడా నాగేశ్వరరావుతో చిత్రాన్ని తీయబోతున్నారు. విశ్వశాంతి విశ్వేశ్వరరావు కూడా నాగేశ్వరరావుతో ఒకచిత్రాన్ని తీస్తారని వినికిడి!

వీరు పూర్తిగా నాగేశ్వరరావుతో చేరినా యింకా ఎస్. వి. ఎస్. ఫిలింస్ జగన్నాధరావు తన అల్లుడు పేర తీస్తున్న చిత్రంలో కృష్ణ హీరో! డి. ఎల్. శోభన్‌బాబుతో చిత్రాన్ని తీస్తున్నారు. 'కదలడు-వదలడు' తీసిన సీతారామస్వామి కాంతా

—తరువాత 10 వ పేజీలో

⊕ అక్కినేని రష్యాయాత్ర-రష్యన్ భాషలో ఆయన జీవితచరిత్ర
⊕ ఫిల్మ్‌ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చిన అప్పులు, అవీ-యివీ

ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పులు

10 సంవత్సరాలక్రితం ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పడిన లగాయితూ ఇంతవరకు 88 చిత్రాలకు (ఇందులో 18 డాక్యుమెంటరీలుకూడా వున్నాయి) 1 కోటి 73 లక్షల 98 వేల రూపాయలు అప్పులివ్వబడ్డాయి. ఇందులో 31 చిత్రాలు (13 డాక్యుమెంటరీలుకూడా వున్నాయి) మాత్రమే తీసుకున్న అప్పుల్ని- వడ్డీతోసహా- 57 లక్షలా 20 వేలు- తిరిగి చెల్లించాయి. 5 చిత్రాలు అసలు విడుదలేకాలేదు. 22

ప్రశ్నోత్తరావళి

ఎల్. సుధాకరరెడ్డి కావలి

ప్ర: అభిమానసంఘాలవల్ల ఏదో కొంత మేలు జరగడం లేదంటారా? తమ అభిమానుల చిత్రాల విడుదలైన రోజున 'పేదలకు అన్నదానం' వంటి సత్కార్యాలు చేస్తున్నారుగదా?

జ: ఒక్కరోజు భోజనంతో కొంతమంది కడుపునింపే మేలు కన్నా, చెడే ఎక్కువ జరుగుతోంది.

ఎం. మహేంద్రకుమార్ కోట

ప్ర: ఇద్దరు మిత్రులు 25 వారాలు నడిచిందని నేను, కాదని నా స్నేహితుడు వాదించుకొంటున్నాం. ఏదినిజం?

జ: 25 వారాలు ఆడింది. మీ కింకేం పనిపాటా లేదా? వాదించుకోడానికి ఇంకే విషయమూ దొరకలేదా?

మధుసూదనరావు అన్నారెడ్డిపాళెం

ప్ర: శోభనబాబు నటించిన తొలిచిత్రంఏది?

జ: 'దైవబలం' అని నాకు గుర్తు.

అమీర్ జాన్ బరహంపూర్

ప్ర: హిందీ హిమ్మత్‌కు తెలుగు అదృష్టవంతులు ఆధారమా?

జ: ఔను.

ప్ర: హిందీ 'దోరాస్తే' ఆధారంగా తెలుగు చిత్రమొకటి మక్కీకిమక్కీ తీస్తున్నారట నిజమేనా?

జ: ఆ చిత్రాన్ని మక్కీకిమక్కీగా తీయటం లేదు. కొంతమాత్రమే ఆధారం చేసుకున్నారని విన్నాను. పేరింకాపెట్టలేదు.

సత్యనారాయణరావు ఉలవపాడు

ప్ర: అఖండుడులోని నాగబాబు నిజమైందా లేక రబ్బరుదా?

జ: నిజమైనపామే.

సరస్వతీరామారావు వాకాడు

ప్ర: మీరెప్పుడైనా సినిమాల్లో విషాదసన్నివేశాలు చూచినప్పుడు కంట తడి పెట్టారా?

జ: అహా!

ఏ. దశరథ్ మల్లూరు

ప్ర: ఆడజన్మలో హరనాథ్ భార్యకాళ్ళు పట్టుకోవడం ఎబ్బెట్టుగావుంది. క్షమించమని ప్రాధేయపడ్డట్టు చూపవచ్చుగా?

జ: భార్యకాళ్ళేగా! పరవాలేదు.

టి. విశ్వమూర్తి నెల్లూరు

ప్ర: 'బాలరాజుకథ'లో నటించిన మాస్టర్ ప్రభాకర్ తల్లిదండ్రులెవరు? అతని చిరునామా?

జ: అనంతాచారి అనే ఆయన కుమారుడు ప్రభాకర్. 24-దామోదరరెడ్డి వీధి, మద్రాసు-17 లో వుంటున్నారు.

వి. కృష్ణారెడ్డి పెదపుత్తేడు

ప్ర: తెలుగు చిత్రరంగంలో కొత్తగా నటీమణుల్నే ఎక్కువగా ప్రవేశపెడ్తున్నారే. మగనటుల సంగతేమి?

జ: నటీమణులకే డిమాండ్ ఎక్కువ. తెలుగులో ఎవరైనా కొంచెం స్పార్క్ వుంటేచాలు, అటు తమిళం యిటు హిందీ వాళ్ళకూడా ఎగరేసుకుపోతున్నారు!

పి. చంద్రశేఖర్ రోసనూరు

ప్ర: కె. ఆర్. విజయ 'సిపాయిచిన్నయ్య'లో సొంతగొంతును వుపయోగించలేదన్నారు. ఏం, ఆమెకు తెలుగురాదా?

జ: ఆమె తెలుగు మీరు వినలేరు.

ఎస్. మురళీధర్ నెల్లూరు

ప్ర: 'ఇంటిగౌరవం'లో వంటమనిషిగా నటించినామె విజయభానా లేక కల్పనా?

జ: మంచి రివ్యూలురాసే పత్రికలకే ఆ చిత్రాన్ని చూపించారట! నేనూ చూడలేదు.

ఏ. వి. ఎం. నార్త్‌రాజుపాళెం

ప్ర: శైలజాలో పద్మనాభం భార్యగా

—తరువాత 10 వ పేజీలో

> **ప్రశ్నోత్తరాలు**
>
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి
>
> **కొలను బ్రహ్మానందరావు,**
> 7—నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు—17.

విజయవాడ సబుకోర్టులో

A1 Sc. 267 of 70

M/s. Sudarsan Trading company Ltd. calicut, Represented by i's Manager and General power of attorny —Plaintiff.
I. P. V. Ibrahim Kutty, Vijayawada —Defendent.

వాది 1-వ ప్రతివాది వగైరాలపైన ప్రాంశరీనోటునుబట్టి రూ. 949-50 లకు దావా దాఖలు చేయగా 1-వ ప్రతివాదికి నోటీసునిమిత్తం 29-9-70 తేదికి వాయిదా వేసినారుగనుక ఆరోజాపుదయం 10 గం. పైకోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

—వెలిగేటి రామయ్య, వాదితరపు అడ్వకేటు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు ఐ. పి. 30/65

పోకూరి సాంబమూర్తి తండ్రి సుబ్బరాయుడు కరేడు, కందుకూరు తాలూకా —ఇన్సాల్వెంటు.

పైనెంబరు యిన్సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఋణదాతలు దాఖలుచేసికొనియుండు బాకీ రుజువు పత్రములను పిటిషనరుగాని అక్షేపణలు చేయదలచినఅట్టి ఆక్షేపణలను 15-10-70 తేదిలోగా దాఖలుచేసుకొనవలయును.

—సి. సత్యనారాయణమూర్తి అఫిషియల్ రిశీవరు.

చీపురుపల్లి డి॥ ము॥ కోర్టులో

O. S. 186 of 65 E. P. 61 of 69
(As. 201/66, As. 27 of 67)

మీసాల నారాయణమ్మ —వాది.
మీసాల రామూర్తి వగైరాలు—ప్రతివాదులు

వాదికి రావలసిన మనోవృత్తి వగైరాలు రాబట్టేనిమిత్తము 1-వ ప్రతివాది తాలూకు షెడ్యూలుదాఖలా ఆస్తులు 5-10-70 తేది పైకోర్టులో వేలంకాబడును.

లాటు 1: షెడ్యూలు: శ్రీకాకుళం డి॥ చీపురుపల్లి సబు డి॥ కుమరాంగ్రామంలో యున్నటువంటి 1 ప్రతివాది స్వాధీనానుభవంలోయున్న మెట్ట వల్లంభూములు వివరములు పట్టానెం. 357 రు సర్వే 105-3 రు 1-32 ట్లు సర్వే 107-4 రు రు 0-10 ట్లు. సర్వే 206-7 రు 0-19 ట్లు. 206-13 రులో రు 0-22 ట్లు. 206-16 రులో రు 0-08 ట్లు. 206-18 రులో రు 0-06 ట్లు. 206-28 రులో రు 0-08 ట్లు వెరశి రు 2-05 ట్లు మెట్టభూములును; పట్టా నెం. 357 రు సర్వేనెం. 163-9 రు 2-13 ట్లు 195-7 రులో రు 0-05 ట్లు 201-12 రులో రు 0-36 ట్లు 202-17 రులో రు 0-19 ట్లు 204-11, 17, 22 రులలో రు 1-36 ట్లు, 205-9 రు 0-05 ట్లు 206-19 రులో రు 0-12 ట్లు, 209-5 రులో రు 0-34 ట్లు వెరశి రు 4-54 ట్లు వల్లం.

లాటు 2 డి॥ గ్రామంలో పక్కిల్లుగల తూ॥ వ॥ లకు 30 మూరలు, పు॥ద॥ లకు 60 మూరలు కొల్తలుగల 4 గదుల పెంకుటిల్లుకు హద్దులు: తూ. చెరువుగట్టు ప. మంగలి రాములు వగైరాలు యిల్లు ఉ. మండ రామస్వామి యిల్లు ద. రస్తా, కిరాణాకొట్టుకు హద్దులు: తూ. ప. లకు 12 మూరలు, ఉ. ద లకు 20 మూరలు కొల్తలుగల కొట్టుకు హద్దులు: తూ. మీసాల సూరయ్య యిల్లు ద. కురమయ్య యిల్లు ప. మీసాల లక్ష్మయ్య యిల్లు ఉ. బొమ్మ సత్యం పెంకుటిల్లుగల రాజా.

యీఆస్తులలో 1/5వంతు ప్రతివాది తాలూకావి వేలంకాబడును.

వాది మనోవృత్తిదాఖ్లకి లోబడి
లాటు 1 విలువ రు 353-00
,, లాటు 2 ,, రు 400-00

—వై. యస్. ఎన్. మూర్తి, అడ్వకేటు.

వేలం నోటీసు

వెంకటగిరి డి. ము. కోర్టులో

E. P. 37/69 O. S 2/68

కూచాటి శంకరరెడ్డి -వాది (DHR)

అల్లం వెంకటరమణారెడ్డి -ప్రతివాది(JD)

ఈ దిగువ షెడ్యూలునందలి ఆస్తిని పై కోర్టువారి ఎదుట 28-9-70 తేది ఉదయం 11 గం. నుండి సా. 5 గం. లోగా వేలము వేయబడును. పాడుకొనువారు పాడవచ్చును.

షెడ్యూలు

వెంకటగిరి సబ్ రిజిష్ట్రారులో చేరిన మాచవాయిపాలెం గ్రామములో జె. డి. కి హక్కు అనుభవముగల జప్తీచేసిన యాలం వేయవలసిన స్థిరాస్తి వివరం.

అ. నెం. 1 పట్టా	సర్వే	విస్తీర్ణం	వివరం
65	7/3	0-38	మెట్ట
,,	7/6	0-62	,,
,,	9/6	0-27	,,
,,	13/7	0-11	,,
,,	16/6	0-11	,,
,,	16/7	0-32	,,
,,	16/11	0-11	,,
,,	16/5	0-16	,,
,,	16/17	0-27	,,
,,	17/8	0-45	,,
,,	18/9	0-11	,,
,,	20/5	0-12	,,
,,	20/6	0-11	,,
,,	26/5	0-07	,,
,,	26/8	1-54	,,
,,	26/14	0-05	,,
,,	41/3	0-33	,,
		య 5-13 సెంట్లలో	

సమిష్టి సగభాగంలో 1/3 వ భాగం

డి. హెచ్. ఆర్. క్రయం రు. 400 లు

అమీనా క్రయం రు. 1800 లు

అ. నెం. 2	స. నెం.	విస్తీర్ణం	వివరం
ప.నెం.172	53/19	0-19	మెట్ట
,,	64/12	0-38	,,
,,	66/7	0-29	,,
,,	66/8	0-21	,,
,,	69/8	1-35	,,
,,	23/10	0-38	,,
		య. 2-80 సెంట్లలో	

సమిష్టి సగభాగంలో 1/3 వ భాగం

డి. హెచ్. ఆర్. క్రయం రు. 400 లు

అమీనా క్రయం రు. 2500 లు

-పి. సత్యనారాయణశెట్టి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

Tenali D. M. C. file

O. S. 242 of 69 E P. 177 of 70

కోగంటి శివయ్య —వాది.

రావి వినుకొండలరావు —ప్రతివాది.

బాపట్ల తాలూకా గరికపాడు శివారు తెలగాయపాలెం గ్రామంలోని ప్రతివాది తాలూకు వేలంకావలసిన ఆస్తివివరం:

(1) డి. నె 757-5 రు య 4-22 ట్లు మింజమలె య 2-11 ట్లు 0-85 హెక్టార్లు సర్కారుపాట రూ. 6000,హద్దులు: [తూ] పంటకాలువ [ద] కాంద్రు క్రిష్ణయ్య [ప] కాంద్రు వెంకటరావు [ఉ] పంటకాలువ

(2) డి. నెం. 757-3 రు, య 0-52 ట్లు 0-20 హెక్టార్లు మాగాణి సర్కారు పాట రూ 1500 లు.

(3) డి. నె 626-5 రు, య 2-40 ట్లు మాగాణి 0-97 హె. సర్కారు పాట రూ 6000 లు. వేలంవాయిదా 26-10-70.

—కొల్లిమర్ల సత్యనారాయణ, వాది అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

శివా రెడ్డి పద్యాలు

బుచ్చి సన్మానసభ

ఎంతకాలమైందొ ఎరొయ్య మే గో రె
పట్టణంలో బుచ్చి పట్టిమీద
అంక్షిత లముమోపి, అనాటికీనాటి
కెంతొమార్పు చేంజి కొంతకొంత.

అయ్యదైందిగంట పొయ్యాను బడ్డేరి
బస్సుగజుచుకోని బయులుదేరి
మిద్దెమీదవిడిది కొద్ది యిష్టాగోష్టి
వేడివేడికాఫీ తీడివచ్చ.

దారికడ్డమేగి పూరార్ప్రెసిడెంట్లు
పలకరించి నవ్వ లొలకబోసి
కౌగిలించుకోని కరచాలనముజేసి
బ్రహ్మరథముబట్టె బాలిరెడ్డి.

ఒకడుసమితిప్రెసిడెంటు, వొకడేమొసర్పంచి,
రాష్ట్రమంత్రి వొకడు, రాజవొకడు
వీనువక్క అచట వితొకలేనోడు
కానరాడు సభలొ లేనలేడు.

గోపాలుపొర్కు విద్యు
ద్దీపాల నలంకరింప దేదీప్యంబై
జావడ్డె నావభాస్థలి
దావున కైలాసమనగ దా కనుపించె.

సత్కరించినారు సన్మానపత్రాలు
యిచ్చి సంత్యరెడ్ని బుచ్చిప్రజలు,
పువ్వరాని కెగసె తప్పెట్లుతాళాలు
పూలసొరభమ్ము పొలిచెదిశల.

అడ్డకట్టుపంచె, అరటొక్క, మామూలు
క్యాపు, వల్లెటూరి కట్టుబొట్టు
మంతిరైన తనలొ మార్పేమి గనవల్ల
యెదగలేదనంత్యే ఎందువలనొ.

మేగోరె యింతలోనే
బాగా పైనాగొ యింటబయటా రెంటా
బోగముబడితే ముందుకు
సాగిపోద్ది రథము నొగల సారధిబల్లా.

వచ్చి ఆ వసంత కచ్చేరిజేసింది
పాటవిన్న చూళ్ల పర్వనాల్లి
ఆటలేనిపాట అమృతతుల్యంబైన
కట్టబోదురక్తి కడువిరక్తి.

ముదివర్తి రైతుసభ

కాంగిరేసుమంత్రి కాకాని దయచేసి
నట్లు రైతులంత యేట్లగోసి
విందుజేసినట్లు విన్నాను శుభవార్త
కవికి పిలుపురాల కలుసుకోల.

నికరము యిరవైలక్షల
యెకరాలను పేదసాదకిచ్చిందని తా
ప్రకటించె వెంకటరత్నము
సుఖములేదు ప్రజలదృష్టి చూపు అదేరే!

మాకుమీరు యిల్లువాకిళ్లగట్టింది
విద్దె బుద్ధిగజపి వృద్ధిరింది
మావొ దక్క మాకు దేవుదేరేలేదు
రాజ్యమేరెలేదు రత్నదక్క!

సంగం హైస్కూలుబిల్డింగు

అరోజాలేరుబాబూ!
మీరు పిలవబల్ల యుంబ్రవమేచనొస్తె అ
య్యారొచ్చేవాడు దూరా
భారము రాలేకదిక్క భాస్కరరెడ్డి!

యూ. పీ గొనరు మాదగు
గోపాలయ్యొస్తె చూడకుండేవాణ్ణా
పి. పీ పెనుభూతంబై
యేపిస్తుందయ్య నన్ను యెప్పటిభర్కో!

కోవూరుసమితి వీగ్లోళం

ఫస్టుకోటి సమితి ప్రెసిడెంటు పంతుళ్ల
క్షేమనిధికి వెంకట్రామిరెడ్డి
ముందుకొచ్చి కొంతమూల్యమ్ముదయచేయ
నిశ్చయించె, కాదు సిరివార్త.

ఇంతొఅంతొ మొత్తమెంతైన అయ్యోర్ల
ఆశయాలు వారి అవసరాలు
తీరబోవ, మీయుదారస్వభావమ్ము
పొజలేనిదోయి సమితిరాజ!

కుద్దూస్ డిన్నర్

వెలుబర్చుసెట్టి పెదబల్లి 'కుద్దూస'
వోరితంత్రి మేనకూరుకొరకు
విందుజేస్తె కోళ్ల తండనాలాడాయి
గండుమీలు కుప్పిగంతులేసె!

సాయిబుల పలావు దవిజాలి, ముస్లిమ్ము
కోడికుర్మమెక్కి కొందనాల్క
అనలునాల్క రెండు అలిగికూర్చున్నాయి
తారతంల మెతుకు తన్నదియ్య!

బెజవాడ రామచంద్రారెడ్డి

గోష్టి ప్రైమినిట్సు జట్టెను బెజవాణ్ణు
కలుసుకున్న సోమశిల సమస్య
సుఖముచేసి రైతు శుష్కప్రలాపాలు
వల్లెవేసినారు వారుకొంత.

అయ్య రామచంద్ర! అవసానకాలమ్ము
యైపోయింది రైతు ఆయుర్దాయం,
యిందిరమ్మ రోట్లొ యిరికించికూర్చుంది
నెత్తికాయ ఎజ్జుమత్తు కైపు.

—

పొటాష్ ఎరువులు

(4 వ పేజీకొరవ)

మనదేశములో పొటాష్‌ను ఉపయోగించే నేలలను పరిశీలించినట్లయితే 36 జిల్లాలలోని నేలలలో పొటాష్ చాలా తక్కువగాను, 96 జిల్లాలలో ఒకమోస్తరుగాను, 50 జిల్లాలలో మరీ ఎక్కువగాను వున్నట్లు కనుగొనబడింది. కేరళ, ఒరిస్సా, గుజరాత్, మహారాష్ట్రలో కొన్ని ప్రాంతములలోను; ఆంధ్రప్రదేశ్, 'అస్సామ్, త్రిపుర, పంజాబ్‌లలోని నేలలలో పొటాష్‌లోపము ఎక్కువగావుంది. పంజాబ్, బీహార్, మధ్యప్రదేశ్, కేరళ, మైసూర్, ఆంధ్రప్రదేశ్‌లలో వరిపంట పండించే నేలలకు పొటాష్‌ను వుపయోగించుటవలన ఎక్కువపంట పండినట్లు తేలింది. సాధారణ రకములకంటె ఎక్కువగాపండే మేలిరకములకు పొటాష్ ఎరువు మంచి ఫలితముల నిచ్చినట్లు తేలింది. అంతేకాకుండా ఎర్రనేలలు, ఎరుపు పసుపు నేలలు, ఎర్ర-నల్లరేగడి నేలలలో పొటాష్‌ను వుపయోగించుటవలన మిగతా నేలలలోకంటె ఎక్కువ పంటలు పండినట్లు తేలింది.

మామూలు వరి, గోధుమ రకములకు నత్రజని, ఫాస్ఫేటు ఎరువులకు తోడుగా 35 కి. గ్రా. పొటాష్ ఎరువును వుపయోగించుటవలన హెక్టారుకు 50 నుండి 60 రూపాయల లాభము లభించింది. ఎక్కువగా పండే వరి, గోధుమ రకములకు పైవిధముగా పొటాషును వుపయోగించుటవలన హెక్టారుకు 50 నుండి రు. 200 వరకు లాభము వచ్చినట్లు తేలింది. పొటాషును ఎక్కువగా వుపయోగించినకొలదీ ఎక్కువ లాభముకూడా వచ్చినట్లు కనుగొనబడింది. ప్రత్తి, వేరుసెనగ మొదలైన పంటలకు మరీఎక్కువ లాభము వచ్చింది. నల్లరేగడి నేలలలో వేరుసెనగ పంటకు 30 కి. గ్రా. పొటాషును వుపయోగించినప్పుడు హెక్టారుకు రు. 91 లు నికర లాభము, మిశ్రమ ఎర్ర, నల్లరేగడి నేలలలో పండించినప్పుడు హెక్టారుకు రు. 246 నికరలాభము వచ్చినట్లు తేలింది. మిరప పంట విషయంలో ఈ లాభము మరీ ఎక్కువగా- అనగా రూ. 610 వరకువుంది. అనగా పొటాషుమీద ఖర్చుచేసిన ప్రతి ఒక రూపాయిమీద 11 రూపాయల నికర లాభము వచ్చింది. పొటాషు, ఎరువును ఎక్కువగా వాడినకొలదీ మిరప, వేరుసెనగ, చెరకు, గోధుమ, ప్రత్తి, బంగాళా దుంప పంటలు మంచి ఫలితములనిచ్చినట్లు నిరూపించబడింది.

పొటాష్ ఎరువు అత్యధికమైన పంటలు పండుటకు తోడ్పడుటయేగాక పంటలను తెగుళ్ళ బారినుండి రక్షించుటకుకూడా తోడ్పడుతుంది. మనదేశములోను, జపాన్‌లోను వరిపంటకు నేలలో పొటాషియమ్ తక్కువగా వున్నట్లయితే వేరు కుళ్ళు తెగులు; కాండము కుళ్ళు తెగులు మొదలైనవి వ్యాపిస్తాయి. అందుచేత పొటాషియమ్ ఎరువును ఒక్క పంటలకుమాత్రమేగాక కూరగాయలు, పండ్లు మొదలైన పంటలకుకూడా ఉపయోగించుటవలన తెగుళ్లబారినుండి వాటిని రక్షించవచ్చును.

ఎక్కువ నేలలో పంటలు పండించునప్పుడు ఎక్కువ పంటనిచ్చే వంగడములను ఉపయోగించునప్పుడు సరియైన పాళ్ళలో నత్రజని, పొటాష్, ఫాస్ఫేట్ ఎరువులను వుపయోగించుట ఎంతైనా అవసరము. అందుచేత అధికోత్పత్తిని సాధించుటకు వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయములు, వ్యవసాయసంస్థలు, ఎరువుల విక్రయసంస్థలు తగినపాళ్ళలో ఎరువులను ఉపయోగించు విధానమును గురించి, ముఖ్యముగా పొటాష్ ఎరువుల వాడకము గురించి రైతులకు తెలియచేయాలి. -(ఐ. సి. ఎ. ఆర్.)

—

వరిపైరు-ఎరువులు

(4 వ పేజీకొరవ)

భాస్వరముకల ఎరువులు వేయడంవల్ల హెచ్చు దిగుబడులనియవని ఈ పరిశోధనా సంస్థవారు కనుగొన్నారు. హెచ్చు దిగుబడులనిచ్చే వంగడాలకు హెక్టారుకు 240 కిలోల వరకు నత్రజనిని అందించి, దానికి తోడుగా 120 కిలోలవరకు భాస్వరామ్లము కూడా అందించగా, ఈ వంగడాలు అత్యధికమైన దిగుబడులనిచ్చాయి.

భాస్వరముకల ఎరువులను, దమ్ము చేసేటప్పుడు వేయాలి. సామాన్యమైన నేలలకు నత్రజని రెండువంతులు, భాస్వరామ్లము ఒకవంతు, పొటాష్ ఒకవంతు చొప్పున అందించాలి. ఐతే భాస్వరామ్లము, పొటాష్ తక్కువగల నేలలోనైతే ఈ పాళ్ళను మార్చవలసి వుంటుంది.

-(ఎఫ్. ఐ. యు.)

—

మొలగొలుకు

(4వ పేజి కొరవ)

పోవుచున్నది. ఈ లక్షణములు నెల్లూరు పరిసరప్రాంతముల వరిపొలములలో ఎక్కువగా కన్పించుచున్నవి.

కావున రైతులు పైనచెప్పబడిన పురుగుల నివారణకు ఈ క్రింద సుదహరించిన మందులలో దేనినైనను వాడి వరిపైరును కాపాడుకొన వలసినదిగా కోరడమైనది.

1) తెల్లతెగులు (**Leaf roller**):— ఎకరా 1కి 12½ కేజిల బి. హెచ్. సి. 10% మరియు 1½ కేజి సెవిన్ 10% గాని లేక 3 కేజిల సెవిథియాజా 4% మరియు 7 కేజిల బి. హెచ్. సి. 10% పొడిమందులు కలిపి చల్లవలయును.

2) మొవుపిప్పి (**Stem borer**), కొడుపు (**Gall fly**): ఎకరా 1కి 300 మిల్లిలీటర్లు ఎండ్రిజాగాని లేక 200 మిల్లి లీటర్లు పెరాథియాజా లేక 200 మిల్లిలీటర్ల సుమథియాజా లేక 250 మిల్లిలీటర్లు డైథాన్ ద్రావకపు మందులను చల్లవలయును. ఆకుల కొనలువాలు (**Leaf druping**) లక్షణముగల వరిపైరుమీద పైన సూచించిన మందులలో దేనినైనను చల్లిన పైరు బాగుపడును.

ఈ సంవత్సరపు వాతావరణమునుబట్టి తెగుళ్ళు ఎక్కువగావచ్చు సూచనలున్నవి.

కావున రైతులు పరిణామిన 15 రోజుల వివరం తెగుళ్ల వున్నను లేకపోయినను తప్పనిసరిగా పై మందులలో దేనినైనను చల్లి పైరును కాపాడ వలసినదిగా కోరుచున్నాము.

—

చిత్రజగత్

(9 వ పేజీకొరవ)

రావుతో చిత్రాన్ని తీస్తున్నారు.

ఇలా రామారావు పాతనిర్మాతలు జారిపోతుంటే రామారావు కొట్టి వెంకట్రామయ్య లాంటి కొత్తనిర్మాతల చిత్రాల్లో నటిస్తూనే వున్నారు.

అసలు- దీనికంతా కారణం- ఎన్. టి. ఆర్. స్వంత చిత్రనిర్మాణాన్ని ఉధృతం చేయాలనుకోవటమే కావచ్చు. సంవత్సరానికి మూడుచిత్రాలైనా నిర్మించాలనే పథకం ఒకటుంది. మరి అలాంటి సమయంలో బయటిచిత్రాలెంత తగ్గించుకుంటే అంత మంచిది!

నిర్మాతలకుకూడా తమకేమీ ముకారాజకీయాలు లేవని, తాము కేవలం వ్యాపారస్థులమేనని మరొకసారి రుజువుచేశారు.

కొత్త చిత్రాలు

జానపద చిత్రాలయుగం అయిపోయిందని ఒకవైపు చెప్తూనేవున్నా, 'సుగుణ సుందరికథ' చిత్రం తనకు లాభాలనేతెచ్చి పెట్టుందని నిర్మాత పింజల సుబ్బారావు అన్నారు. ఆయన మళ్ళీ రేపు 14 తేదీన గిడుతూరి సూర్యం దర్శకత్వాన కొత్త జానపదచిత్రాన్ని ప్రారంభిస్తున్నారు.

జానపదాల జాతకాలెట్లా మారాయో, రానురాను క్రైంత్రిల్లర్ప్‌కూడా అలాగేతయారవుతాయి. ఇప్పుడు నిర్మాణంలో అలాంటి చిత్రాలు కోకొల్లలు! పి టి ట్లో రంగారావు నటించే చిత్రాలుకొన్ని, క్రిష్ణతో మరికొన్ని, మిగిలినవి శోభన్‌బాబుతో! ఇంతకుమించి ఎవరూలేరు. ఇవాళ కొత్తగా క్రైంచిత్రాన్ని ప్రారంభించి విడుదల చేసేలోగా ఎన్నో క్రైంచిత్రాలు వచ్చేస్తాయి. వీటి ఫలితాలను బట్టి తెలుస్తుంది ప్రజలనాడి!

ఇప్పుడు- 'ఖడ్గవీర'చిత్రాన్ని నిర్మించిన వారుకూడా 'మాస్టర్ కిలాడి' అనేచిత్రాన్ని ప్రారంభించారు. క్రిష్ణ-విజయనిర్మల కాంబినేషన్. మల్లికార్జునరావు దర్శకత్వం.

—

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ కొరవ)

నటించిన లిల్లీ హిందీ అమ్మాయా లేక అరవమ్మాయా?

జ: ఆంగ్లో ఇండియనమ్మాయి.

ఎస్. మురళీకృష్ణ చిట్టమూరు

ప్ర: దేవిక అక్కినేని నాయకానాయకులుగా నటించిన చిత్రంవుందా?

జ: లేదు. 'శాంతినివాసం'తో మాత్రం నటించారు, హీరో హీరోయిన్‌లుగా కాదు.

కె. రంగనాథన్ నెల్లూరు

ప్ర: ఎన్టీఆర్ తన సొంత చిత్రాలన్నిటికీ తానే దర్శకత్వం వహిస్తూ కోడలు దిద్దిన కాపురానికి మాత్రం యోగానంద్‌ను ఎందుకు నియమించారు? తాను చేయలేకనా?

జ: చేయలేకకాదు. టైం ఉండొద్దూ?

కె. వెంకటేశ్వర్లు నెల్లూరు

ప్ర: మాయనిమమత శతదినోత్సవం చేసుకుంటుందంటారా?

జ: విజయవాడలోనే తీసేస్తే యింకా శతదినోత్సవం ఏమిటి?

సుల్తాన్ మొహిద్దీన్ కలిచేడు

ప్ర: అందంకోసం పందెం పేమైనట్లు?

జ: మీరింకా ఆ విషయం మరిచిపోనందుకు సంతోషం! రికార్డింగ్‌మాత్రమే జరగాలి. ఆ విషయం ఎవరూ చెప్పలేరు?

—

*** లోకవృత్తం ***

(8వ పేజీ కొరవ)

దక్షిణవియత్నాంలో గెరిల్లాలు ప్రత్యేక ప్రభుత్వాన్ని మనకేంద్రం ఆవిర్భావించింది. ఇందులోనూ మన ప్రభుత్వం చేతంలో తీవ్రమైన అక్షేపణను ఎదుర్కోవలసి వచ్చింది. గెరిల్లా ప్రభుత్వపు విదేశాంగ మంత్రి మాదాంబిజా వచ్చినప్పుడు ఏమైనదో పాఠకులు చెప్పగలరు. ఇప్పుడు ఆసీన రాష్ట్రాలసభలో ఆ గెరిల్లా ప్రభుత్వానికి స్థానం కావలెనని మన ప్రధాని కోరింది.

దీని భావమేమి? మన విదేశాంగనీతి రూపురేఖలను దిద్దేదెవరు? ఎవరు ప్రధాని యైతే వారేనా? పాలించే పక్షంలో దానిని చర్చించరా?

వియత్నాం పూర్వాపరాలు పరిశీలించి, ప్రజలకు ప్రబోధించి, దక్షిణవియత్నాంలో కమ్యూనిస్టులు నడిపే గెరిల్లా ప్రభుత్వాన్నే మనం ఆదరించవలెనని కనీసం పాలించే పార్టీ మెజారిటీకైనా నచ్చజెప్పకుండా, అకస్మికంగా మన ప్రభుత్వం వియత్నాంలో ఇతర పార్టీల కిష్టంలేని ఒక పాలసీని అమలు పరిస్తే, గందరగోళం రాదా?

వియత్నాంలో ప్రజలకై, స్వేచ్ఛకై ఎవరు పోరాడుతున్నారనేది మన ప్రజలకందరకు తెలిసేటట్లు స్పష్టమైనదా? కానపుడు మరొకదేశంలోని ఎర్రటి శక్తులకు ప్రోత్సాహాన్ని ఇస్తుంటే, మనదేశంలోని ఎర్రటి శక్తులకు బలం కలగదా? అట్లా కలగడం ఇండికేట్ ఇష్టపడుతుందా? తానుగాక మరెవరైనా ఈ దేశంలో బలపడడం మన ప్రధాని కిష్టమేనా?

లొంచరపాటువల్ల ఇన్ని చిక్కులేర్పడుతున్నవి.

• • •

మనం లోకోద్ధరణకై పాటుబడుతూ వుంటే, మన ప్రక్కన వున్న పాక్ సీమ అటంబాంబ్ తయారీకై పాటుబడుతున్నది. ఇండియా ఎట్టయినా అణుశస్త్రాలను చేస్తుంది గనక పాకిస్తాన్ అందుకు వెంటనే పూనుకోవలెనని భుట్టో ప్రచారం చేస్తున్నాడు.

అణుశక్తిని పెంచే కార్యక్రమంలో అనేక విధాల అమెరికా- చైనాలు ఆ సీమకు తోడ్పడునున్నవి.

భుట్టో చెప్పినట్లు చేస్తే పాకిస్తాన్ దివాలా తీస్తుందనే వాదాన్నికూడా పాక్ ప్రజలు వింటున్నారు. కాని, శక్తి ప్రధానమని భావించే ఆ ప్రజలు కడకు అటంబాంబ్ తయారీకి అంగీకరిస్తారు. మనమే వెనకబడి వుంటాము. అందువలన మన అణుశక్తి పెంపుదల కార్యక్రమం ఇంతటనైనా వేగిరం సాగిపోతుందని ఆశించాం.

• • •

ఈ తలవేపనగాయలు దేశానికొక తీరు. సాటి కమ్యూనిస్ట్ రాష్ట్రాల సేనల దండయాత్ర తదుపరి, దూబ్‌సెక్ సంస్కరణోద్యమాన్ని రూపుమాయించే ప్రయత్నం ఎంతజేసినా, అఖరుకు దానికి వైరుధ్యం వస్తున్నది. దూబ్‌సెక్ పార్టీనుంది లొలగింపబడినా, అవమానింపబడినా, ఆతడి ఉద్యమాన్ని ఎర్రటి ప్రపంచంలో ఎవ్వరూ అణచలేదని మేమంటిమి. అందుకు రుజువు దొరికింది.

సంస్కరణవాది కానున్నా, దూబ్‌సెక్ ఉద్యమంలోని అంశాలు కొన్ని గిట్టుకున్నా, మిగిలిన అంశాలనైనా మెచ్చవలెనని స్వేస్కా అంటున్నాడు. ట్రిబ్యూనా అనే పత్రికకు ఆయన సంపాదకుడు. అందులో వ్రాస్తూ, దండయాత్ర తదుపరి తమ పదవులను కాపాడు కునేందుకు మాత్రమే అనేకమంది పెద్దపార్టీ నాయకులు; అవికార్డు దూబ్‌సెక్ ఉద్యమాన్ని పూర్తిగా ఖండించారేగాని, వాస్తవంగా దాన్ని నిరోధించే తలంపులో వేయలేదు- అందులో దోషం లేదని తెలిసిన అంశాలలోనైతం దోషం వున్నదని వారనడం హాస్యాస్పదం- అని ఆయన అన్నాడు.

అందువల్ల సంస్కరణవాదులపై కసి తీర్చుకునే యత్నం వనికిరాదని స్వేస్కా వాదించాడు.

స్వేస్కాహితవు చెక్‌సీమకు, ఎర్రటి ప్రపంచానికి శ్రేయస్కరమైనది. బాహాబాహీ యుద్ధంలో ఇంతమాత్రం జరగడం విశేషమే.

కమ్యూనిస్టపార్టీలో చేరనివారి రాజకీయ పక్షాల సంఘటన విషయంలో దూబ్‌సెక్ ఉద్యమాన్ని స్వేస్కా విరోధించాడు దాని ఇతర కార్యక్రమాలలో, ఉదా:- వ్యక్తి స్వేచ్ఛ, అభిప్రాయ భేదాల చర్చను పెంచడం, అభ్యర్థికంగా సంస్కరణలను ఎక్కువజేయడం, సెన్సార్ చేయకుండా పత్రికలకు ప్రబోధం జరగడం - ఇటువంటి వాటిలో స్వేస్కా ఎన్నడూ ఆక్షేపణ తెల్పలేదు.

సరే, ఈ సరికొత్త ఫక్కి చెక్ కమ్యూనిస్ట్ పార్టీకి- రష్యా పాలక వర్గానికి సమ్మతమైతే దూబ్‌సెక్ మళ్ళీ తన దేశంలోనే అధికారాన్ని పొందుతాడు. దూదాం ఏమవుతుందో?

• • •

ఇది విన్నారా? పాలస్తీనా గెరిల్లాలు పట్టుకున్న మూడు విమానాలను ధ్వంసం చేశారు. ప్రయాణీకులలో స్త్రీలను, పిల్లలను వదలి మగవారినందర్నీ బంధించివుంచారు. అమెరికన్ నౌకలువచ్చి బందీలను విడిపించుక పోతవనే పుకారు పుట్టింది. పాలస్తీనా గెరిల్లాలు విమానాలను ఈ విధంగా అటకాయించడం మందిదికాదని వారి అభిమానులతోసహా అందరు తెలియజేశారు. అంతర్జాతీయంగా అటకాయింపుకు ప్రతికారచర్యలకు పూనుకుంటారు.

• • •

పశ్చిమ జర్మనీతో సహకరించి బెర్లిన్ నగరంలో శాంతిని కొత్తగా నెలకొల్పవలసిందని రష్యా తూర్పుజర్మనీని ప్రాధేయపడినది. తూర్పుజర్మని అందుకంగీకరించింది. బెర్లిన్ నగరం ఘర్షణకు అవకాశం ఇంతలో ఇవ్వదు. రష్యా-జర్మని సంధి కూడా జయప్రదమయ్యేట్లు చూడవలెనని రెండు సీమలలోనూ పట్టుదల పెరిగింది.

వారం....వారం

(8వ పేజీ కొరవ)

పార్టీకి బద్ధ విరోధిగా మారినాడు.

ఇది ఎందుకు చెప్పవద్దామంటే, రా. స్వయంసేవకసంఘం, కమ్యూనిస్టపార్టీ వంటివి ఒక తత్వంమీద పనిజేస్తున్నవి. ఆ తత్వాలలను మనంమార్చగల్గితే, ధన్యులం. కాని ఆ తత్వాలు సులభంగా మారవు. తమ తత్వం వారికి దైవం. దాని ప్రత్యక్ష స్వరూపం పార్టీ, సంఘం, లీగ్!

క-పార్టీ మారింది- జయప్రకాశ్ తీరని ఆశాభంగం చెందిన తదుపరి. మారిన తర్వాత చిలింది. ఎంత మారినా, దాని దృష్టి పూర్తిగా జాతీయం కాలేదని విషయజ్ఞులంటున్నారు. ఉదా:- రష్యా వేసిన మన దేశపటంలోని తప్పుల విషయమై, వ్యవధంగా రైటిస్ట్ క-పార్టీయే అవేదనను వెల్లడించవలసివుండెను. లోగా అమెరికా, బ్రిటన్‌చేసిన తప్పులవంటి దోషాలు రష్యావలన జరగడం విపరీతం- తక్షణం పటనులను దిద్దవలెను- అని వారేగనక ప్రకటించివుంటే వారి దేశాభిమానం బహిర్గతమయ్యేది రష్యా అంటే మండిపడే మార్క్సిస్టులు మౌనం వహించారు.

మళ్ళీ వినాడైనా ఈ క. పార్టీ చీలిక లేకపోతేనో?- అనే సంశయం సైతం లేక పోలేదు. అట్టిని, ఎందులోనైనా మార్పు వచ్చినంతవరకు గుర్తించవద్దని మేమనము.

కాని అటువంటి పార్టీలను మనం సహవాసదోషం (!) చేత మార్క్సగలమను కోవడం భ్రాంతి.

గాంధీజీ యిచ్చిన కార్యక్రమంకంటే శిక్షణైన కార్యక్రమాన్నిస్తూ, దానిని అమలు జరపగల కార్యకర్తల బృందాన్ని ఎవరు నిర్మాణం చేయగలరో, వారికి భారత ప్రజ మన్ననందు లొంగిపోతుంది. ఇతరులు ఎంత మొత్తుకున్నా ప్రజాకోటిని ఆకర్షించలేరు.

రా. స్వయంసేవక సంఘంపట్ల మన ప్రధాని అవలంబించిన దృక్పథం ఉత్తరధ్రువం- కరియప్ప దోరణి దక్షిణధ్రువం.

ఈ వక్రతలువల్ల సమస్యలు పరిష్కారం కావు. ప్రధాని దండయాత్ర ఫలితమేమానెనంటే, రా. స్వ. సే. సంఘ ప్రచారం పూర్వరాశిక్కువైనది. పోస్టర్లు, పుస్తకాలు ఎక్కడబడితేఅక్కడ ప్రత్యక్షం. ఇప్పుడు ప్రధానికూడా ఆ సంఘం వ్యాస్తవన ఎత్తుకోవడంలేదు. ఇప్పుడిక మన కరియప్ప మార్గాన ఆ సంఘం సంస్కరణ పొందడం హుళక్కి.

దేశవిభజన, ముస్లింలీగ్ వుండేవరకు రా. స్వ. సే. సంఘం శాశ్వతం. మనం ఇతరత్రా వ్యాయామశాలలుపెట్టి, సంపూర్ణ జాతీయ ప్రబోధం యువతి యువకులకు అన్నిమతాలవారికి చేసే సంస్థను నెలకొల్పితే, ఆ సంఘపు వుధృతం కొంత తగ్గుతుంది. అంతే.

కార్మిక-కర్షకుల స్పెషలిస్టులు కమ్యూనిస్టులు; సంస్కృతినిపుణులు సంఘీయులు; ముస్లిం రక్షకులు లీగ్‌వారు. ఇంతకుమించి పిరెక్కువగా దేశానికి తోడ్పడలేరు. ఆయా కార్యక్రమాలలో చారినేర్పు గణనీయం కావచ్చును కాని, దేశం మొత్తంమీద పిరిని దిశ్వసింది దేశాన్ని పిరి హస్తగతం- ఒక్క నిమిషం వరకైనానరే- చేయడం అపాయకరం. పిరి చిత్తశుద్ధిని మేమెన్నడూ శంకించము. పిరి దీక్ష అపారం. అందుకనే అపాయంకూడా పిరివలన ఎక్కువ సంభవం.

ఈ మూడు శక్తులలో దేనిసి మనం బుద్ధిపూర్వకంగా ప్రోత్సహించరాదు. ఎవ్వరైనా కొన్ని అంశాలలో, కొన్ని సమయాలలో మీబి ప్రచారం లేక ప్రబోధం సమ్మతంగా వుంటే ఆ మేరకు వాటిని అంగీకరిస్తే దోషంలేదుగాని, అంతకంటె మించి మనం పిమైనా చేయడం దుస్సాహసం అవుతుంది.

కథ

(8వ పేజీకొరవ)

బడ్డాడు. చిన్నగా అన్నాడు "అయినా అంతడబ్బు నేనెక్కడనుంది తేను."

"అదేమిటండి! మీరనుకొంటే అంత పంత తేగలరు, విటో పొలం, పుట్టా కొద్దిగా ఉందిగదా."

తనెరుగని అపరిచితుడికి, తనను గురించి ఇన్ని వివరాలు తెలిసినందుకు ఆశ్చర్యపడుతూనే చిన్నగా ననిగాడు:

"అదొక్కటే మిగిలిన జీవనాధారం, దాన్ని అమ్ముకొంటే..."

తను చెప్పదలచుకొన్నది పూర్తిగాక ముందే ఆతగాడు అందుకొన్నాడు.

"సరే, బాగా ఆలోచించుకోండి మాస్టారు, మీ యిష్టం" చివరకి అన్నాడతను.

తరువాత మాస్టారు దాలా ఆలోచించాడు. తనసమస్య లన్నింటికి పరిష్కారం 'డబ్బు', అందరూ దానికోసం ప్రాకులాడుతుంటే, తనుమాత్రం మడిగట్టుకొని ఎందుకు కూర్చోవాలి. అందునా తనేం హత్యలూ, గిత్యలూ చెయ్యబోవడంలేదు. బాలాశేలిక, చెయ్యికి మూడువేలు, లక్షకు మూడులక్షలు. కాకుంటే మనమిచ్చేవి ముందినోట్లు, పుచ్చుకొనేది దొంగనోట్లు.

ఏనోట్లయితే ఏంలే.....సులక్షణంగా మారుతున్నప్పుడు. కాకుంటే ఎవరి భయం వారిది, అందుకే మనకంటగడుతున్నారు. మనం కొంచెం జాగ్రత్తగా పనిచేసుకొంటే పోయి.

ఆలోచించేకొద్ది రకరకాల భయాలు, అందుకే ఎక్కువగా ఆలోచించదలచుకోలేదు ఆయన. ఉన్న కొద్దిసెంట్లు మాయిని తెగనమ్మాడు.

అనుకొన్న విధంగా ఆ వ్యక్తిని ఊరు కవతల, గ్రాండు ట్రంక్‌రోడ్డుకు ప్రక్కగానున్న పాడుపడ్డసత్రంలో కల్సుకొన్నాడు. వణికే చేతులతో, ముప్పై వందరూపాయల కట్టను అందించాడు.

మౌనంగా నోట్లకట్టని బాగులో సర్దుకొంటున్న అతనితో అన్నాడు "లెక్క చూచుకోండి. సమంగా వున్నా యో? లేదో?"

చిరునవ్వు నవ్వుతూ, "ఎలేవారండి మాస్టారు! ఆ మాత్రం నమ్మకం లేకపోతే ఎలాగా?... అనలిలాంటివన్నీ నమ్మకంతో జరగాలండీ. ఎదో వడ్డీవ్యాపారస్తుని దగ్గరలా లెక్కలా... పక్కలా నాకు గిట్టవు".

అదే చిరునవ్వుతో అతడు నోట్లకట్టలను అందిస్తున్నాడు, మాస్టారు తనుతెచ్చుకొన్న చిన్న సూటుకేసులో సర్దుకొంటున్నాడు.

"మాస్టారు! ఏమన్నాఅనుమానముంటే లెక్కచూచుకోండి" మాస్టారుగారికి అభిమానం పొంగుకొచ్చి, ఎర్రబడ్డ మొహంతో, "అబ్బెబ్బె, అలాంటి దేమీలేదు" అన్నాడు.

అన్నారేగాని మనస్సంతా పీకుతోంది, ప్రతికట్టలోను సమంగా వందరూపాయిలు వున్నాయో, లేదోనని.

"మరేంలేదు మాస్టారూ! ఇలాంటి సమయాల్లో జాగ్యం చెయ్యడం ఏమంత మంచివనిగాదు."

ఉలిక్కిపడ్డారు మాస్టరు, బెదిరే కళ్లతో చుట్టూచూచారు.

అతను తేలిగ్గా నవ్వుతూ అన్నాడు; "మరీ అంతగా భయపడాల్సిన పనిలేదు లెండి".

సూట్‌కేస్ మూత భద్రంగా వేసి భయపడ్డాడు తను.

తనకు తానే ధైర్యాన్ని నూరిపోసుకొంటూ ఊరిగెవిట్టోకి వచ్చేశాడు, తరువాత బస్కా పట్టుకొని ఇంటికిపోదాం అనుకొన్నాడు. బస్కావాళ్లను నమ్మడం, అందునా ఇంతడబ్బు చేతిలో వుంచుకొని నమ్మడం అంత వివేకం కాదనిపించింది. అందుకే నడక సాగించాడు.

జరిగిన సంఘటనలు ఒక్కొక్కటే గుర్తుకివచ్చి, తన పిరికితనానికి తనే తిరిగ్గా నవ్వుకొన్నారు మాస్టారు.

మాస్టారి ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ, 'ముందు డబ్బు సమంగా వుందో, లేదో' చూచుకోమని హెచ్చరిస్తోంది మనస్సు.

క్రొత్తరూపాయి నోట్లకట్టను, ఒక్కొక్కదాన్నే తీసి బల్లమీద పేర్చారు మాస్టారు. అన్నీ ఒక్కలాగునే వున్నాయి.

"ఒక్కకట్టలో ఎన్ని నోట్లున్నాయో, మాస్టి సరిపోతుంది" అనుకున్నారు మాస్టారు మనస్సులో!

పిన్ వూడదీసి నోట్లను లెక్కించబోయిన మాస్టారు, అసుమానంగా చూశాడు.....

అంతే, తనచుట్టూవున్న ప్రపంచం గిరగిరా తిరుగుతున్నట్లు, తను భూమిలోకి కూరుకపోతున్నట్లుగావున్న మాస్టారిముందు నిలబడి నర్తిస్తున్న అశాపిశాచంలా, అతని చేతిలోనుండి జారిన నోట్లకట్ట తన నిజరూపాన్ని తెలియజేస్తూ, అందంగా రూపాయినోట్ల ఆకారంలో కత్తిరించబడిన తెల్లకాగితాలను నలువైపులా విరజిమ్మింది.

Ex-Servicemen Co-op. Joint Farming Society
ULAVAPALLA

It is proposed to farm a Co-operative Society in Agriculture farming Dairy and poultry All the ex-service men who are interested to join the above said society must contact the under signed with their discharge certificates before 15-10-70. Character assessment at the time of release must be GOOD and above. The number required for the Society is only twenty. No fees will be charged

R. SRINIVASA RAO,
HAV/ABC 9501916,
17/265. Danduvari Street,
Opp. Town Hall, Nellore.

నర్సాపురం

సబార్డినేటు జడ్జికోర్టులో

E. P. 51 of 70 O. S. 9 of 68

శ్రీవుమా అగస్తీశ్వరస్వామి దేవస్థానం: Represented by the Executive Officer Sri G. Satyanarayana Rao —D. Hr.

బుద్ధుల బులివెంకన్న —డి. డి.

—: వేలం ప్రకటన :—

పై నెంబరు డిక్రీకాకి రాబట్టుకొనుటకుగాను, ప్రతివాది కాలాకు స్థిరాస్తి పై కోర్టువారివలన 14-10-70 తేది వుదయం 10 గంటల లగాయతు వేలంవేయబడును. కావలసినవారువచ్చి పాడుకొనవచ్చును.

షెడ్యూలు: పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా, పాలకొల్లు సబ్‌రిజిష్ట్రారులోచేరిన పెనుమదం గ్రామంకాలంకాకు వాది దేవస్థానంవారికి చాటిం యిచ్చిన, ప్రతివాది తాలూకు ప్రతివాది స్వాధీన హక్కుభుక్తములుగల స్థిరాస్తి వివరం:

1. తిరాయితీవల్లం ఆర్. యస్. నెం. 130/3 పూరాయ 0-17 బ్లు 2. తిరాయితీపల్లం ఆర్. యస్. నెం. 130/1 యి 1-58 బ్లులో యి 0-39 బ్లకు హద్దులు [తూ] చిల్లింకల సూర్యనారాయణ భూమి [ప] శ్రీ వుమా అగస్తీశ్వరస్వామివారి దేవస్థానం భూమి [వ] బొక్కా నరసింహులు భూమి [ఉ] చిల్లింకల వల్లయ్య భూమి యీ హద్దులమధ్య యి 0-39 బ్లు. 3. తిరాయితీపల్లం ఆర్. యస్. నె 130/7 లులో యి 1-27 బ్లులో యి 0-40 బ్లకు హద్దులు [తూ] శ్రీ వురా అగస్తీశ్వరస్వామివారి దేవస్థానం [ద]శ్రీ వుమా అగస్తీశ్వరస్వామివారి దేవస్థానం [వ] దొంగ శ్రీరాములు [ఉ] శ్రీ వుమా అగస్తీశ్వరస్వామివారి దేవస్థానం యీ హద్దులమధ్య యి 0-40 బ్లు 4. తిరాంతి పల్లం ఆర్. యస్. నెం 130/8 పూరాయ 0-04 బ్లు.

పై 1 నుంది 4 అయిటములు పెరసి యి 1-00 భూమిన్ని, ఇందలి నానావిధ ఫలవృక్షములలో సహాయమున్నూ,

డి. హో. వాల్యూ	అమీనా వాల్యూ
1 ఐటం రూ. 200 లు	రూ. 1020 లు
2 ఐటం రూ. 400 లు	రూ. 2840 లు
3 ఐటం రూ. 400 లు	రూ. 2400 లు
4 ఐటం రూ. 60 లు	రూ. 240 లు

—పోలిశెట్టి వాసుదేవరావు,
డి. హో. ఆఫ్‌సేలు.

పసిరికలు
కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ ని. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

పల్లెలవార్తావళి

(5 వ పేజీకొనసాగింపు)

శ్రీ వ. సహాయం మీకు పరిపూర్ణంగా వుంటుంది అనే మాటమాత్రం కాదేమో అయిన నోటగుండా! మునిసిపల్ చైర్మెన్ శ్రీ అనం వెంకటరెడ్డిగారు బాగ మాట్లాడారు; పూజదంపుడుగా కాకుండా, వాస్తవ దృష్టితో మాట్లాడారు. కొత్తూరుకు ముందు కావలసింది ఎలక్ట్రిసిటీ కాదు గిట్టుబాటు కాదు; ధనుపూరు కాల్వ వస్తేకాని వీళ్ళకు లాభంలేదు, దానికోసం అందరూ కృషి చేయాలన్నారు. డబ్బు మాజీ అధ్యక్షుడు శ్రీ వి. వి. రమణారెడ్డిగారు ధన్యవాద మూలం చెప్పారు.

ఉపన్యాసాలకు ముందు దత్తత ను నూచించే కర్టు వంకాన్ని ఆర్.ఎల్. రెడ్డి గారు ఆవిష్కరించారు. బాటసారుల కన్నులు ఆకర్షించేట్లుగా ఆబోర్డు మెయిన్ రోడ్డులోనే ప్రతిష్ఠించబడింది. నెల్లూరు రోటరీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అరంభ శూరత్వంగా వుండకూడదని మాత్రం మా ఆకాంక్ష. దత్తత తీసుకున్న ఈ గ్రామాభివృద్ధికి రోటరీక్లబ్బు ఏమేమి చేస్తున్నది ఎప్పటికప్పుడు పాఠకులకు నివేదిస్తాము. —మా. వి.

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవాచారి గారి సెప్టంబరు కార్యక్రమం–

18 తేది హైదరాబాదు, 19 నెల్లూరు రాక, 21 నెల్లూరు; 22 నెల్లూరు ఎంప్లాయ్ మెంటు కమిటీ మీటింగు, అగ్రికల్చరల్ రీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్కీమ్స్ మీటింగు, సా. 4 గంటలకు ఉదయగిరి ప్రయాణం; 23 ఉదయగిరి; 24 ఉదయం వెనుకబడిన ప్రాంతాల ప్రణాళికనుగూర్చి ఉదయగిరి సమితి ప్రెసిడెంటుతోచర్చ వగైరా, మధ్యాహ్నం నుండి నెల్లూరు ప్రయాణం; 25 నెల్లూరు; 26 నెల్లూరు– జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ మీటింగు, జిల్లా కోఆర్డినేషన్ కమిటీ మీటింగు; 28 నెల్లూరు- డెవలెప్ మెంటుబోర్డు, ఇరిగేషన్‌బోర్డు, రివిన్యూ అధికార్లు, అగ్రైమెంటు కమిటీ మీటింగులు; 29 ఉదయం బయలుదేరి వెనుకబడిన మూరు, వెనుకబడిన ప్రాంత ప్రణాళికనుగూర్చి చర్చలు; 30 పాదలకూరు- ఆ ప్రణాళిక చర్చ.

తాటిపర్తి దొంగతనం

ఈ రోజుల్లో ఎవరిని నమ్మాల్నో ఎవరిని నమ్మకూడదోకూడా తెలియడంలేదు. డబ్బును ఇనుపపెట్టెలు గిన పెట్టెలు కాపాడలేవనేదికూడా నిజమేనని తెలుసుకోక తప్పదు.

అత్మకూరు తాలూకా తాటిపర్తిలో 8 తేది విచిత్రమైన దొంగతనం ఒకటి జరిగింది. పాలూరు రంగారెడ్డి ఇంట్లో 33 వేల రూపాయలు దొంగిలింపబడ్డాయి.

కథ ఇదిः రంగారెడ్డి బంధువొకరు నంద్యాలలోవున్న తన భూములను అమ్ముకొని, పేడూరులో కాఫీలు వేరేభూములు కొనుటకు అగ్రిమెంటు చేసుకొని, డబ్బు రంగారెడ్డిగారివద్ద పెట్టుకున్నాడట. రంగారెడ్డి ఆ డబ్బును ఇనపపెట్టెలో భద్రపరచాడు. 8 తేది అయన పూర్వీలేడట; అయన భార్యలు ఇద్దరుమాత్రం వుండినారట. రాత్రి 8–9 గంటలప్పుడు వాళ్ళు బొంబేసి, దిబ్బ కూల్చాని వుండినారట. రంగారెడ్డి బందువేనట- నోటి అనంతనారాయణరెడ్డి అనే యువకుడు వీళ్ళో ఆరులు తెచ్చి రంగారెడ్డి కార్యాలిద్దరికి మానసహాపేసరికి, వాళ్ళు స్పృహతప్పకుండా పోయారట. అంతే- వాళ్ళవద్ద వుండిన తాళాలు తీసుకొని, ఇనపపెట్టె తెరచి, 33 వేల రూపాయల నోట్లకట్టలు సూట్‌కేసులోపెట్టుకొని, మళ్ళీ భద్రంగా తాళంవేసి, అవి వున్న బోటనోపెట్టి, పరారు చిత్తగించాడట! అదవాళ్ళు వేకువఝామున వొళ్ళుతెలిసి చూచేసరికి వీమంది- ఇనపపెట్టె లాభ్రైమై వుందట! ఈ అనంతనారాయణరెడ్డి దుర్వ్యసనాలో వుండేవాడేనని, ఆరోజుకూడా ఆ అడవాళ్ళకు తోడు పడుకున్నాడని, వాళ్ళకు స్పృహవచ్చేటప్పటికి అతను లేకుండడంతో అనుమానంకలిగి చూచేసరికి ఈ దొంగతనం జరుగబడిందని తెలుస్తున్నది.

అనంతనారాయణరెడ్డికనపడ్డాడో లేదో, డబ్బు దొరికిందో లేదో, పోలీస్ రిపోర్టు అయిందో లేదో ఇది వ్రాసేసమయానికి తెలియదు. ఎంత నమ్మకద్రోహమో, ఎంత ఘోరమో చూడండి. ఇన్ని బ్యాంకులు, ఇన్ని భద్రతలవున్న ఈ రోజుల్లోకూడా ఇంత అబండరగా అంత పెద్ద మొత్తాలు పెట్టుకోవడమనేది ఎంత అవివేకమో చూడండి.

వింజమూరు విద్యుత్తు

అత్మకూరు, ఉదయగిరి తాలూకాలలో విద్యుచ్ఛక్తి సరఫరానుగూర్చి జిల్లా అభ్యుదయ రైతుసంఘం కార్యదర్శి శ్రీ కాకాని రమణారెడ్డి సూపరింటెండింగు ఇంజనీరుకు ఒక తాఖీదువ్రాశారు. ఈ రెండు తాలూకాలలో విద్యుత్ సరఫరా సరిగా లేనందువల్ల, పైర్లు దెబ్బతినిపోయి రైతులు పిర్యాదు చేస్తున్నారని; మాగాణికివలె, మెట్టసాగుకు రాత్రిపూట సిరుపెట్టే పిలండదని, పగలు మాత్రం పెట్టుకోవలసివుంటుందని, పగలు విద్యుత్ సరఫరా పాక్షికంగా వుంటున్నందువల్ల పైర్లు దెబ్బతిని విపరీతమైన నష్టం సంభవించిందని, విచారిస్తే వింజమూరు ట్రాన్స్‌ఫార్మర్ శక్తి చాలనట్లు తెలిసిందని, కావున దాని కెపాసిటీ పెంచవలసిందని, ఆ పెంచేటప్పుడు భవిష్యత్ వినియోగాన్నికూడా దృష్టిలో వుంచుకోవలసిందని రమణారెడ్డిగారు ఆ వుత్తరంలో కోరారు.

దీనిమీద ఇంకా విచారిస్తే రోజులో సగంకాలం అత్మకూరు తాలూకాకు, మిగత సగంకాలం ఉదయగిరి తాలూకాలోని పంపుసెట్లకు సప్లయ్ ఇస్తున్నారని, దాని వల్ల వేసవినగవంటి మెట్టపైర్లు పాడై దివతీతంగా నష్టం సంభవించిందని తెలిసింది. ట్రాన్స్‌ఫార్మర్ చాలనందువల్లనే ఈ విధంగా పంచడం జరుగుతున్న దనికూడా తెలిసింది. ఈ రోజుల్లో బాగ పండితేనే వ్యవసాయం గిట్టుబాటుగాలేదు. అందులో లిఫ్ట్ ఇరిగేషన్ అయితే మరీ గిట్టుబాటు తక్కువ. అందులో విద్యుత్ సరఫరాలేక, వేసినపైర్లు ఎండబెట్టుకోవలసివస్తే, రైతు నాశనమైపోతాడు. సూపరింటెండింగు ఇంజనీరుగారు ఇటువంటివాటికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి రైతు నష్టపడకుండా జాగ్రత్తపడడం అవసరం.

మనుబోలు సభ

శిధిలావస్థలోవున్న గ్రామదావిడిని 7500 ఖర్చులో పంచాయతి భవనంగా ముస్తాబుకాగా, దానికి మంత్రి శ్రీ అనం సంజీవరెడ్డి 7 తేది ప్రవేశోత్సవం జరిపారు. అభ్యున్నాల్లో అనం వెంకటరెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుకారనివుంది; 'కారణాంతరాలవల్ల' వెంకురెడ్డిగారు రాలేదు; ఆ పని సంజీవరెడ్డిగారు చేశారు. మనుబోలు ఎప్పుడూ అనంవారిని ఆరాధించే గ్రామం; అందువల్ల ఎప్పుడూ వారికి ఘనమైన స్వాగతమే లభిస్తుంటుంది. శ్రీయుతులు సంజీవరెడ్డి, వి. వ. భేర్మెన్ గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డిగార్లను సర్వంచ్ కొండ్లపూడి సుబ్బారెడ్డి, వి. వి. రమణారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకురెడ్డి, వి. వి. రమణయ్యగారలు మాలాలంకృతులనుచేశారు.

వీ.సి. పార్కువద్ద సభజరిగింది. వందాయతీభవనములో వీ. సి. చిత్రపటాన్ని ఆవిష్కరించి, గోపాలకృష్ణారెడ్డి, సరాకు అధ్యక్షత వహించారు. వెంకటాచలం సమితి ప్రెసిడెంటు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి –పాపం, ధనుపూరుకాల్వను కలవరిస్తూ మాట్లాడారు. ధనుపూరుకాల్వ ఇక వీమాత్రం అలస్యంకాదని హామీ యిచ్చారు మంత్రి సంజీవరెడ్డి. వి. సి. లేని కారణ సంజీవరెడ్డి తిరుగబరని, అందరూ సంజీవరెడ్డిగారి నాయకత్వాన జిల్లా శ్రేయస్సుకు పాటుబడాలని మేగోరె (వి. వ. గద్దెలో వీడో మహత్తు వున్నట్లుంది విక్రమాదిత్యుని సింహాసనంవలె; భేర్మెన్లందరిచేత ఒకేమాట పలికిస్తుంది!) అఖరున అల్పాహారవిందు జరిగింది. తర్వాత అందరూ గూడూరుకు పోమారు.

సూళూరుపేట సన్మానం

సమితి అధ్యక్షుడు శ్రీ బద్దెపూడి వేరారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ పాండురంగారెడ్డి గారలను మిత్రమండలి 13 తేది అభినందన సభతో అల్పాహార విందులో అప్యాయంగా సన్మానించింది. శ్రీ అలపాటి కృష్ణయ్యశెట్టి అధ్యక్షించిన సభలో కాళంగి రాజగోపాల్‌శెట్టి, బి. ఎన్. గణపతి, ఇంటి కృష్ణరావుగారలు మాట్లాడుతూ పాత కాంగ్రెస్ వాదిగా, దేశభక్తుడుగా, ప్రజాసేవకుడుగా వేరారెడ్డిగారినిప్రశంసించారు. పాండురంగారెడ్డిని వుత్సాహవంతుడయిన యువకుడుగా అభినందించారు.

వెంకటాచలం బి. డి. ఓ.

శ్రీ మాల్యాద్రి హుషారైనవ్యక్తి. సమితికి వచ్చి బాలరోజులైంది. ఇక బదలీ కావడమేమంచినని, అప్పుడప్పుడు వచ్చే లేఖలను చదివే మాకు తెప్పాలనిపిస్తుంది. కష్టకాదుగదా!

చెన్నూరు హిందీమండలి

హిందీ ప్రేమీమండలి మూడవ వార్షికోత్సవం సర్పంచ్ శ్రీ శ్రీకిరెడ్డి దశరథరామరెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ ఇ. నాగరాజా మండలి కార్యకలాపాలను నివేదించారు. గూడూరు కాలేజి హిందీ లెక్చరర్ శ్రీ చింతాదాస్ హిందీకి అంతర్జాతీయ భాషగా అవకాశం కలదన్నారు.

సభాధ్యక్షులు, శ్రీ చేవూరు రామరామవరెడ్డిగారలు ప్రమాణ పత్రాలను బహూకరించారు. శ్రీ పోకూరు వెంకట సుబ్బయ్యశ్రేష్ఠి విచలకు వస్త్రబహూకరణంగావించారు. హిందీసభ కార్యక్రమమంతా తెలుగులోనే జరిగింది!

ముత్తుకూరు-వెంకటాచలం రోడ్డు

20 గ్రామాలను కలుపుతున్న ఈ 14 మైళ్ళ రోడ్డు ఎంత చండాలంగా వుందో చెప్పలేము. అన్నివిధాల అతిముఖ్యమైన రోడ్డు ఇది. సమితిరాజా నిత్యం ఈరోడ్డు మీద ప్రయాణిస్తుంటాడు; గతుకుల బాధ అనుభవిస్తుంటాడు. దీని కొరగ్గా ఒక సప్లైనాపెట్టి, వి. వ. భేర్మెన్‌ను పిలచి, మోక్షంకల్గించకుండా పరువుండను.

అనంతసాగరం క్లబ్బు

హైస్కూలు సోషల్‌స్టడీస్ క్లబ్ కు డాక్టరు పి. శౌరి గత 27 తేది ప్రారంభోత్సవం చేశారు. హెడ్మాస్టరు శ్రీ ఎం. మహబూబ్ అధ్యక్షతవహించిన సభలో, టీచరు శ్రీ ఆర్. వి. రామాంజనేయులు క్లబ్ ఆశయాలను వివరించారు. శ్రీ వి. రంగిల్ సింగుకూడా మాట్లాడారు. సెక్రెటరీ విద్యార్థి మహమద్ బాషా ధన్యవాదములు చెప్పారు.

ఆత్మకూరు కాలేజి

జూనియర్ కాలేజి స్టూడెంట్సు యూనియనకు అధ్యక్షుడుగా వై. దయాకరరెడ్డి, వైస్‌ప్రెసిడెంటుగా బి. ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా కె. సుధాకరరెడ్డి, సారస్వత సంఘ కార్యదర్శిగా వి. వీరారెడ్డి, డెమనిక్ అసోసియేషన్ సెక్రటరీగా కె. శ్రీరాములు, జనరల్ కెప్టెన్‌గా వి. శ్రీనివాసులు ఎన్నుకోబడినారు.

ఒంగోలు

(5 వ పేజీకొనసాగింపు)

శ్రీ దశరథరామరెడ్డి యువకుడు, మంచి ప్రాక్టీసవున్న క్రిమినల్ లాయరు. పి. పి. గా ఈయన నియామకం అందరి హర్షామోదాలను పొందింది. దశరథరామరెడ్డికి మా అభినందనలు.

బడ్డిల ఇళ్ళరు

నాగార్జునసాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వుండే భవనం కాపీచేసి జిల్లాబడ్డిలకు ఇస్తారని, అవిధంగా ప్రభుత్వంనుండి మెలిగ్రాంకూడా వచ్చిందని వార్తావార్త. కాపీచేసి అయనేయింటికి పోవాల్నో?

కొత్త ఆఫీసులు

ఒంగోలు కొత్తజిల్లాకు ఇటీవలగావచ్చిన ఆఫీసులు ఇన్‌కం టాక్స్, డి.ఎ.ఓ., డి.ఎ.ఓ, స్టాంపుల్ అండ్ ఆఫీసు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసు, ఆగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషన్. ఈ ఆఫీసుల సిబ్బంది కాపురానికిగల్కోసం పడ్తున్న అవస్థలు వర్ణనాతీతం.

తాళ్లూరుసమితి అధ్యక్షులు

దిరిశాల వెంకటరమణారెడ్డిగారు బి.వ. చేర్మెన్‌కావడంతో తాళ్లూరుసమితికి ఒప్పందంప్రకారం మేదరమెట్ల వెంచయ్యగారు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

స్థాయి సంఘాలు

పంచకాలు కుదరక కొండపి, ఉలవపాడు సమితులలో స్థాయిసంఘాల ఎన్నికలు వాయిదావడ్డాయి. ఉలవపాడు సరే, రెండుసార్లు వాయిదావడింది.

హెడ్‌పోస్టాఫీసు– పిర్యాదులు

చాలావుత్తరాలు చింపిపారేస్తున్నారని, విలువగల వస్తువులు, పార్శిల్స్ పోతున్నాయనీ, బట్వాడాలో జాప్యం వివరీతంగా వుంటున్నదని వస్తున్న పిర్యాదులపై అధికారులు సమగ్ర విచారణ జరపడం అవసరమని తోస్తున్నది.

—

టెండరు నోటీసు

శ్రీ ఆరణి కందప్పమేస్త్రి

సత్రము, సంతపేట - నెల్లూరు

ఈ దిగువ తెలిపిన పనులకుగాను కంట్రాక్టర్లవద్దనుండి సీల్డ్ టెండర్లు 30–9–70 సాయంత్రము 4 గం. వరకు తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 4–30 గం. శ్రీ అసిస్టెంటు కమిషనరు, ఎండోమెంట్సు డిపార్టుమెంటు, నెల్లూరు వారి సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును. సదరు టెండరుదార్లు టెండరు దిపాజిట్టు మొత్తము సత్రం ఆఫీసులో జమకట్టి టెండరుఫారముతో రశీదు జతపర్చవలెను. ఇతర వివరములు, ఆఫీసు వని చేయువేళలలో సత్రం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌నుండి తెలుసుకోవచ్చును.

1. సత్రంనకు ఉత్తరవుపైపు 3 షాపు రూమ్సు నిర్మాణము: ఎస్టిమేటు మొత్తం రూ. 15,000 లు, డిపాజిట్టు మొత్తం రూ 750 లు.

2. సత్రమునకు తూర్పువైపు 2 షాపు రూమ్సు నిర్మాణము: ఎస్టిమేటు మొత్తం రూ. 8000 లు, డిపాజిట్టు మొత్తం రూ. 400 లు.

—వేలూరు ఆదిశేషయ్య,
(చేర్మెన్, బోర్డు ఆఫ్ ట్రస్టీస్)

FOR SALE

JAWA 0.5 MOTOR CYCLE
in good condition.

Contact:
Zamin Ryot - Nellore.

JUST ARRIVED

**Not only Mafatlal
But also other
33 Mills Fabrics**

TERRYCOT, COTTON
SHIRTINGS, SUITINGS.

CITY DRESS
HOME

(Textilers & Tailors)
Trunk Road – Nellore
Phone: 444.

ఇల్లు విక్రయించబడును

6½ అంకణముల మిద్దె కట్టుబడి, 7½ అంకణముల పెంకుటిల్లు, 31 అంకణముల కాళీస్థలము. నె 17/84 ఇప్పరాజువీధి, నెల్లూరు.

— వివరములకు —

ఐడంగుంటి సుబ్రహ్మణ్యం

లైసెన్సుడు బిల్డింగ్సు సర్వేయరు,
ట్రంకురోడ్డు – నెల్లూరు.

ఆదవాని

సబార్డినేటుజడ్జివారి కోర్టులో

O. S. E. P. 4/70 in O. S. 10/56

ఖా. నరసరెడ్డి డి. హో.

హనుమంతరెడ్డి died by his LRS

నరసరెడ్డి వగైరాలు–ప్రతివాదులు వె.డి.లు

పైనంబరులో డిక్రీహోల్డరు మొత్తము రాబట్టుకొనుటకు షెడ్యూలుదాఖలు అస్తులు ఘనమైన కోర్టువారియిచ్చట 25-9-1970 తేది వుదయం 11 గం. బహిరంగముగా యాలము వేయబడును. కావలసినవారు కొనవచ్చునని ఇందుమూలముగా తెలియ జేయడ్రైనది.

: షెడ్యూలు :

కర్నూలు ది. డి. ఆదవాని స. డి. పెద్ద హలినాణం గ్రామంలోని భూములు.

స. నెం.	యె. కె.	తరం
1. 1104/B	10–59	11-15-0
2. 1105/A	8–69	9-12-0
3. 1113/F	4–39	4-15-0

కర్నూలు ది. డి. ఆదవాని స. డి బళదూరు గ్రామంలోని భూములు.

4. 76 పైకి	4–95	4-8-0

తూ. ద. ఇంగళదహాళు పొలిమేర వ. లింగప్పచేను ఉ. వీరారెడ్డి చేను.

5. 76 పైకి	4–50	4-0-0

తూ. పైనంబరు భూమి వ. వీరారెడ్డిచేను ఉ. రస్తా ద. తవాంతిమ్మవుచేను.

6. 14/A4	1–01	0-3-0
7. 14/B3	0–01	0-1 0
8. 14/B4	1–27	0-11-0
9. 31 పైకి	11-29	7-0-0

తూ. వ. TBP కాల్వ ఉ. నన్నె సాబు భూమి ద. శేకవ్వ భూమి.

కర్నూలు ది. డి. ఆదవాని స. డి. ఇంగళదహాళులోని భూములు. ఇండ్లు.

11. సర్వెనెం. 78 య 10-16 ట్టు తేదం 11-70.

12. ఉత్తరం తలవాకిలిగల 7 అంకణములు ఇల్లు. తూ. కొత్తింటి లక్ష్మమ్మ ఇల్లు వ. కె.సి. తిమ్మారెడ్డి ఇల్లు వు.ద. రస్తాలు తూ. వ. 11గజాలు ఉ. ద. 20 గజాలు.

13. ఉత్తరం తలవాకిలిగలఇల్లు తూ.వ.ద. రస్తాలు ఉ. కొత్తింటి లక్ష్మమ్మ యిల్లు తూ. ప. 12 గజాలు ఉ.ద. 22 గజాలు.

ధరల విషయము డి. హో. అడ్వకేటు నుండి తెలుసుకోవచ్చును.

—కె. తిరుమలరెడ్డి,
డి. హో. అడ్వకేటు.

Edited. Printed and Published by N Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaiswari Street Nellore. (A P.)